
11-6-71



ఈ బొమ్మలో అమ్మాయి కళ్లని జాగ్రత్తగా చూడండి—బ్రిటన్‌లో అందాలకళ్ళ పోటీని ఇటీవలే గెలిచింది నటి పెనిలోప్ డుస్సాక్. పెనిలోప్ కళ్ల రంగు ఆకుపచ్చ ఈ పోటీ నెలకొల్పినసంస్థ బ్రిటిష్ సేఫ్టీ కౌన్సిల్. (వరల్డ్ ఫీచర్స్)



AIYARS-CF, 158 T

ఉత్తరాలు

కాపీ తూ తీరం
మీరు పేరూ
దొరుకు తీర్థా
కలంపోటూ—
హీనంగా చూడక దెప్పి,
ప్రచురణసాధనకే అప్పి!
నోటి దురుసూ,
మాట పెలుసూ,

బుద్ధి గడుసూ—
శిశిరంతో వస్తూ ఉంటాయా
అనురాధ భరించమంటాయ్,

కంఠశోష్యం
కొంత చోద్యం!
(ఉండామద్యం)
అప్పులప్పి తిట్లకి వాటం!
కాదేది కరుణకి వాటం!
ఉండాలోయ్ కవితావేశం!
కాసివోయ్ ఏ నిర్దేశం!
దొరకదుటోయ్ దోషం లేశం!
కలమంటూ ఉంటే రాసి,
పదముంటే ఎట్లో వాడి!
పాండిత్యమ్మొక చక్కని వ్యసనం,
దూషణమొక తీరని దాహం.....

—వసంత (మదరాసు)

మూడు ముక్కల్లో....

తరచుగా స్నేహితులు అడుగుతుంటారు. యింత మంచి ఫలితాలను ఎలాసాధిస్తున్నారు? పక్కటి క్రమశిక్షణను ఎలా గరపగల్గుతున్నారు? రష్యాలో డాక్టరుసీట్లు మీకాలేజికి ఎలా వస్తున్నాయి? అని నేను అదృష్టంకన్నా పరిశ్రమను, FATE కన్నా కృషిని గౌరవిస్తాను. ఏ యిద్దరి మనస్తత్వం ఏ రకంగా ఉండదు. అందరికీ ఎవరిచేత ఏ కృషి చేయించాలో చేయిస్తాను. పాతదంతా గొప్పదనే స్వభావం నాకులేదు. పేరుమోజాలి చొల్లావదటం అలవాటే కాదు. వయసొక్కటే అభ్యుదయం తెస్తుందని నమ్మకం అవలేదు. గనుక కృషి దేనికైనా ప్రాణం-బోధన దానిశరీరం-క్రమశిక్షణ దానికిఆత్మ.అదే

శాంతా ట్యుటోరియల్ కాలేజి

బ్రాడీపేట - గుంటూరు-2. ఫోన్: 21522

పునఃప్రారంభం : జూన్ 3 వ తేదీ

1వ తరగతి నుండి డిగ్రీ తరగతుల వరకు శిక్షణ. 903 మంది విద్యార్థులు, 41మంది ఉపాధ్యాయులుగల సంస్థ. హాస్టలుసీటు ముందుగా రిజర్వుచేసుకొన్నవారికే. ఉచిత ప్రాస్పెక్టసుకై 20 పై. పోస్టేజి పంపండి.

స్థాపితం : 1964. ప్రిన్సిపాల్: శ్రీమన్నారాయణ

మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?

ఈ వ్యాధిచే బాధపడువారు అధిక ఆకలి, దాహము పొందుదురు. శరీరమంతాపోట్లుగా నుండును. శారీ మానసిక బలహీనం పొంతుతూ, దినదినమునకు తూకం తగ్గుతూ వుండెదరు. దురదలు, చర్మవ్యాధులు, హీనమైన లివరు, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా పనిచేయని మూత్ర కోశములతో బాధపడు రు. ఈ వ్యాధిని యిలాగే నిర్లక్ష్యం చేసినచో కీళ్ల నొప్పులు చూపు మాంద్యము, మైకము, అతి తము, రాచపుండ్లు, శారీరక మానసిక శక్తిలోపము, అలసట మొదలైన వ్యాధులు కలుగగలవు.

"యూరిటోన్ బిళ్లలు" ప్రాచీన కాలమునుండి ప్రఖ్యాతి చెందిన యూనాని వైద్య విధానములో అపూర్వమైన వనమూలికలు, ఔషధులతోను, కషాయములతోను, శాస్త్రీయముగా తయారైన బిళ్లలు— ఈ వ్యాధిని నిర్మూలించగలవు.

"యూరిటోన్ బిళ్లలు" వేనకువేలు ఉపయోగించి, బాగుపడి, మరణ గహ్వరమునుండి రక్షింపబడి వారు. ఈ మందు వాడడం ప్రారంభించిన కొద్ది దినములకే తరచు మూత్రవిసర్జన ఆగిపోయి, సగభాగము జబ్బు నయమైనట్లే అనిపించును.

"యూరిటోన్" పాదుపైనది. నిరపాయమైనది. సులభంగా తీసికోవచ్చును. ప్రత్యేక ఆహార నియమాలు లేవు. సామాన్య ఆరోగ్యము కలవారుకూడా ఈ మందులో శక్తినిచ్చే గుణము గలదు. గాన, వాడ ను. వివరములు క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ధర: 40 బిళ్లలుగల సీసా రు. 10/— మాత్రమే. ప్యాకింగు అండ్ పోస్టేజి రు. 2అదనం. 2 సీసాలకంతకు ఎక్కువ సీసాలకు ఆర్డరు పంపువారికి పోస్టేజి ఉచితం.

RYS REMEDIES LABORATORIES, (A.P.W.)
G. P. O. Box No. 874, CALCUTTA.

ఓం నమః శివాయ

శ్రీ పాటేలు తిమ్మారెడ్డి విమర్శ: అందరికీ పద్యాలను వ్రాయగల ప్రతిభ ఒకేవిధంగా ఉండదు. అంత మాత్రాన ఇంకొకరి పద్యాలను నిందించడం చాల తప్పు. మనసులో కలిగిన భావాలను ఒక విషయమంతో, నిష్మతో వ్రాస్తే, అది పద్య మవుతుంది. తరువాత, పత్రిక ప్రత్యేకంగా తెలుగు సాహిత్య పిపాసకులకై ప్రచురింపబడటం లేదు. అట్టివారికి వేరే పత్రిక లున్నవి. ఈ పత్రిక నాలుగు కోట్ల తెలుగు ప్రజలకొరకు ఉద్దేశింపబడినది. ఈ ప్రచురణ తెలుగువారికి ఆమోదకరంగా ఉంటుందా, ఉండదా? అన్న విషయము సమర్థులైన సంపాదకులు ఉండగా, ఆ విషయంలో అనుభవములేని వారు పనికట్టుకొని విమర్శించడం బాగా ఉండదు. కనీసం 7—5—71 సంచికలో ప్రచురింపబడిన 'ఓం నమః శివాయ' పద్యాలను చదివి శ్రీ తిమ్మారెడ్డి తమ తప్పును తెలిసికుంటారని ఆశిస్తున్నాను.

ఆర్. ఎస్. రావు (కలకత్తా)

* *

ఇంచుమించు అందరూ ఒప్పుకున్న పద్ధతులని వదిలి కొత్తగా రచనలు చేసే వారిని ఎందరో విమర్శిస్తూనే ఉంటారు, ఈ విమర్శలని చూసి నిస్పృహ చెందకుండా తమ ప్రయత్నాలని కొనసాగించటమే మంచిదని నా నమ్మకం. లేకపోతే, కవిత్వం అనే సరుకులో కొత్తదనం రానే రాదు!

చదువరి (మదరాసు)

(ఇంతటితో ఓం నమః శివాయ శీర్షికపై ఉత్తర ప్రత్యుత్తరాల ప్రచురణ ఆపివేస్తున్నాము. —సం.)

కథలు

శ్రావ్యపురపు జగన్నాథరావుగారి 'జ్ఞానోదయం' కథ బాగుంది.

మూర్తి యొక్క మంచి మనస్సువల్లే కళ్యాణి తిరిగి అతని ఆశ్రయాన్ని సంపాదించ గలిగినది. కాని అందరూ శేఖర్‌వంటి సహృదయులే అయినట్లయితే......

శ్యామసుందర్ గారి 'స్ట్రయిక్ కార్టూనులు' బాగున్నాయి.

కోటగిరి భారతి, (చింతలపూడి)

* * *



ఇంకో ప్యారీ మిఠాయి తినాలని ఆశ!

పిల్లలు ప్యారీ మిఠాయిలు ఎప్పుడూ కావాలనే
అంటూ వుంటారు పిల్లలు అతివేగంగా కోల్పోయే
శక్తిని ప్యారీ మిఠాయిలు భర్తీ చేస్తాయి.
ప్యారీ మిఠాయిలు తాజాయైనవి, పుష్టికరమైనవి,
చప్పరించకుండా వుండలేనంత రుచికరమైనవి.

PRS.6396

తయారుచేయువారు: ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 11—6—'71
శ్రీ విరోధికృన్నామ సం॥ జ్యేష్ఠమాసం బ॥ తదియ

సంపుటము: 64 సంచిక: 40

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26·00
6 మాసముల చందా	13·00
3 మాసముల చందా	6·50

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ముఖచిత్రం

వాణిశ్రీ మీ అభిమాన నటి అయితే కావచ్చుగాక! మీరు ఆమెను కాకా పడితే పట్టవచ్చుగాక! కానీ ప్రతివారం ఆవిడగారి ముఖచిత్రం ప్రచురించి పాఠకులను బాధించవద్దు. గడచిన నాలుగు నెలల కాలంలోనూ, వాణిశ్రీ ముఖచిత్రంగా వెలువడిన సంచికలు—ఏడు! ఆ మధ్య వరసగా మూడువారాల పాటు వాణిశ్రీ ముఖచిత్రంతో చూచేవారిని విసిగించారు. ముఖచిత్రాలతో సంపాదకులు చిరాకు కలిగిస్తుంటే, సినిమా శీర్షికలో శ్రీనివాస్ గారు కాకా బాకాలూదుతూ బోర్‌కొట్టిస్తున్నారు. ఇకనైనా వాణిశ్రీ స్తోత్రపాఠాలు కట్టిపెడతారని ఆశిస్తున్నాను. తెలుగు చిత్రరంగంలో ఎందరో వర్ధమాన నటీనటులు, పైకి వస్తున్న కొత్తవారు ఉన్నారు. వారిని పరిచయం చేయండి! ముఖచిత్రాలు వేయండి! అంతేగాని ఒకే వ్యక్తికి కాకా బాకా లూదే, స్తోత్రపాఠాలు కట్టిపెట్టండి!

—టి. విద్యాకుమారి, (బాపట్ల)

* * *

14 5.71 భారతి ముఖ చిత్రంతో వెలువడిన మీ (మా) ఆంధ్ర సచిత్ర వార పత్రికలోని చంద్రప్రభగారి ఉత్తరంలోని అంశములు నేను చదివిన తదుపరి ఈ ఉత్తరం వ్రాయవలసి వచ్చినది. ఎగిరే శవంగురించి ఆమె అంత హేళనగా ఆంధ్రులపై వ్రాశారు. గగనంలో శవంని మోస్తున్నట్లు శవం ముందుగా ఒక ముదుసలి నిప్పు పట్టుకున్నట్లు శవంకి నాలుగు ప్రక్కలా నల్గురు వ్యక్తులు మోస్తున్నట్లు శవంకి ముందును వెనుకను పెద్ద దీపాల కాంతిని కూడా చూచాను. బహుశ ఆమె చూడక పోవచ్చు. అటువంటి దృశ్యాలనుగురించి పత్రికలకు తెలియజేస్తే ప్రజలు భయాందోళన చెందుతారని, విషయం ఎన్నాళ్ళు దాచుకుంటాము? ఏమయినా సరే ఆంధ్రులను హేళన చేస్తూ ఉత్తరం వ్రాయడం సమైక్యతకు మంచిదికాదు. గాన అటువంటి హేళన ఉత్తరాలు ఒకరుపై ఒకరు వ్రాయకూడదని (జిల్లాలకేగాని, రాష్ట్రానికిగాని) అటూ వ్రాసిన ఉత్తరాలు ప్రచురించకూడదని సంపాదకులుకు వినయ పూర్వకముగా విన్నవిస్తున్నాను.

నేమాన సత్య కృష్ణారావు (ఆముదాల వలస.)

* * *


ముఖచిత్రం 'సుందరి' భారతి వెరీనైస్ అండ్ బ్యూటీఫుల్.

యం. నిషా, జి. కృష్ణ, ఆర్. శోభ, (కరీంనగర్)

మనవి

సకాలానికి అందని కారణంగా ఈవారం రాజధాని కబుర్లు వెయ్యలేకపోతున్నాము.— సం॥

వాయిదాల చెల్లింపుపై ట్రాన్‌సిస్టరు




వెల రు. 165/-
(గ్యారంటీతో)
నెలకు రు. 5/-
ంతున చెల్లించి,
3బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రతి గ్రామానికి పట్టణమునకు సంపగలము. వివరములకు నేడే వ్రాయండి:
SHEBA SALES (23)
Roop Nagar, Delhi-7.

నెలకు రు. 500/- సంపాదించండి
డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్
(ఫ్రీ హాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్స్, సైన్ బోర్డుల తయారు, కలర్ స్కీముతో పెయింటింగ్ పనులు నేర్చుకొనుటకు 400 చిత్రములుగల పూర్తి గైడ్. ఈ గైడ్ సహాయంతోనే డిజైనర్, పెయింటర్, ఆర్ట్ మాస్టర్ కావచ్చు. పరీక్షలందు ఉత్తీర్ణులు కావచ్చు. సరిక్రొత్త పెద్ద సైజు. ధర: రు. 6—30. పోస్టేజి రు. 1—30.
ILFA TRADERS (APM)
Rafatgang, Aligarh (U P.)

జ్ఞాపకముంచుకొనుడు
కృష్ణవేణి ఇంకు
ఇండియాలో వ్యాపారసరళిని, శాస్త్రీయ పద్ధతిని ప్రప్రథమమున తయారుకాబడిన ఇంకు.




Selling Agents:
NATIONAL PRODUCTS SYNDICATE
292 T. H. Road, MADRAS-81


ధరలు
రక్షించండి! నన్నెత్తుకు పోతున్నారు
బడ్జెట్ ప్రతిఫలం
కూపస్థ మండూకం
హిందీ వాదులు
బట్టలు, తలనూనెల ధరపెంపువల్ల నా స్టయిలు మార్చేశాను.
'లిఫ్టు' కోసం ఎదురుచూపు
OOMMEN

అలవాట్లు

మీకా అలవాటు పాడుగాను! కాస్త మెల్లగా నడవండి!!



ఎల్. మాలకొండయ్య

అలవాటు అనే మాటకు అర్థము తెలియని వారుండరు. నా కది అలవాటు, ఇది అలవాటు, ఆ అలవాటు లేదు, ఈ అలవాటు మంచిది కాదు అనడం ప్రతినోటా రోజూ వింటూంటాం. ప్రొద్దున లేచే ముందే బెడ్‌కాఫీ త్రాగడం, ప్రాతః సంచారము (మార్నింగ్ వాక్), శరీర వ్యాయామం వగైరా చేయడం, సాయంత్రం క్లబ్బుకు వెళ్ళడం, పేకాట్లు ఆడడం, సిగరెట్టు పీల్చడం, మధ్యాహ్నము రెస్టు తీసుకోవడం, డిటెక్టివ్ కథలు చదువడం, సినిమాలు చూడడం, అన్నీ అలవాట్లలో చేరినవే అన వచ్చును.

అలవాట్లలో మంచివనీ, చెడ్డవనీ రెండు తెగలు. ఆరోగ్యాభివృద్ధికి, విజ్ఞాన వికాసానికి, ఆర్థిక ప్రయోజనానికి తోడ్పడేవి మంచివని, అనారోగ్యానికి దోహదమిచ్చేవి, మందబుద్ధిని కలిగించేవి, దారిద్ర్యాన్ని సంపాదించేవి చెడ్డ అలవాట్లు అని అనవచ్చు.

అలవాట్లు

అలవాట్లు సిల్కుదారాలు అసల్లో
కొంత కాలానికి మరల తాళ్ళు
ఉక్కుపిమ్మట ఉక్కువగ్గాలు
　　సిల్కుదారం తుంచడ మెంతసులుకో
　　ఉక్కువగ్గం తెంచడమంత కష్టం
చెట్టై వంగనిది మానై వంగదన్నట్లు
సిల్కుదారం తెగకపోతే
ఉక్కు వగ్గం సంగతి మరి చెప్పాలా?
　అందుకనే

మంచి అలవాట్లను పెంచుకోవాలి మొదటి నుండీ
చెడు అలవాట్లను తుంచుకోవాలి అసల్లోనే.

—ఎల్. మాలకొండయ్య

'అలవాట్లు అసలు ఎలా ఏర్పడుతాయి? అలవాట్లు స్వాభావికంగా లభ్యమయ్యేవి కలవు. సాధించి నేర్చుకునేవి కలవు. కాఫీ, సిగరెట్టు తెలిసో తెలియకో నేర్చుకునే అలవాట్లు. ఈ నేర్చుకోవడము లేక అలవర్చుకోవడమో అనేది చాలా ఇంటరెస్టింగ్‌గా (గమత్తుగా) వుంటుంది. ఇంగ్లీషులో 'హాబిట్స్ ఆర్ ఫస్ట్ కాబ్‌వెబ్స్ దెన్ కేబిల్స్' అంటారు. అనగా అలవాట్లు 'మొదట సాలి పురుగు దారాలు, తదనంతరము ఉక్కు వగ్గాలు' ఉదాహరణకి, ఒక్క సిగరెట్టు ఏం చేస్తుందిలే అని, ఒక్క పెగ్గు విస్కీ ఏమీ పరవాలేదు లెమ్మని, ఒక్క నిద్రమాత్ర మంచిదేనని పీటని వింతో సేవించేవాళ్ళు ఆరోగ్యంగా వున్నారని, అతి ప్రఖ్యాతి గాంచారని, అయినా మనమంతవరకూ అలవాటు



చేసుకోముకదా, మనకేమీ ఫరవాలేదని ప్రతి ఒక్క అలవాటునూ సాలిపురుగు దారంలాగా సన్నగా మొదలుపెడ్తాము.


మనం అసలు గమనించకుండానే అలవరచుకునే అలవాట్లు మరికొన్ని. ఉదాహరణకి, అవసరమున్నా లేకున్నా అతి త్వరగా నమిలీ నమలకుండా భుజించడం, తొందర పాటు నడక, అన్నిపనుల్లో ఆతుర్దా — ఇవన్నీ ఒకరకమైన అలవాట్లు. ఒక్కొక్కప్పుడు నలుగురిలో ఈ అలవాట్లు కొంత ఇబ్బందికాన్ని కలగజేస్తాయి. 'అబ్బే! నే నెప్పుడూ ఇంతేనండీ—నేనూ — అంతే నాకు ఏదీ తొందరేనండీ. అలా చేస్తేనే కాని నాకు తృప్తివుండదు. నిదానంగా వుండటమే నాకు అలవాటులేదండీ' అంటారు.

అలవాట్లలోని తేడాలు, తారతమ్యాలు భిన్న విభిన్నరుచులూ వుంటాయి. వాటికి

కాశే వేడి కాఫీ త్రాగడం, పళ్ళు పువ్వే టంత తాంబూలం నమలడం, ఖర్మ బద్దలయేటట్టు నశ్యం పీల్చడం, లేక సిగరెట్లలో గోల్డుఫ్లేకో, చార్మినారో తప్ప మరేమీ కాల్చలేకపోవడం, అలాగే కింగ్ సిజర్ బీర్, జానీవాకర్ విస్కీ! బ్రూ కాఫీ, రోజ్ టీ— ఇలా ఇలా ఎన్నో ఎన్నో రకాలు—

ఇక కొందరికి తెలిసినవాళ్ళందరినీ, మర్యాదగా, ముద్దుగా, 'ఒరేయ్—గాడిదా— ఇడియట్— రాస్కెల్— ఫూల్— మఫ్— ఝన్నపోతా'— అని పిలవడం సరదా— అల వాటు.

కొందరికి వ్రాసే అలవాటు— అది ఏదున్నాసరే— ఎక్కడైనాసరే— గోడలు, బల్లలు, మీ:హాయింపు లేకుండా. కొందరికి



మాట్లాడే అలవాటు. మాట్లాడకపోతే వాళ్ళు జీవించనే లేరు. మరికొందరు కని పించిన వారందరికీ ఎప్పుడూ, ఏదో సలహా లిస్తూనే వుండాలి, అది వారికి అలవాటు. మరి ఇంకా ఏంతైన అలవాట్లు ఎన్నో వున్నాయి. కొందరికి నిద్రమాత్రలు వరి పాటి. మట్టి తినేవాళ్ళు గోళ్ళు కొరికే వాళ్ళు, నగ్గురా, పిళ్ళందర్ని గిల్లినవాళ్ళు చాడీలు చెప్పేవాళ్ళు, అబద్ధాలు ఆడేవాళ్ళు, విరోధాలు, ఈర్ష్యలూ పెంచేవాళ్ళు పైనుండి తమాషా చూసేవాళ్ళు. ఈరకం అలవాట్లు ప్రజాబాహుళ్యానికి బహు ప్రమాదకరం.


అలవాటు చేసుకోవలసిన ఉపయోగకర మైన అలవాట్లు వున్నాయి. అందర్నీ మర్యాదగా నమస్కరించి, పిలిచి మాట్లాడే,

(తరువాత పేజీ చూడండి)



కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి:

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినది. భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటె: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్ళు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి. కాల్గేట్‌కు మాత్రమే యీ రుజువు ఉన్నది! ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్ళు తోముకొనుటకు పిల్లలు ఇష్టపడతారు!



శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్ళకు... ఎక్కువమంది జనులు ప్రపంచములో ఏ ఇతర టూత్‌పేస్ట్‌కంటె కాల్గేట్‌నే కొంటారు!

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

ప్రధాని యింటిముందర నిరాహారదీక్ష

ఈస్టరన్ రైల్వేలో టిక్కెట్టు పరీక్షాధికారిగా గత 20 సంవత్సరాలుగా పనిచేసిన యస్. జి. శర్మ అనే 40 ఏళ్ల ఆయనను 1970 సంవత్సరం జూలైలో పనిలోంచి తీసివేశారట. పనిని బాధ్యతాయుతంగాను, ఏకాగ్రతతోనూ చెయ్యటం లేదు— అని తీసివేశారట. కాని, తాను తన విధిని చక్కగా నిర్వహించినందుకు నిదర్శనగా తనవద్ద బోలెడు యోగ్యతా పత్రాలు ఉన్నాయని అయినా తనని అన్యాయంగా పనిలోంచి తీసివేశారని, తనకి, తన కుటుంబానికి నిలువ నీడలేకుండా పోయిందనిచెవుతూ మొన్న 9వ తేదీనుంచి తన ఐదుగురు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులతోసహా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీఇంటిముందు నిరాహారదీక్ష ప్రారంభించారట.

మాయమైన పెళ్లికొడుకు

24 గంటల్లో పెళ్లి తరువాతి శుభకార్యం జరుగబోతుండగా ఓ పెళ్లికొడుకు మాయమై



అనక శవమై ఒక ఆసుపత్రిలో దొరికాడట. ఇది బొంబాయిలో జరిగింది. కొలివాడాకు చెందిన 22 ఏళ్ళ, రాజారామ్ మలాన్కర్ అనే అతను వివాహం చేసుకుని అనక 20 వ తేదీ మధ్యాహ్నం ఇంట్లోంచి పారిపోయాడట. 'పెండ్లికొడుకు ఎచ్చట'అని విడుదు అన్నీ వెతికి, ఏ ప్రమాదమైనా జరిగిందేమోనన్న భయంతో ఆసుపత్రుల కూడా గాలిస్తే 21వ తేదీ అతని శవం ఒక ఆసుపత్రిలో దొరికిందట. తనకు ఒక దీర్ఘవ్యాధి వున్నదని, తను అకారణం వలనే ఆత్మహత్య చేసుకోడానికి నలు లమందు మింగినట్లు ఆ యువకుడు పోలీసులకు తెలియజేసి, తనకు చనిపోయాడట. ఈ దారుణం అప్పటికి తెలియక్కా ఆడపెళ్ళి వారు పెళ్లికూతుర్ని జరుగబోయే శుభకార్యానికి చక్కగా అలంకరించారట పాపం!

పట్టుబడిన సబ్ యిన్స్పెక్టర్

ఢిల్లీలో ఆదర్శకుమార్ అనే ఒక యువకుడు రైలుపెట్టెలో పక్కనున్న ఓ అమ్మాయితో అసభ్యకరమయిన పరాచికాలు ఆడాడన్న విషయాన్ని విచారించడానికి అమార్‌సింగ్ అనే సబ్ ఇన్స్పెక్టరు వచ్చాడట. కాని, ఆదర్శకుమార్ ఆయనకు 50 రూపాయిలు ఆశచూపించే సరికి మెత్తబడ్డాడట. ఈ విషయాన్ని ఆదర్శకుమార్ పోలీసుకు తెలియజేస్తే వాళ్ళొచ్చి అమార్‌సింగ్‌ను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారట.

అపహరింపబడిన అమ్మాయిలు :

వ్యభిచార గృహాలను నిర్విఘ్నంగా నడపడానికి వయస్సులోకి రాబోతున్న ఆడపిల్లలను అనేక చోట్లనుంచి రాబట్టి దాచడం కద్దు. ఈ రకంగా ఢిల్లీలోని ఓ వ్యభిచారగృహం మీద చేసిన దాడిలో ఆరుగురు అమ్మాయిలు దొరికారట. వీరు హైదరాబాదు, కలకత్తా, మద్రాసు, బొంబాయి, బెంగుళూరుకు చెందిన వారట.

పట్టుబడిన దొంగతనం

తిరుపతి దేవస్థానం ధర్మహుండీలోని డబ్బు మడతలు విప్పి, లెక్కపెడుతుండగా ఓ ప్యూను వందరూపాయలనోటు నొకదాన్ని తస్కరించి, వుండగా చేసి టక్కున నోట్లో పడేసుకుని, బాత్‌రూముకు బయలుదేరాడట. అతని ప్రవర్తనలో అనుమానం వచ్చిన రక్షకభటుడతన్ని సోదాచేసి, ఆ వందరూపాయల నోటును కక్కించాడట.

పెట్రోల్ బంక్‌మీద దాడి

మే నాలుగో తారీఖు రాత్రి పూనా బెంగళూరు రాజ మార్గంలో హుబ్లీ సమీపంలో వున్న ఓ పెట్రోలు బంకుమీదికి సుమారు ఎనమండుగురు దాడి చేసి ఆ బంకు సొంతదారు మెలహళ్ళి తలమీద బాది, ఇనుప బీరువా పగలగొట్టి 4200 రూపాయలు ఎత్తుకుపోయారట. ఎప్పుడూ విపరీతమైన రద్దీగా వుండే ఆ చోటు ఆ సమయంలో మాత్రం నిర్మానుష్యంగా వుందట—పాపం.

గాస్ స్టవ్ ప్రమాదం

షహదారాకు చెందిన కృష్ణనగర్‌లో యస్. ఆర్. తంబి అనే ఆయన భార్య చంద్ర (21 ఏళ్లామె) స్టౌ ముట్టించుదామని వంటింటిలోకి వెళ్లిందట. కాని ఆగ్యాసుబండనుంచి పొయ్యికి వెళ్లే ట్యూబు పిల్లిపడి, అగ్గిరాజు గదంతా వ్యాపించిందట. ఆ విషయం గమనించేలోగా ఆమె దీపం వెలిగించేసరికి ఫట్మన అగ్గిరాజు అంటుకొని మంటల్లోపడి, కాలిపోయిందట.

చావుకి కారణం?

హరిహర్‌కు చెందిన కిర్లోస్కర్ ఫ్యాక్టరీలో పనిచేసే ఒకాయన తాను ప్రేమలేఖలు వ్రాస్తున్న ముగ్గురి అమ్మాయిలలో ఒకఅమ్మాయిని ప్రేమించి, అనక ఆమెను దావనగిరికి తీసుకువెళ్లి పెళ్లిచేసుకొని, అక్కడనుంచి హుబ్లీకు వెళ్లాడటామెతో. ఈ విషయం తెలుసుకున్న ఆమె తలిదండ్రులు హుబ్లీలోని తమ చుట్టాలకు తెలియజేశారట. జంటపట్టాలు పూరాదలి పోతుండగా జనం గుంపుగా వచ్చి వారిద్దరిమీద విరుచుకు పడ్డారట. రైల్వే పోలీసు వారిని రక్షించి ఒకచోట దాచారట. అక్కడ ఒక పాయఖానాకు ఆమెభర్త వెళ్లి ఎంతసేపటికీ తిరిగి రాలేదట.అదేమిటా అని చూస్తే పాయఖానాలో ఆయన చచ్చి పడున్నాడట. ఈ సందర్భంలో పోలీసు సబ్ ఇన్స్పెక్టరును, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, ఇద్దరు కాన్స్టేబుళ్ళను అరెస్టు చేసిందట, ఆ కేసు విచారణ

బయటపడిన

సంగీత విద్వాంసుని బండారం

విశాఖపట్టణానికి చెందిన 25 ఏళ్ళ రమణ అనే సంగీత విద్వాంసుడు ఎనిమిది వాద్యాలను చక్కగా వాయించగలరట. మద్రాసు వచ్చిన ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారట. ఆయన అంత పెద్ద విద్వాంసుడని, అన్ని వాద్యాలు వాయిస్తారని కాదు. ఆయన ఏవూరు వెళ్ళినా విద్యార్థుల వసతి గృహాల్లోనూ హాస్టళ్ళలోనూ మకాం చేసి, వారితో స్నేహంచేసి అనక వారు ఏమారి వున్నప్పుడు రిస్టువాచీలు తదితర ఖరీదైన వస్తువులు తస్కరిస్తారట. ఈ విద్యా ప్రదర్శన బహిరంగం ఆవడం వల్ల మద్రాసులో ఆయన పట్టుబడిపోయారట.





ప్రొద్దుటి
తాజాతనము
గంటల గంటలకొద్దీ

ఆ ప్రాతః కాలపు అభినవ చైతన్యాన్ని స్నానం అయిన తరువాతకూడా గంటలకొద్దీ వుంచుకోండి. పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్కుతో.

భారతదేశంలో విస్తారంగా అమ్మబడే టాల్కు కోమలమైన పరిమళం వస్తూనే వుంటుంది.

పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్కు చప్పున చెమను పీల్చుకుంటుంది. సన్నిహితమైన శాలిత్యాన్ని కల్గించి మండు వేసవికాలంలో ఉక్కబెట్టేటప్పుడు కూడా చల్లదనాన్ని నవచైతన్యాన్ని సువాసనను మీకు కలిగిస్తుంది. వీటికేరాదీ అన్ని కాలాలలోను మీరు ఉపయోగించగల టాల్కు.

3 సైజులలో లభిస్తుంది:
ఫ్యామిలీ – లార్జి – మీడియమ్.



పాండ్స్
డ్రీమ్ ఫ్లవర్ టాల్కు
మీ తాహతుకు మృదువైన
లక్జరీ టాల్కు

చీస్‌బ్రో-పాండ్స్-ఇన్‌కార్పొరేటెడ్.
(పరిమిత బాధ్యతతో U.S.A.లో స్థాపితము)


ఉల్లాసకరమైన తాజా రుచిని అనుభవించండి
మీ దాహమును తీర్చుకోండి!
GOLD SPOT
గోల్డ్ స్పాట్ యొక్క రుచి అపూర్వమైనది. దానిని త్రాగుట వలన ఎంత మజా వస్తుంది! దాని మధురమైన తాజా రుచిని ఆనందించండి. పర్వతములలోని సెల ఏరుల చల్లని నీటి తాజాదనము గల ఈ పానీయమును త్రాగి సాటిలేని ఆనందమును పొందండి.
మజా మజాగా ఉండండి... గోల్డ్ స్పాట్ త్రాగండి!
mcm/pb/39 tel


అద్భుతమైన శిశువు

మొన్నిమధ్య ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో ఒక వింత శిశువు జన్మించింది. కౌత అనే పల్లెటూరికి చెందిన శ్రీమతి లింగమ్మ అనే ఆమెకి రెండు తలలు, నాలుగుచేతులు, నాలుగు కాళ్లు, ఒకే శరీరం కల ఈ ఆడపిల్ల పుట్టింది. విచిత్రమైన లక్షణాలు కలిగిఉన్న అద్భుతమైన ఈ శిశువు ఆ చుట్టుప్రక్కల ప్రజలని విపరీతంగా ఆకర్షించింది. కానీ విచారించాల్సిన విషయం ఏమంటే ఆ శిశువు ప్రాణం లేకుండా పుట్టింది.

*　　*　　*

కాట్టువళవు అనే గ్రామంలో మునియమ్మ అనే 14 ఏళ్ల అమ్మాయి, పెరియక్క అని 12 ఏళ్ల అమ్మాయి విషం త్రాగి చనిపోయారట. మునియమ్మకు ఆరునెలలు క్రితం వివాహమయ్యిందట. కాని భర్త తనకు నచ్చని కారణంగా ఆమె అతనితో నిత్యం— అనునిత్యం పోట్లాడి పోట్లాడి, విసిగి, చివరికి, ఆత్మహత్య చేసుకుందట. మునియమ్మను విడిచి మనలేని పెరియక్క ఆమెతోపాటు తానూ విషం త్రాగి చనిపోయిందట. వీరిద్దరూ పెత్తల్లి పినతల్లి పిల్లలట.

ఒకవారం విపరీతం




జోకులు కానివి

బొంబాయిలో అంతర్జాతీయ ఆధునాతన సన్యాసుల సమాజం అనేదానిని స్థాపించి, ఆ స్థాపించిన వారు జీవితంలో సుఖపడటం ఎలాగో బోధ చేస్తామని అన్నారంట. ఈ సమాజంలోని 350 మంది సభ్యులలో ఒక సభ్యుడు, పత్రికా విలేఖరుల ఎదుట కొన్ని అద్భుతాలను ప్రదర్శిస్తూ గటగట నైట్రిక్ ఆసిడ్ త్రాగాడట. నిప్పు గుట్టుక్కున మింగాడట. బ్లేడులు, కారప్పూసలా నమిలి మింగాడట—ఇక్కైన.

లైట్స్ ఆన్!

ఉత్తర కలకత్తాలో శ్యాంపూరు ఎసంబ్లీ సీటుకు పోటీ చేసిన అజిత్ బిస్వాస్ (ఫార్వర్డ్ బ్లాక్) అనే వ్యక్తి బీదన్ వీధిలో 18వ తేదీ రాత్రి ఒక మీటింగులో మాట్లాడి, 8.30 గంటలకు యింటికి వెళ్ళడానికి జీపు ఎక్కుతుండగా పిస్తోలు అయిదు సార్లు పేల్చి, ఎవరో ఆయన్ను చంపేశారట. ఆనాడు మొత్తం కలకత్తాలోనూ, 24 పరగణాల్లోనూ చెరి ఒక కాన్‌స్టెబుల్ చంపబడ్డారట. గుర్తు తెలీని శవాల్లో రెండు దొరికాయట. బర్దానులో దీపక్ అధికారి అనే 27 ఏళ్ళ కాంగ్రెసు వ్యక్తిని నడిరోడ్డు మీద ఎవరో 21 వ తేదీన కాల్చి చంపేశారట. కలకత్తా పోర్టు కమిషన్ ఆఫీసులో పని చేస్తున్న 30 ఏళ్ళ రాజేంద్రనాథ్ పాల్ అనే అతన్ని ఎవరో 21 న కాల్చి చంపేశారట. క్రిష్ణనగర్‌లో కమలా బిశ్వాస్, అజిత్ ఘోష్ అనే యిద్దరు వ్యక్తులనెవరో చంపేశారట. షాహపూర్, పోస్టాఫీసు మీద నక్సలైటు లనేవారు దాడిచేసి, ఆఫీసు కాగితాలను తగులబెట్టి పోయారట. ●




(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య ... నం 19)

ముగింపు తేదీ : 18—6—71　　సొల్యూషన్ 24—6—71 ఆంధ్రపత్రిక దిన పత్రికలో ఆంధ్రజ్యోతి దిన పత్రికలో

ఒక కూపను: రు 1—00. ప్రతి 6 కూపనులకు ఒక కూపను ఉచితము. ప్రత్యేక కూపను: రు 1—00. (ప్రత్యేక కూపను 1, 2, 3 4, 5, 6 ప్రశ్నలు ఆల్ కరక్టు మాత్రమే.) ప్రతి 4 కూపనులకు ఒక ప్రత్యేక కూపను ఉచితము. (ప్రత్యేక కూపను విడిగా 1—00 తో పంపవచ్చును. ఒకరు ఎన్ని ప్రత్యేక కూపనులైనా పంపవచ్చును.) ప్రతి 12 కూపనులకు రెండు కూపనులు మరియు 3 ప్రత్యేక కూపనులు ఉచితముగా లభిస్తాయి.

ఆధారములు:— (1) శుభ్రతలేనిచోట / లక్ష్యం లేనిచోట లక్ష్మీదేవి నిలవదు. (2) అవకాశం / అదృష్టం ఉంటేనేగాని చదివిన విద్య రాణించదు. (3) మానవుడికి చాంచల్యం / చపలత్వం అతి సహజం. (4) సుఖదుఃఖాలు, లాభనష్టాలు కాలచక్రాన్ని / ఖర్మఫలాన్ని అనుసరించి వస్తూంటాయి. (5) తల్లి అంటే ప్రత్యక్ష దేవత / పరదేవత. (6) అందమైన అబద్ధం కంటే, చేదుగావున్న సత్యం ఒంటికి శ్రేష్టం / మంచిది. (7) ఈ ప్రపంచంలో ఒక్కొక్కరి జీవితం ఒక్కొక్క గాథ / కథ. (8) మంచికాని, చెడుకాని వాటి ప్రతిఫలాలు యెప్పటికైనా మనం అందుకోక / అనుభవించక తప్పదు (9) మగవాడి / మగువ మనసు ఎంత దుర్బలమో! (10) ఆడది ఒకసారి గాడి తప్పితే, అది చచ్చేవరకు చెడిపోయింది / నీతిమాలింది అంటారు. (11) హద్దుమీరిన / హద్దులులేని ఆత్మవిశ్వాసం మనుష్యుల్ని ఎప్పుడూ మోసం చేస్తుంది. (12) పురుషులు / స్త్రీలు వంశపు కీర్తిస్తంభానికి పునాది రాళ్ళు. (13) డబ్బుగలోళ్ళకి ధర్మం / దయ తక్కువ. (14) ధర్మగుణం / రాజువర్తన అనేది సహజంగా వచ్చేదేకాని— డబ్బువల్ల కాదు

నిబంధనలు :—(1) తెల్ల కాగితముమీద పదములు వ్రాసి M. O. రశీదు కాని క్రాసు చేయని I. P. O. కాని, కేష్‌వోచరుకాని జతపరచవలెను. (2) ఒకరే ఎన్ని కూపనులైననూ పంపవచ్చును. ఒకరే ఎన్ని ప్రైజులయినను గెలుచుకొనవచ్చును. (3) రచయిత(త్రి) వాడిన పదమే సరియైనది. తెలుగు పుస్తకముల నుండి సేకరించిన ఈ వాక్యములు రచయితల, రచయిత(త్రి)ల పేర్లు, పేజీలతో సహా ప్రకటింపబడును. (4) ఒకరికన్న ఎక్కువమంది విజేతలున్నచో బహుమతుల మొత్తము సమముగా పంచబడును. (5) మేనేజిమెంటువారిదే తుది నిర్ణయము లావాదేవీలు తణుకు కోర్టులో పరిష్కరించుకోవాలి. (6) ఆక్షేపణలున్న ఫలితములు ప్రకటింపబడిన 10 రోజులలో రు. 10 M. O. చేస్తూ మాకు తెలియపర్చాలి. ఆక్షేపణలు నిజము కానిచో రు. 10 లు కోల్పోవుదురు. (7) ముగింపు తేదీని కూడ (Express Delivery) మీ ఎంట్రీలను పంపవచ్చును. విజేతల లిస్టు, తరువాత పదావళి ఎంట్రీల కొరకు 0 పై. స్టాంపు జతపరచండి. (8) మీ ఎంట్రీలు, మనియార్డర్లు పోష్టల్ ఆర్డర్లు శ్రీనివాస్ ట్రేడింగ్ కార్పొరేషన్ (రిజిష్టర్డు 312/69) తణుకు (ప. గో. జిల్లా)



జరిగిన కథ

పార్వతికి అంతమయిన రాజారావుతో పెండ్లవుతుంది. బొంబాయిలో వుంటున్న రాజారావు పార్వతిని కన్నతల్లి మోజుతోనే చేసుకుంటాడు. తిప్పనేత వచ్చిన రాజాస్నేహితుడు మధుని పార్వతి నిరాడంబరత, నిర్మలత బాగా ఆకర్షించాయి. మధు తల్లి రేణుక. మధు నేనంటే ఆమెకి చాలా ఇష్టం. నాయకురాలిలాంటి నాగమ్మ రాజా తల్లి. ఆమెకి కొడుకే ప్రాణం. నాపురానికి వెళ్ళిన కొద్దిరోజులకే రాజారావు మైలావస్థలోవాడని తెలిసి పార్వతి బాధపడుతుంది. భారతి పార్వతికి ధైర్యం చెప్పింది. రాజాని వలలో వేసుకుని కోశా అతనిదగ్గర డబ్బంతా లాక్కుంది.

5

దగ్గరవున్న పోస్ట్ఆఫీసు దగ్గర కారాపింది రేణుక.

'ఒకసారి ఫోన్‌చేసి మీవారి పర్మిషన్ (అనుమతి) కూడా తీసుకుందామా?'

'ఎందుకు రేణూ? అక్కరలేదు పద వెడదాం' కొంచెం కోపంగా అంది పార్వతి.

'మళ్ళీ సాయంత్రం రగడ జరుపుతారేమో తల్లీ కొడుకులు'

'జరపనీ, ఏదెల్లా జరుగుతే అలా జరుగుతుంది' నిరాశ, ఆవేశంతో కూడిన స్వరంతో అంది.

'ఆవేశంతో, రోషంతో ఏపనీ చెయ్యకు పార్వతీ! మెల్లిగా, తెలివిగా వ్యవహరించు నువ్వు. **కోపం తెచ్చుకొని రోషం** పెంచుకుని అనవసరమైన గొడవలు తెచ్చుకుంటే ఎక్కువనష్టం జరుగుతుంది నీకు. నువ్వు సామాన్యులమధ్యన లేవు. ముళ్ళకంపలో పడ్డ మల్లెపూవువి పార్వతీ! అర్థం చేసుకో' అనునయంగా అంది రేణుక.

పార్వతికి ఏడుపొచ్చింది.

చేతకాని ఏడుపది.

'ఛ...కళ్ళు తుడుచుకో. సరదాగా బయలుదేరాం. హాయిగా వెడదాం. ఒకసారి ఫోన్‌చేసి చెప్తాను రాజాకి. నేను చెప్తే ఏం అనడు. సరేనా?'

'నీకన్నీ తెలుసును రేణూ' కళ్ళు తుడుచుకుంది పార్వతి.

'అవును నీకు తెలీని చాలా సంగతులు నాకు తెలుసు. నువ్వేం మధనపడకు అన్నీ సరిచేస్తాను నేను...పద' అంది.

ఇద్దరూ కారుదిగి పోస్ట్ ఆఫీసులోకి వెళ్ళారు.

రేణుక ఫోన్‌చేస్తున్న నెంబరుచూసి ఆశ్చర్యపోయింది పార్వతి. రాజా పనిచేస్తున్న మందులకంపెనీ నెంబరు అదికాదు. పార్వతి మొహంలో కనిపించిన ఆశ్చర్యంచూసి రేణుక ఫోన్ చేతిలో పట్టుకునే మందహాసం చేసింది 'హలో...' అంటూ.

'హలో...కాస్మెటిక్స్ కంపెనీ కదూ! ఆ...మేనేజరుగారా? నమస్కారం! నేను, రేణుకని...మధుబాబు చెల్లెల్ని...'

....

'ఆ...రాజారావుగారున్నారా?'

....

'డ్యూటికి వచ్చారా? ఒక్కసారి పిలవండి...ప్లీజ్...' రెండు నిమిషాలు గడిచాయి.

'హలో...రాజారావుగారూ! నమస్కారం! నేను రేణుకని. అన్నయ్యకి ఏదో పనుందండి...బిజినెస్సంటే (వ్యాపారం) అంతే కదండీ! ఒకవిషయం. పార్వతిని తీసుకుని అలా షికారు వెళ్దామని అనిపించింది. రమ్మంటే మీ పర్మిషన్ కావాలంటోంది... ఏమిటే? తీసికెళ్ళనా? థాంక్యూ! అన్నయ్య... పూనావెళ్ళాడు...వచ్చెయ్యాలి... సాయంత్రానికి ఏమిటీ? అబ్బె ... మీకు ఆమాత్రం సహాయ పడినందుకు మాకు సంతోషంగా వుంది. మరి వుంటాం. సాయంత్రం తెస్తుంది పార్వతి ఇంటికి ఓ...కె...'

ఫోను పెట్టేసింది రేణుక.

పార్వతికి అంతా ఆశ్చర్యంగావుంది.

ఏమిటిది? ఆయనొక ఆఫీసులో పనిస్తుంటే రేణు వేరే ఏదోకంపెనీకి ఫోను చేసింది? మధుచేసిన సహాయం ఏమిటి? ఎలాంటి సహాయం? అంతా అగమ్యంగా వుంది. అడిగెయ్యాలి రేణుకని అనుకుంది పార్వతి.

'రేణుకా! మరి.....'

'ష్...ఏం మాట్లాడకు. రా నాతో.'

రేణుక గబ గబ అడుగులు వేసింది. ఇద్దరూ కార్లోకి వచ్చి కూర్చున్నారు. కారు బయలుదేరింది.

'ఏం ప్రశ్నలు వెయ్యకు ఇప్పుడు. తర్వాత అంతా సావకాశంగా మాట్లాడుదాం. ముందు ఇంటికి వెళ్ళి భోంచేద్దాం. కడుపు లోం రాం అంటోంది.'

నవ్వుతూ అంది రేణుక.

అంత ఆశ్చర్యంలోనూ రేణుక మాటలకు నవ్వుకుంది పార్వతి.

ఇంటికెళ్ళేసరికి నాయర్ వంటచేసి వుంచాడు సిద్ధంగా.

'నే చెప్పినట్టు చేశావా నాయర్?'

'నువ్వు చెప్పిందంతా చేస్తినమ్మా చిన్నమ్మా.'

'ఏర్పాటన్నీ చేసే వచ్చానన్న మాట' అంది పార్వతి కొళాయి దగ్గర చేతులు కడుక్కుంటూ.

'అవును. నువ్వు మా ఇంటికొచ్చి ఎన్ని **రోజులయిందో తెలుసా? ఎప్పుడూ నేను మీ**

ఇంటికి రావడమే: నా మనసుకు వచ్చిన దానివి కాబట్టి నీ చుట్టూ తిరుగుతున్నాను...సరేనా? ... చూడూ ... మొహమాట పడకు బాగా తిను.'

భోజనాల బల్లకటువేపు ఒకరు, ఇటు వైపు ఒకరు కూర్చున్నారు. నాయర్ బాగానే వండాడు. అతనికి తెలుగు బాగా రాదు. వచ్చీరాని తెలుగులో మాట్లాడి పార్వతిని తెగ నవ్వించాడు.

అతని భాష రేణుకకి అలవాటే!

భోజనాలయ్యాక తాంబూలం వేసుకున్నారిద్దరూ.

'షికారు వెళ్దామా రేణూ!'

'పద...'

వీధిలోకొచ్చేసరికి మధు వచ్చేశాడు.

పార్వతిని చూసేసరికి అతని కళ్ళు మెరిశాయి.

పార్వతి సమక్షం అతన్ని ఎప్పుడూ నిలకడ లేకుండా చేస్తుంది. అందులో చాలా అలసిఉన్నాడు. రాగానే పార్వతి దర్శనం... ఎంతో హాయి ననుభవించాడు.

'మీ అతిథిని నేను ఇవాళ' అంది పార్వతి.

'పుణ్యం చేసుకున్నాం. ఈ ఇల్లే పావనం అయింది.' అన్నాడు మధు నవ్వుతూ.

'నేనే తీసుకొచ్చానన్నయ్యా ...అభినందనలన్నీ నాకే.'

'బహుమతీ కావాలా ?'

'ఊ...వదులుతానా ?'

'సరే...అన్నీ నీ పెళ్లినాటికే.' చిలిపిగా నవ్వుతూ అన్నాడు.

'పార్వతి మనసు మరీ సున్నితం అన్నయ్యా'

అంది రేణుక...మధు ఏం పలకలేదు.

చప్పున వదిన గుర్తుకు వచ్చింది పార్వతికి.

భారతి అనేది ఎప్పుడూ.

'సున్నితమైన మనసునీది పార్వతీ... లతలాంటి నీమనసుకు మంచిపందిరి వుండాలి. మల్లెలపందిరి వేసేవాణ్ణి తీసుకువస్తారో, గులాబిరేకుల పానుపు వేసేవాణ్ణి తీసుకువస్తారో మీ అన్నయ్య...చూస్తా' అనేది.

పార్వతి కళ్ళు చెమ్మగిల్లాయి...

'పద... పద... పార్వతీ. మేం షికారు వెళ్తున్నాం అన్నయ్యా... నువ్వు భోంచేసి విశ్రాంతి తీసుకో' అంది రేణుక వీధిలోకి దారితీస్తూ.



'వెళ్లొస్తా' కళ్లతో సెలవు తీసుకుంది పార్వతి.

* * *

'చెప్పరేణూ! నీకు తెలిసిన విషయాలన్నీ నాకు చెప్పు'

తోటలో లాన్‌మీద కూర్చున్నారు వాళ్ళు.

కొస్త మబ్బుమబ్బుగా వుండి వాతావరణం హాయిగావుంది.

కాస్సేపు ఏం మాట్లాడలేదు రేణుక.

రేణుకని పలకరించనూలేదు పార్వతి.

కాస్తదూరంలో వచ్చేపోయే మనుష్యుల్ని, పక్కనే వున్న గడ్డిపూలని చూస్తూండి పోయింది.

'పార్వతీ! నాకు తెలిసిన విషయాలన్నీ చెప్తాను. కానీ నువ్వు చాలా ధైర్యంగా వినాలి. తట్టుకోగలగాలి. కొన్ని సంగతులు ఈసరికి నువ్వు గ్రహించుకుని వుంటావు. కానీ ఎన్నోవిషయాలు నీకు సరిగా తెలియవు. నీవు కంగారు పడకూడదు. ఏమాత్రం నీ మొహంలో అధైర్యం కనబడినా నేను మానేస్తాను చెప్పడం' అంది రేణుక తెంపిన గడ్డిపోచలు దూరంగా విసురుతూ.

'ధైర్యంగా వింటాను రేణూ! ఈ మధ్యేమిటో మొండిధైర్యంగా వుంది. స్వతహాగా నేను భయపడను సామాన్యమైన వాటికి. చెప్పు. నీవేలాంటి సంగతులు చెప్పినా గుండె నిబ్బరంతో వింటాను.' మాట యిచ్చింది పార్వతి.

'కొన్ని విషయాలలో ఇతర్లకి సలహాలు బాగా యివ్వగలం పార్వతీ...చూడు. నీకు కాబట్టి నేను ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. నేనే గనక నీ పరిస్థితుల్లో వుంటే...'

'వద్దు. రేణూ...వద్దు. నా స్థితిలో ఎవరూ వుండకూడదు పగవాళ్ళకి కూడా నాలాంటి జీవితం ప్రసాదించవద్దని దేవుణ్ణి రోజూ ప్రార్థిస్తాను.

పార్వతి కళ్లలో నీళ్లు కమ్ముకున్నాయి.

'నన్ను చెప్పనీ పార్వతీ! ఒక్కవిషయం నువ్వు గుర్తుంచుకో. ఏ పరిస్థితుల్లోనూ నేను నీ ప్రక్కనవుండి ధైర్యాన్నిస్తాను. 'ఎవరూ లేరు నాకెవరిదాన్ని' అన్నభావం నీ మనసులోకి రానీయకు. నేను మా అన్నయ్య ఎల్లవేళలా నిన్ను కాపాడుకుంటాం.

'ఎంత పుణ్యం చేసుకుంటే నీలాంటి స్నేహితురాలు దొరుకుతుంది _ రేణూ!

ముగింపు...

నా అదృష్టం...'

'పిచ్చి పార్వతీ! ఆడదానికి మంచి భర్త దొరకడంకన్న అదృష్టం వేరే లేదు. చాలా మంచిభర్త కాకున్నా మామూలు భర్తనేనా యివ్వడు దేవుడు కొంతమంది ఆడాళ్ళకి. నీ దురదృష్టానికి నేనెంత బాధపడుతున్నానో తెలీదు...సరేలే...అదంతా ఎందుకు ఇప్పుడు...

'ముందు రాజారావుని ఎక్కడ కలుసుకున్నామో చెప్తాను.

మా బావ రవిచంద్ర అప్పటికి విదేశాలకి వెళ్లలేదు. కృష్ణ అని మా బావస్నేహితుడు. ఇల్లరికం వెళ్లాడు. పూర్వం రోజుల్లో పిల్లిలా వున్నతను ఇల్లరికపు టల్లుడిగా వుండి అన్ని వ్యసనాల్లోనూ మేటి అయ్యాడు. విదేశాలకి వెళ్ళాడు. అక్కడే రాజారావుతో పరిచయం కృష్ణకి. ఆ పరిచయం పురస్కరించుకునే విదేశాలనుంచి వచ్చేశాక రాజారావు, కృష్ణ ఇంటికి తరచు వెళ్తుండేవాడు. కృష్ణ భార్య మహిళల క్లబ్ ప్రెసిడెంటు. ఆవిడ బార్‌లకు వెళ్లడం...త్రాగడం...పెద్దవాళ్ళతోనే పరిచయాలు. అన్నీ తెలుసు ఆవిడకి. భర్తకు తగ్గ భార్య. భార్యభర్తలు హాయిగా పెద్దలు సంపాదించిపెట్టిన ఆస్తిని చక్కగా అనుభవిస్తున్నారు.

మా బావ డాక్టరు కదా! రోగాలు గట్రా గురించి సలహాలడగడం, మందులు రాయించుకోడం అవీ చేస్తుండేవాడు కృష్ణ. అందులో స్నేహితుడు, ఫ్రీగా అన్నీ చర్చించుకునేవారు బావ, కృష్ణ...

రవి, కృష్ణ స్నేహితుడే అయినా రవికేమీ ఆ వ్యసనాలు వంటబట్టలేదు. అన్నయ్యలాగే రవికూడా చాలా మంచి మనిషి. అన్నయ్యేనా అప్పుడప్పుడు స్నేహితులతోచేరి సిగరెట్ కాలుస్తాడు. అదీ చెయ్యడు రవి.

ఒకనాడు కృష్ణ ఇంట్లో రాజాని కలుసుకున్నాం. అప్పుడే కృష్ణలాంటివాడు రాజారావని తెలిసింది. ఇన్ని వ్యసనాలున్నా కృష్ణ అబద్ధం చెప్పడు. మోసం చెయ్యడు. మిగిలిన వ్యసనాలతోబాటు ఇవి రెండూ వున్నాయి రాజారావులో.

రాజా మమ్మల్ని చూడగానే గ్రహించాడు బంగారు పిచికలమని. కృష్ణ భోళామనిషి... మా గురించి అంతా చెప్పేశాడు. చెప్పేటప్పుడు రవికీ, నాకు త్వరలో పెళ్లి జరగబోతున్నట్టు చెప్పలేదు.

అన్నయ్యతో బాగా పరిచయం పెంచుకున్నాడు రాజా...రోజూ వచ్చేవాడు. కృష్ణలాగే ఒక బంగారు పిచికను కట్టుకుంటే ఆస్తి కలిసొస్తుందని అనుకున్నాడు. అందుకే నావెంట బడ్డాడు. ఒక్కవారం రోజులు చూసి అన్నయ్య చెప్పాడు రాజాకి రవి నేను పెళ్లి చేసుకుంటున్నట్టు.

అదివిన్న రాజా కొంచెం తగ్గాడు...కానీ పరిచయం మాత్రం తగ్గించుకోలేదు. చాలా దగ్గరవుదామని ప్రయత్నించేవాడు. పెద్ద పెద్దవాళ్లతో అన్నయ్యకి పరిచయం వుంది. రాజా పనిచేస్తున్న మందులకంపెనీ ఓనరు అన్నయ్య స్నేహితుడు. అందుకనే రాజా అందరితో అతి మంచిగా వ్యవహరించేవాడు. అన్నయ్యంటే అతి గౌరవం కనబర్చేవాడు. ఆ కంపెనీలో బాగా పనిచేసేవాడు. వాళ్ళందరిమెప్పు బాగా సంపాదించాడు.

ఇక్కడ చాలా మందికి తాగడం వో గొప్ప...ఘనత...అదో దుర్గుణం క్రింద రాదు. సొసైటీలో రాజాకి మంచిపేరు. చాలా చలాకీగా వుంటాడని, కలిసిమెలిసి తిరుగుతాడని బాగా పేరు సంపాదించాడు. ఇప్పుడైతే మాతుంగాలో వుంటున్నారు మీరు. కానీ అప్పుడు తల్లితోనూ, అక్కా కావేరితో ఆఫీసుకు దూరంగా క్లబ్‌కి దూరంగా కుర్లాలో ఇల్లు తీసుకుని వుండేవాడు.

అలావుండగా క్రిందటి సంవత్సరం రోసీ అనే అమ్మాయి రాజారావు పనిచేస్తున్న కంపెనీలో టైపిస్ట్‌గా చేరింది. రాత్రుళ్ళు క్లబ్‌లో డాన్సర్...రాజా రోసీ బాగా కలిసి తిరిగేవారు.

జీతం డబ్బులు చాలడంలేదు. ఆఫీసులో డబ్బుకూడా కొస్తకొస్త స్వాహాచెయ్యడం మొదలుపెట్టాడు. కొన్నాళ్ళయ్యాక సంగతి తెలిసిన వోనరు మండిపడ్డాడు. డబ్బు పది రోజుల్లో సర్దకపోతే ఉద్యోగం వూడిపోతుందన్నాడు. మొత్తం పదివేలదాకా జల్సాగా కర్చు పెట్టేశాడు...ఏం చేస్తాడు? రాజారావు కృష్ణదగ్గరకు పరిగెత్తాడు. విషయంవిన్న కృష్ణ డబ్బు సర్దనన్నాడు కానీ ఉద్యోగం వూడకుండా చేయగలనన్నాడు.

రోసి పలుకుబడితో నైట్‌క్లబ్ నడుపుతున్న జాకబ్ ఆ సొమ్ము సర్దాడు. జాకబ్

ముద్రకొరకై చూడండి

HINDALIUM

హిండాలియం

ముద్ర కొరకై చూడండి. దీని వెనుక ఒక గాధనే యున్నది

హిండాలియం — నాణ్యమైన పాత్రలు విశేష జనాదరణ పొందినది. అన్ని రకములైన పాత్రలు దొరుకుచున్నది. స్టైన్‌లెస్ స్టీల్ అంతటి పటుత్వముతోనూ మరియు అత్యంత మిత వ్యయమైనదిగానూ ఉన్నది.

హిండాలియం గడించిన జనాదరణవలన ఇతరులు దానిని అనుకరించుటకు ప్రోత్సహించినది. దానియొక్క నైజగుణము ఉండదు.

మీరు యెప్పుడు హిండాలియం కొనినను హిండాలియంనే గమనించి చూచి కొనండి.

కామ్‌సేల్స్ ఇండస్ట్రీస్
సి-5, ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూర్.
మదరాసు-58. టెలిఫోన్-60517

షోరూము:
నం. 84, మింట్ స్ట్రీట్, మదరాస్-1.
టెలిఫోన్: 35022 & 31174

కామ్‌సేల్
ఈ ముద్రకొరకై గమనించండి.
గట్టిదైన వస్తువులు
కామ్‌సేల్స్‌వారి తయారీ
నకిలీ వస్తువులనుండి
జాగరూకత
వహించండి.



COMSALES INDUSTRIES

Criterion CI 2566 TEA

కూడా రెండునెలలు గడువిచ్చి డబ్బు పట్టాలన్నాడు. ఎక్కడ్నించి అంత డబ్బు తేగలడు రాజారావు? మరోనెల గడువడిగాడు రాజా! మొదట ఇదంతా బయటికి రాలేదు. నాకు అంతా ఆమధ్యే తెలిసింది. అదీ నీ పెళ్ళయ్యాకే!

చాలా రహస్యంగా జరిపించాడు వ్యవహారం రాజా.

సంఘంలో మంచివాడుగా ఒకపేరు సంపాదించుకున్నాక ఇలాంటి వ్యవహారం నలుగురికీ తెలిస్తే కష్టం. అందులో అప్పుడు కాబోయే పెళ్ళికొడుకుకూడా!

అందంగా వుంటాడేమో చాలామంది పిల్లనివ్వచూశారు. కానీ ఇతనికి మామూలు వాళ్ళు పనికిరాలేదు. బాగా డబ్బున్నవాళ్ళని వలలో వేసుకోవాలని చూసేవాడు. అలాంటప్పుడీ వ్యవహారం మూలంగా తన పేరు చెడితే ఎలా?

తల్లితో సంప్రదించి తను పూరెళ్ళాడు ఒకనెల ఆఫీసుకి సెలవుపెట్టి. అక్కడికి రావడం...మీ అన్నయ్య కంటపడడం...తర్వాత సంగతి నీకు తెలిసిందే!

పెళ్ళి చేసుకుని ఇక్కడికి రాగానే జాకబ్

ముగింపు...

అప్పు తీర్చేశాడు.

జాకబ్, రాజా మంచి స్నేహితులయి పోయారు.

రేణుక చెప్తున్నదంతా కలలోలాగ వింది పార్వతి.

'ఎన్ని విషయాలు చెప్పావు రేణూ!'

'ఇంకా వుంది' నవ్వింది రేణుక.

పార్వతికి ఏడుపు ముంచుకు వచ్చేస్తోంది. మోకాళ్ళమీద తలవుంచి కన్నీరు పెట్టుకుంది.

రేణుక ఒకచేతిని పార్వతి తలమీద వుంచింది ఓదార్పుగా. ఎవరు తీర్చగలరు కొండంత దుఃఖాన్ని? ఆలోచించింది రేణుక.

'ఇంక వినలేవు పార్వతీ నువ్వు. పోదామా?'

తల అడ్డంగా వూగించింది పార్వతి.

'వద్దు రేణూ! చెప్పేసెయి' కళ్ళు తుడుచుకుని వినడానికి సర్దుకుని కూచుంది పార్వతి.

'ఈమధ్య...అంటే పది, పదిహేను రోజుల క్రితం మళ్ళీ నాలుగువేలు లాగేశాడట ఆఫీసుది. యజమాని కనుక్కుని తొందరలో జమకట్టమన్నాడట. జాకబ్ దగ్గరనుంచి అప్పు తీసి కట్టేశాడుట. ఉద్యోగం వూడింది.

కృష్ణ దగ్గరకు పరిగెత్తాడు రాజా... ఆపద్బాంధవుడుకదా కృష్ణ! రాజాకి వేరే ఉద్యోగం చూపించి పెట్టాడు కాస్మెటిక్స్ కంపెనీలో. ఉద్యోగం లేకపోయినా జాకబ్ దగ్గర రాజాకి గడిచిపోతుంది. కానీ ఉద్యోగం చెయ్యాలనే ఒక తపనవుంది రాజాలో. అదో గొప్ప అతనికి, అదో డిగ్నిటీ. సభ్యసమాజంలో ఉద్యోగస్థుడికి ఉండే గౌరవం ఇంకెవరికీ లేదని అతని ఉద్దేశం. ఇవన్నీ కృష్ణ చెప్పాడు మాకు.

'మీ అన్నయ్య చేసిన సహాయం ఏమిటి రేణూ?'

తదేకంగా రేణుక మొహంలోకి చూస్తూ అంది పార్వతి.

'నువ్వు చాలా అభిమానవతివి పార్వతీ! వినలేవు. అయినా చెప్తాలే. కొత్త కంపెనీ ఓనరు (యజమాని) ఇద్దరు, ముగ్గురిని షేర్‌హోల్డర్స్ (భాగస్వాములు)గా చేరిస్తే గానీ ఉద్యోగం ఇవ్వనన్నాడట. ఇలాంటివాటికంతా కృష్ణ బాగా సహాయం చేస్తాడు. కృష్ణ పదివేలకి, అన్నయ్య పదివేలకి ఆ కంపెనీలో షేర్లు కొన్నారు.'

'బావుంది, రేణూ! బావుంది.'

ఇద్దరూ మౌనంగా కూర్చున్నారు.


'ఇవి సమాంతరేఖలు. మరి కలవ్వు.'

పార్వతి నిశ్శబ్దాన్ని చీలుస్తూ అంది.

'అవును...ఇవి కలవవు. పార్వతీ! రాజాది ఒకలాటి ప్రకృతి. అతని భార్య కూడా కృష్ణ భార్యలాటి సొసైటీ లేడీ అయితే సుఖపడుతుంది. నీలాంటి సంసారపక్షం ఆడది ఏమాత్రం సుఖపడలేదు....జీవితం నాశనమే. ఇంకేం లేదు. పెద్దలు కలుగజేసుకుని సరి చూసి చేసే సంసారం కాదు నీది. అయినా నాగమ్మ అదోరకం మనిషి కదూ! అతన్ని చిన్నప్పటినుంచి కంటిలో పాపలాగ పెంచింది కాబోలు ఒకరి కొకరు చూడకుండా ఉండలేరనుకుంటా వాళ్ళు.'

'అవును రేణూ! చిత్రంగా వుంటుంది వారి అనుబంధం. కొడుకు పాడయిపోతున్నాడన్న బెంగేం లేదు ఆవిడకి.'

'పాడయిపోతున్నట్లు ఆవిడ అనుకుంటే కదా!'



'నిజమే. అతని ఇష్టానికి వ్యతిరేకంగా ఏదీ ఇప్పటిదాకా జరిపించలేదట. అందుకే అంత ప్రయోజకుడయ్యాడట.'

'ఎవరు చెప్పారీ మాట?'

'ఆవిడే... అతని చిన్నతనపు సంగతులన్నీ చెప్పారొకరోజు. వింటావా?'

'ఊ...చెప్పు. వింటాను...'

చెప్పబోయింది పార్వతి.

'ఆగు ... పార్వతీ. కాసేపు అలా తిరిగి కాఫీ తాగి వద్దాం. గంట మూడయింది... పద.'

ఇద్దరూ లేచి దగ్గరగానేవున్న హోటల్‌కి వెళ్ళారు. ఒక మూల కుర్చీలలో కూర్చుని సమోసాలు, కాఫీ తెప్పించుకున్నారు. వాళ్ళు కూర్చున్న ప్రదేశంనుంచి దూరంగా మెరైన్ డ్రైవ్ బాగా కనిపిస్తోంది. తెల్లగా సముద్రం, అలలు విసురుగా వచ్చి గోడలకి తాకి వెనక్కి మళ్ళుతున్నాయి. అర్ధచంద్రాకారంలో వున్న సేడల వరస. ఆ వొంపుని క్వీన్స్ నెక్లెస్ (రాణిగారి కంఠహారం) అంటారట. బొంబాయి చాలా అందమైన పట్టణం.

ఆలోచిస్తోంది పార్వతి. ఇంత జరిగాక తను ఇంకా జీవించే వుంది. ఎంత సున్నిత హృదయమో తనది!

ఇప్పుడు ఇన్ని విన్నతర్వాత మొద్దుబారి పోయింది కాబోలు. ఆలోచనలు...ఆలోచనలు ...అంతులేని ఆలోచనలు.

'ఊ...ఊ...కానీ...ఆలోచనలతో పనులు జరగవు.' అంది రేణుక. నవ్వింది పార్వతి. తనింకా ఎలా నవ్వగలుగుతోందో ? ఆశ్చర్యం !

* * *

హేంగింగ్ గార్డెన్స్‌లో ఒక చిన్న పొద రింట కూర్చున్నారు రేణుక, పార్వతీ.

'.....వర్ని' అంధలో ఒక చిన్న వెళ్లేటూరు. రాజారావు తండ్రి చిన్నప్పటి నుండి తాగుడికి బానిస. చిల్లర దొంగ తనాలు కూడా చేసేవాడట. నాగమ్మ ఆయన మేనత్తకూతురే; కలిసిన సంబంధాలు... కలుపుకున్నారు. పెళ్ళయ్యాక మారుతా డనుకుంటే ఏమీ మారలేదు. ఇద్దరు పిల్లలు సంవత్సరం తేడాతో పుట్టేశారు. నాగమ్మ కూతురు కావేరికి చిన్నతనంలోనే పెళ్ళి చేసేశారు. మరో సంవత్సరానికి కావేరి భర్తృహీన అయింది. రాజారావు తండ్రి చేష్టలు చిన్నప్పటినుండీ చూస్తూ, వచ్చాడు. బాధ్యతలు లేకుండా హాయిగా తిరిగే తండ్రిని చూస్తే రాజారావుకు అసహ్యం... తల్లిమీద ప్రేమ ... ఒక్కసారే కలిగాయి. నాగమ్మకి కూడా భర్తమీద అసహ్యం...

అఖండమైన తెలివితేటలుగల రాజాపై ఆవిడకు అంతులేని ప్రేమ. చదువులో చర చర పైకొచ్చేసాడు రాజా. ఇతను ఏదో క్లాసులో వుండగా తండ్రి ఆవూరి కరణం గారి కోడలిని మభ్యపెట్టి నగలన్నీ తీసుకుని పరారయ్యాడు. పత్తాలేదు మరి.

నాగమ్మ పిల్లలిద్దరినీ తీసుకుని తమ్ముడు రంగనాధం ఇంటికి చేరింది. ఈవిడకి రెండెకరాల పొలం వుంది. ఆడబ్బు, పొలం సిస్తులు వగైరా తమ్ముడి అజమాయిషీలో వుండి.

కొన్నాళ్ళకి మద్రాసు చేరారు ఎవరో దూరపు బంధువులెవరో ఆదుకున్నారు.

బి. ఫార్మసీలో చేరి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు రాజా. అప్పటికే కొన్ని కొన్ని తండ్రి పోలికలు పుణికి పుచ్చు కున్నాడు...అందుకే తెలివిగా బొంబాయిలో వుద్యోగం సంపాదించుకున్నాడు.

ఇక్కడ రాజా జీవితంగురించి ఆక వాళ్ళకేమీ తెలీదు. అందరి దృష్టిలో ఆతను బుద్ధిమంతుడే !

అందుకే రామకృష్ణ పిల్లవాడి నమ్రత విధేయత చూసి ముగ్ధుడయి చెల్లినిచ్చి పెళ్ళి చేశాడు.'

ఈకథంతాపార్వతిచెప్పుకొచ్చింది రేణుకకి.


'అయితే మీ మామగారు పారిపోయారన్న

ఒక్క సారి రాచినంతనే
పేలను ఈపిని పూర్తిగా
రూపుమాపే అద్భుతమైన
ఒక క్రొత్త ఉత్పత్తి

వెనుకటి రోజుల్లో, ఇరకాటంలో పెట్టే పెద్ద సమస్యగా ఉండేవి పేలు. రాత్రింబవళ్లూ వేసుకు తినే ఆ దురదకు హద్దూ పద్దూ ఉండేది కాదు. గోకిన కొద్దీ అది విషమిస్తూ ఉండేది. దువ్వి పేలను ఏరేసినా, మళ్లీ ఇబ్బడి ముబ్బడిగా తయారవుతూ ఉండేవి. ఇంటి చిట్కా వైద్యాల వల్ల ఏంత మాత్రం ప్రయోజనం ఉండేది కాదు. పరిస్థితి విషమించేది.

కాని, ఈ రోజుల్లో పరిస్థితులు మారిపోయాయి. భారతదేశ ప్రజలకు ఊనా అందుబాటులోకి వచ్చింది. ఊనా ఆశ్చర్యకరంగా పేలను నిర్మూలిస్తుంది. ఏ విధమైన దుష్ఫలితాలను గాని శరీర తత్వానికి విరుద్ధమైన పరిణామాలను గాని కలిగించకుండా, నిమిషాల్లో పేలను ఈపిని రూపుమాప గలిగేటట్లుగా కమ్మని వాసనగల ఊనా ప్రత్యేకంగా రూపొందించ బడింది. ఒక్క సారి రాస్తే చాలు, పుట్టలు పుట్టలుగా ఉన్న పేలను అన్నింటినీ పూర్తిగా రూపుమాపే శక్తి గలది ఊనా. గుడ్లను, పేను పిల్లలను అన్నింటినీ. దాని పని పట్టిన తరువాత, దాని ఔషధ చర్య మీ మాడులో నిర్వి రామంగా ఉండే దురదను ఉపశమింప చేయటం ప్రారంభిస్తుంది. మీ జుట్టును మెత్తగా, నిగనిగ లాడేటట్లుగా, సహజ సౌందర్యంతో ఉండేటట్లుగా, చేస్తుంది.

నేడే ఊనా వాడండి.



ఊనా
కమ్మని వాసనగల పేల మందు—
నిమిషాలలో పేలను ఈపిని రూపు మాపుతుంది.

SIMOES/MO/13 TEL

మాట చిన్నప్పుడే. ఇప్పుడు 'మీ అత్తగారు ఏలా చెప్పగలిగింది పార్వతీ!'

'ఆవిడకి ద్వేషం రేణూ! ఒక్కసారి మొదలుపెట్టాక మరి ఆ చెప్పడానికి అంతుండదు. ఏది చెప్పకూడదో ఏది చెప్పాలో తెలీదు ఆవిడకి. ఆ ద్వేషంలో ఏ భార్య భర్తమీద చెప్పకూడని సంగతులన్నీ చెప్పేస్తుంది. చెప్పేశాక చెప్పేశానురా అంటూ కొడుకుదగ్గర ఏడ్చేస్తుంది. అతను ఓదార్చడం ... అంతా తమాషాగా వుంటుంది...రేణూ!'

నిట్టూర్చింది పార్వతి.

'రేణూ! వాకు ఏం చెప్పారో తెలుసా! మామగారు చనిపోయినట్లు చెప్పారు. మా వదిన వుండలేక పెళ్లి పెద్ద సూరయ్యని అడిగింది మరి నాగమ్మ బొట్టుపెట్టుకుందే మని. రాజారావుకి తల్లి అంటే చాలా ప్రేమ అని బొట్టుపోయిన తల్లి మొహం అతను చూడలేడని, ఆధునికభావాలు జీర్ణించు కున్నవాడు కాబట్టి తల్లి నుదుట బొట్టు వుండితీరాలని శాసించాడనీ చెప్పారు సూరయ్యగారు. అన్నయ్య తృప్తిపడ్డాడు గానీ, వదిన గ్రహించేసింది ఇందులో ఏదో తిరకాసుందని నేని సుఖపడలేనని కూడా ఆవిడ ఊహించేసిందని నా అనుమానం.'

'ఎలా గ్రహించిందో! మెలిపతి లాంటిది.'

'ఛ...అలాంటిదేం లేదు రేణూ! అంతే కొన్ని అలా జరుగుతాయి.'

పార్వతికళ్లు ధారాపాతంగా వర్షించసాగాయి.

నిశ్శబ్దంగా వుండిపోయింది రేణుక.

ఏడవనిచ్చింది పార్వతిని. ఏడిస్తే మనసు కుదుట పడుతుంది.

కొంచెంసేపటికి పార్వతి తేరుకుంది.

'పార్వతీ' ఇదే నువ్వు ఆఖరిసారిగా ఏడవడం. అందుకనే ఏడవనిచ్చాను. ఇంక ఏడుపు మానెయ్యాలి...

సంగతులన్నీ తెలిశాయి. నీ జీవితం ఏమిటో, ఎక్కడుందో తెలుసుకున్నావు. కాబట్టి ఇంకపై ఏం చెయ్యాలో ఆలోచించుకోవాలి. ఒకరు సరిదిద్దితే సరిపడే సంసారం కాదు నీది. బుద్ధిచెప్తే, బుద్ధి తెచ్చుకుని సంసారంచేసే నెమ్మదైనవాడు కాడు నీ భర్త. రాజారావుకి నీలాంటి ఆడది కాదు కావలసింది. సంగేతీరకం కావాలి. డబ్బు కోసం ఇంకా నిన్నిక్కడ వుంచాడు. అంటే అతనికి కావలసినప్పుడు మూటలోంచి నీరు తోడినట్లు డబ్బు నీనుంచి రాబట్టాలని అతని వుద్దేశం. ఆ డబ్బు తూడాసిగానీ, ఈ

ముగింపు...

...టికి నిన్ను తన్ని గెంటేసును, ఇప్పట్లో అలాంటి పనేం చెయ్యడు రాజా.

ఇప్పుడు నిన్ను బాధించినట్లు నాకు తెలిస్తే, అన్నయ్యద్వారా కృష్ణద్వారా ఇంక రాజాకెలాంటి సహాయం రానివ్వనని అతనికి తెలుసు. ఉద్యోగానికి ముప్పు రావచ్చు. గొడవలు జరుగుతాయి. అవన్నీ కోరి తెచ్చుకోడం అతనికి ఇష్టం లేదు. అందుకని నీతో ఎక్కువగా తగాదా పడడని అనుకుంటున్నాను.

'కాబట్టి ధైర్యంగా వుండి నీ వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకో!' ఆలోచిస్తోంది పార్వతి. సాయంత్రం అవుతూండడంవల్ల

విప్లవం

విప్లవం అంటే నాకు ఇష్టం
అర్థం మాత్రం తెలీదు
ఇంట్లో తెలియకుండా సెకెండ్ షో
చూడ్డం
నూతిలో ఈత కొట్టడం
చేతికందిన వాణ్ని చితుగ్గా తన్నడం
ఇవన్నీ విప్లవాలనే నా ఉద్దేశం.



నాకొక రాజమహలుంది
కార్లు నౌకర్లు ఉన్నారు హంగులన్నీ
కాలుమీద కాలేసుకుని సోఫాలో
సిగరెట్టు కాలుస్తూ విప్లవం గురించి
గేయం రాస్తున్నావని తెలుస్తే
విప్లవకారులు లేవదీస్తారేమో నా మీద
విప్లవం
అదే నాకొక పెద్ద భయం

—'ఏకాకి'

మనుషులు ఎక్కువగా వున్నారు తోటలో.

'రేణూ! నేను ఇంట్లోనే కూర్చుని వుంటుంటే ఈ ఆలోచనలతో బుర్ర వేడెక్కి పగిలేటట్లు వుంది. ఇప్పుడింక అసలు సవ్యంగా మెలగలేను: కాబట్టి వేరే వ్యాపకం ఏదైనా పెట్టుకుంటే బావుంటుందను కుంటున్నా. ఏమంటావ్?' రేణుక ఉత్సాహంగా 'కరెక్ట్ పార్వతీ! నేను ముందే చెప్పదలుచుకోలేదు. నీ అంతట నువ్వే తెలుసుకున్నావు. సంతోషంగా వుంది. సోషల్ వెల్‌ఫేర్ సెంటర్లో ఏవో ఖాళీలున్నాయట. వీలయితే బాలవిహార్‌లో పని చేద్దువుగాని. పిల్లలతో సరదాగా వుంటుంది. మరో వారంలో ఉద్యోగంలో చేరొచ్చు. కాదంటావా బి. ఎ. పాసయ్యావు కాబట్టి ఎమ్. ఏ. కి ప్రయివేటుగా కట్టొచ్చు.'

'చూద్దాంలే రేణూ చదువు విషయం. ముందు ఉద్యోగం చెయ్యనీ. ఒక్క నెలాళ్ళు చేస్తేగానీ నాకు ధైర్యం రాదు. నీకు తెలీదు రేణూ, నేను చాలా పిరికిదాన్ని. సిటీలో వుంటే ఎంతో బాగా తయారవుతారు ఆడపిల్లలంటారు. కానీ నా విషయం పూర్తిగా వేరు. బి. ఏ. చదివానే కానీ ఎక్కడికీ వెళ్లేదాన్ని కాను. కాలేజీలో చదివానేగానీ ఒక్క ఫంక్షన్‌కి వెళ్లేదాన్ని కాను. అందుకనే నాకు ఎక్కువ మంది స్నేహితులు లేరు. ఎప్పుడూ పుస్తకాలతో కాలక్షేపం చేసేదాన్ని. ఇంట్లోనే బాడ్మింటన్, చదరంగం ఆడుకునేవాళ్ళం. మా వదిన నాకు ఆసరా. వున్న స్నేహితురాలు అప్పటికి మా వదిన ఒక్కతే. ఎంతో సుకుమారంగా లోకజ్ఞానం తెలీకుండా పెరిగాను' బాధగా అంది పార్వతి.

'ఛ...అలా బాధపడకు నెళ్ళెందుకు? ఒక్కరోజు... ఉద్యోగంలో చేరేశావంటే అదే వస్తుంది ధైర్యం. లోకజ్ఞానం ఏమిటి? అన్నీ తెలుస్తాయి! నేర్చుకుంటే అంతా తెలుస్తుంది పార్వతీ...నీ అండ నేనున్నాను ఆపైన భగవంతుడున్నాడు.'

'అంతే...అంతే'

'పద పోదాం, రేపు అప్లికేషన్ ఫారం... ఆ వుద్యోగానికి కావలసిన కాయితాలన్నీ తెస్తాను, రేపు పదింటికి మీ ఇంటికి వస్తా రెడీగా వుండు...సరేనా?'

తలవూపింది పార్వతి. ఆమె మనసులో ఆశ అనే జ్యోతిని వెలిగించింది రేణుక. వెలిగి తీరుతుంది ఆ దీపం ఉజ్వలంగా!

(ఇంకా ఉంది)



HTA-VT-8433



'ఇన్నాళ్ళకు మా కష్టాలూ, సరోజ కష్టాలూ గట్టెక్కాయి' అన్నారు కామాక్షమ్మగారు కొద్దిగా చలించే కంఠంతో కొడుకు రవికి పులుసు వడ్డిస్తూ.

ఏదో ఆలోచిస్తూ తింటున్న రవి ఉలిక్కిపడి తలెత్తి చూశాడు విచిత్రంగా ఏమీ అర్థంకాక.

రవి ఏదో అడిగేలోపలే రఘు నవ్వుతూ 'అదేలే అన్నయ్యా అమ్మ ఛాదస్తం. సరోజకు సంబంధం నిశ్చయమైంది. అప్పటి నుండీ రేపే పెళ్ళి అన్నట్టు హడావుడి పడుతున్నారు వీళ్ళు. నీకు ఉత్తరం నిన్ననే రాశారు కాని నీవు హఠాత్తుగా వూడిపడ్డావు ఏమీ రాయకుండా;' అన్నాడు గబగబా.

పెద్దగా నవ్వేశాడు రవి. 'అదన్న మాట సంగతి! నే ఉదయం వచ్చినా సాయంత్రం దాకా - దాచిపెట్టుకున్నారేం? ఎక్కడిదీ సంబంధం? ఏవరామనిషి? లాయరా? డాక్టరా? నాకసలు తెలియనీయ లేదే'...

ఉత్సాహంగా అడుగున్న రవిని నవ్వుతూ మందలించారు కామాక్షమ్మగారు 'ఒక్కొక్కటి అడగరా బాబూ· నీ కాలేజీలో అడిగినట్టడుగుతావేం ఒక్కసారిగా? మొదలైతే భోజనం కానీ చెప్తాను—మనవూరి సంబంధమేలే...వెంకట్రావుగారని గోగారం వూరాయన తెలుసుకదూ, ఆయన రెండవ అబ్బాయిలే.'

రవి తెలీదన్నట్టు మొహం పెట్టాడు.

'వీర వెంకట్రావు ...బక్కగా, వంగిపోయి, రమణా రెడ్డికంటే పీక్కుపోయిన మొహం...ఆయనేలే అన్నయ్యా!'

'ఊరికే వాగకు రఘూ పెద్దవాళ్ళనట్లాగే అంటారా? నీవు నేర్చుకున్న దింతేనా?' కామాక్షమ్మగారు కోపగించుకున్నారు.

'ఆ రెండవ కొడుకంటే ధర్మారావా?' ఏదో గుర్తుకొచ్చి అడిగాడు రవి ఇదేమీ పట్టించుకోనట్టు.

'కాదు ధర్మారావు పెద్దకొడుకులే. ఇతడు భీమారావు.'

'భీమారావంటే సన్నగావుండి పొట్టి చొక్కాలు వేసుకుంటాడు మెడిసిన్ ఫైనల్ చదువుతున్నాడు...అతడేనా?'

అవునన్నట్టు తలవూపారు కామాక్షమ్మగారు.

రవి దూకుడుగా అడిగాడు 'అయితే అమ్మా! అతడు నాకంటే రెండేళ్ళు పెద్ద కదూ? ఇంకా మెడిసిన్ చదువుతున్నాడు. ఆ వీర వెంకట్రావు సంగతి మీకు తెలీదా? ఇంతకంటే గొప్ప సంబంధం తగల్లేదా మీకెక్కడా'—

'ఆ విషయాలతో మనకేంపని బాబూ? కుర్రవాడు బుద్ధిమంతుడు, చదువుకున్నవాడు...అది చాలదా మనకు? సరోజ సంతోషంగా సంసారం చేసుకోగలిగితే అంతకంటే ఎక్కువ ఏం కోరుకుంటాం మనం? ఇక ఆ అబ్బాయి తలితండ్రులు ఎట్లావున్నా అబ్బాయి సరిగ్గావుంటే అన్నీ సర్దుకు పోగలదు. నీకుమాత్రం తెలీదా ఎన్ని సంబంధాలు వెతికింతర్వాత ఇది కుదిరిందో? ఏదో మన అదృష్టం బావుండి ఇది కుదిరింది. మనం చూడాల్సింది అబ్బాయి గుణగణాలూ, చదువూ కాని

అతని పుట్టుపూర్వోత్తరాలూ, ఆస్తి పాస్తులుకాదు. వాళ్ళది కూడా పెద్ద కుటుంబం. నలుగురితో సర్దుకు పోయే నేర్పు సరోజ కుండాలికాని, కలివిడిగా హాయిగా వుండగలదు. ఈ సంబంధానికేం లోటని నీవట్లా మాట్లాడుతున్నావు?'

'వాళ్ళది పెద్దదంటే పెద్దకుటుంబమేం? వో సిటీబస్సుకు సరిపోయే జనాభా కదూ,' అల్లరిగా అన్నాడు రవి! మళ్ళీ చటుక్కున ఏదో స్ఫురించి సూటిగా అడిగాడు 'కట్నమెంత ?'

కామాక్షమ్మగారి మొహంలో కొద్దిగా బాధ స్ఫురించింది. నిట్టూరుస్తూ అన్నారు 'అదే కొద్దిగా ఎక్కువనిపిస్తూంది. కాని ఏం చేస్తాం? ఈ రోజుల్లో అంతా ఆకాశమెక్కి కూర్చుంటున్నారు. అసలు పిల్ల నచ్చటం, సంబంధం కుదరడమే గగనమై పోతున్నప్పుడు కట్నం విషయంలో మడి కట్టుక్కూర్చుంటే ఎట్లా ? పైగా మనకు సరోజ ఒక్కతే ఆడపిల్ల. మీనాన్నగారిపేరూ, ఇల్లూ చూసి ఎవరేనా ఎక్కువ అడుగుతారు'...

అసహనంగా అడిగాడు రవి 'అసలెంతో చెప్పక ఏదేదో...'

'పాతికవేలు, తెలుసా?' కఠినంగా అన్నాడు రఘు.

ఉలిక్కిపడి అపనమ్మకంగా తల్లివేపూ, రఘువేపూ చూసి 'వోహో!' అని ఏదో అనబోయి, ప్రయత్నాన్ని మానుకుని మెల్లిగా తనగదికి వెళ్ళిపోయాడు రవి, బయట సోఫాలో కూర్చున్న పరంధామయ్యగారిని కూడా గమనించకుండా.

శివ, శివా ! శారదాచట్టం పవిత్ర భారతభూమిలో అమలుకు వచ్చి పదేళ్ళు దాటిందే ! వ్యత్యాసం ఏమిటంటే చట్టం అమలులోకి రాకముందు బహిరంగంగా పీటలమీద కూర్చున్నప్పుడే లెక్క చూసుకు తీసుకునేవారు. ఇప్పుడు సభ్యత అడ్డువచ్చి మొదలే కట్నంలాగి ఆతర్వాత శుభకార్యాన్ని (పెళ్ళి) జరిపిస్తున్నారు. ఆవిధంగా చూస్తే చట్టం లేకముందే నయమనిపిస్తూంది.

వరకట్నం మన సాంఘిక వ్యవస్థకు ఒకవిధంగా మంచిదే పాశ్చాత్య వ్యవస్థలో కనిపించే యువతీయువకుల వివాహానికి ముందు అవాంఛనీయమైన సంబంధాలను చాదాపు పూర్తిగా అరికట్టే శక్తి వరకట్నానికి వుంది. అయినా వరకట్నం పేరుమీద వశువుల బేరం సాగించడం కన్నెల భవిష్యత్తుతో చెలగాటమాడటం. కూతురు పెళ్ళికి పాతికవేలిచ్చి కొడుకు పెళ్ళికి అంతకు రెట్టింపు రాబట్టుకునే ఆలోచననెవ్వరూ సమర్థించలేరు. ఈ విషయాలతో పోలిస్తే వరకట్నాచారంలేని పాశ్చాత్య సాంఘిక వ్యవస్థలోని దుష్ఫలితాలు అతి స్వల్పం అనిపిస్తాయి.

గదిలో ఏదో పత్రిక తిరగేస్తూ ఆలోచిస్తూ కూర్చున్నాడు రవి. రవి ఉద్యోగం చేస్తుంది ఢిల్లీ ఇంజనీరింగు కాలేజీలో లెక్చరరుగా. ఇరవై అయిదేళ్ళుకూడా నిండని రవి తిరిగినన్ని వూళ్ళూ, చూసిన ప్రదేశాలు మూడు పాతికలు నిండిన వాళ్ళు కూడా చూసి వుండరు. ప్రస్తుతం రవి వరంగల్లు కాలేజీలో ఉద్యోగానికి ఇంటర్వ్యూకు వచ్చాడు. ఢిల్లీకి వెళ్ళి ఏడాదిపైనే అయినా హైద్రాబాదులోని వాళ్ళింటికి రావడం ఇదే మొదటిసారి. అందుకే పదిరోజుల శెలవు తీసుకుని మరీ వచ్చాడు.

పరంధామయ్యగారు హైద్రాబాదులో పేరుమోసిన లాయరు. ఎంతో నిక్కచ్చి మనిషి. గంభీరంగా వున్నా అందరితో కలివిడిగా మాట్లాడుతారు. తొందరపాటు మనిషి, వోర్పు తక్కువ. కొడుకులను మాత్రం దూరంగా వుంచుతారు. అదే క్రమశిక్షణ అంటారు. ఈమధ్య ప్రాక్టీసు బాగా పుంజుకుని వో రెండేళ్ళకిందే కొత్త కారు కొన్నారు. ఆయన పెద్దబ్బాయి రవి, తర్వాత కూతురు సరోజ, ఆతర్వాత రఘు.

అందరు తండ్రుల్లాగే పరంధామయ్యగారికి కూతురు వివాహం వో పెద్ద సమస్య అయి కూర్చుంది. అందం, చదువు అన్నీ వున్నా సరోజలో వున్న ఘోరమైన లోపం—చామనఛాయ. ఆకర్షణీయమైన కళ్ళూ, సన్నగా పొడూగ్గా వుండే ఆ లావణ్యమయికి కన్నెచెర తొలగడానికి చామనఛాయ ఎవరూ అనుకోనంత పెద్ద ప్రతిబంధకంగా తయారైంది.

ఇప్పటి యువకుల దృక్పథం ఎంతో విచిత్రమైంది. ఉన్నత శిఖరాలనందుకోవాలనే ఆశయం ఎంత వాంఛనీయమైనదైనా, తమ తమ యోగ్యత, శక్తిసామర్థ్యాలనుబట్టే ముందుపోకగలరు ఎవరేనా. కాని ఇప్పటి తరంవారి ఆలోచనల్లో ఇవేవీ కన్పించవు. స్వప్నజగత్తులోనే విహరిస్తారు. గొంతెమ్మ కోరికలతో కడుపు నింపుకుంటారు.

ప్రతి యువకుడూ తనకు సోఫియా లోరెన్ అంత అందమైన భార్యా, ఫోర్డులా ధనికుడైన మామగారు కావాలంటాడు; కాని అంత యోగ్యమైన కన్నెకు తను తగునా కాదా అని ఆలోచించడు. తాను కాకిలా వున్నా దొండ పండులాంటి యువతి కోసం అర్రులు చాస్తాడు. చదువుకున్న అమ్మాయిని కోరుకుంటాడే కాని తనకు లొంగి వుండాలంటాడు. సంగీత నాట్య విశారద కావాలంటాడేకాని పెళ్ళి తర్వాత అన్నీ మరిచి పోవాలంటాడు. ధనికురాలైనా సరే తనకు విధేయురాలై వుండి సేవలు చేయాలంటాడు. సర్వాంగ సుందరి కోసం కలలు కంటాడే కాని ఆ లేమను ఇతరులు కానీ, ఇతరులను ఆ కొమ్మ కానీ కన్నెత్తి చూడ్డాన్ని సహించలేడు.

పరంధామయ్యగారు రెండేళ్ళను బట్టీ కూతురు కోసం సంబంధాలు వెదుకుతున్నాడు. హైందవ సాంప్రదాయాలను తు. చ. తప్పకుండా పాటించే మనిషి వారు. మన సాంప్రదాయాలన్నుబట్టి మొదలు అమ్మాయి తండ్రి కాబోయే వరుని తండ్రితో మాట్లాడాలి. అంటే కట్నం ఇంతని ఖచిత్వంగా బేరం చేసుకోవాలి. ఆ తర్వాత అబ్బాయ్. తదితరులు అమ్మాయి తండ్రి ఇంటపైనపడి నానా హంగామా చేసి పోతారు. సరోజ విషయంలో ఇది చాలా సార్లు జరిగింది.

వీరవెంకట్రావు ఏదో పనిమీద పరంధామయ్యగారిని కలుసుకుని నెమ్మదిగా అసలు విషయం చెప్పి సరోజను కూడా చూచి, కట్నం విషయం తేల్చుకుని వెళ్ళాడు. ముప్పైవేలు అడిగాడు కానీ మధ్యవర్తుల మొహమాటంమీద పరంధామయ్యగారిపై దయతల్చి పాతిక కొప్పుకుని కొడుకును తెచ్చి చూపించి తల వూపించాడు 'కొద్దిగా నలుపైతేనేం? మహాలక్ష్మి నలుపుకాదూ?' అనుకున్నాడేమో!

వీరవెంకట్రావు పెద్దగా వున్నవాడేం కాదు. రెండెకరాల పొలం, తరాలనాటి ఇలూ అతని స్థిరాస్తులైతే, తొమ్మిది మంది కొడుకులూ, ఏడుగురు కూతుళ్ళూ అతని చరాస్తులు. ధర్మారావు, భీమారావు... అని మొదటి ఐదుగురు పుత్రరత్నాలకు

పేర్లు పెట్టి ఇంకా పుట్టుకొస్తారేట రామా లక్ష్మణ, లక్ష్మ మ్మరావు, అని మిగిలిన నలుగురికీ పేర్లు పెట్టాడు. కాని పూలతోపాటే ముళ్ళు కూడా పుట్టుకొస్తాయి. పాపం! ఏడుగురు కూతుళ్ళనుకూడా కన్నది ఆయన ధర్మపత్ని. ప్రతి అబ్బాయి తండ్రిలాగే వీర వెంకట్రావుదికూడా అమోఘమైన బుర్ర. బేరం సరిగ్గా చేసుకుంటే కొడుక్కి ఇరవై వేలు రాల్తాయని ఆయన ఆశ. ఒక్కో కూతురికి ఐదువేలచొప్పున గడిపేస్తే—అమ్మో! ఎంతలాభం! ఎంతలాభం! వయసు వచ్చిన ముగ్గురు పెద్దకూతుళ్లకూ ఏదో పెళ్ళైందని పించాడు. ఆ తర్వాత బి. ఏ. చదివిన పెద్దకొడుకును బేరం పెట్టాడు. ఆ వచ్చిన పదివేలూ పట్టుకుని రెండవ కొడుకును మెడిసిన్‌లో చేర్పించి నాకొడుకు ఖరీదు ముప్ఫైవేలు అని చెప్పుకోసాగాడు. దాంతో కాబోయే కన్యాదాతలు హడలుకుని ఆయన గడపకూడా తొక్కలేదు. దాంతో ఆయనే యాత్ర మొదలుపెట్టి పరంధామయ్యగారిని పట్టుకోగలిగాడు.

రవికివన్నీ తెలిసి మతిపోయింది. తండ్రితో ఏమీ అనలేదు. ఇన్నాళ్లకు కుదిరిన సంబంధం వదులుకుంటారా? పైగా తండ్రి దగ్గర ఏమాత్రం చొరవ లేదు. అందుకనే తల్లిదగ్గరచేరి మెల్లిగా అడిగాడు, ఇంటర్వ్యూనుండి వచ్చింతర్వాత.

'అమ్మా, ఇప్పుడీ పాతికవేలూ, పెళ్లి ఖర్చులూ ఎక్కడినుంచి తేగలం. అయినా ఇంతకట్నం మనదగ్గర ఎవ్వరూ ఇచ్చుకోరే? రేపు బాబాయి తన కూతుళ్లకు ఇవ్వగలడా ఇంతేసి కట్నాలు?'

'ఏం బాబూ? అలా అడుగుతావు? ఏదోవిధంగా సర్దుకోగలంలే, అయినా మనకు లోటేమిటి? ఏడాది తిరక్కుండా మనకు ఇంతకు రెండురెట్లు కట్నం రాదేమిటి? ఆతరవాత రఘుకు...'

'అది కాదమ్మా వాళ్ళది అంత పెద్ద కుటుంబంకదా, నీ ముద్దులకూతురు అందరితో సద్దుకు పోగలదా?'

'సర్దుకుపోక ఏం చేస్తుందీ? అయినా ఆడపిల్ల కామాత్రం లేక పోతే...'

'సరేలే, ఏమైనా అంటే ఎదో చదువు కొస్తావు....సరేకాని మొన్న నే ఇంటర్వ్యూకు వరంగల్లుకు పోయినప్పుడు రంగారావు మామయ్య వచ్చాట్టగా, ఏమన్నాడేంటి?'

నిన్న-నేడు-రేపు

దెబ్బతిన్నట్టు ఉలిక్కిపడ్డారు కామాక్షమ్మగారు. 'ఏం రఘు చెప్పాడా నీకు? ఏముంది అనేందుకు ఆయన కూతురును నీకు చేసుకోవాలిట. ఏం చూసి చేసుకుంటాం? ఆయన కింటినిండా గంపెడు పిల్లలు, ఆస్తిపాస్తులు సున్నా, ఏదో కాస్త తెల్లగావుండి, చదూకోగానే సరా? చిన్నప్పటినుండి అనుకున్న సంబంధమని ఒకటే గోల. ఏవరనుకుంటే మాకేం? మాకు వద్దని ఖచ్చితంగా చెప్పాను. ఇంతలేసి కట్నాలుపోసి మనపిల్ల పెళ్లిచేసి, ఈ ముష్టి సంబంధం చేసుకోవడానికేం మనం పిచ్చాళ్లమనుకున్నాడేమో మరి. అయినా మనమింత కట్నమిస్తున్న సంగతి తెలిసీ ఏ మొహం పెట్టుకుని మనింటికొచ్చాడో!'

రవి భృకుటి ముడివేసి కొద్ది చిరాకుతో, కోపంగా అన్నాడు, 'ఏంటమ్మా, అతకేం తక్కువైందని నీవు అంత గట్టిగా చెప్పి పంపించి వేశావు? చెల్లాయికేదో ఆ గొప్ప మనిషి మొహాన కుమ్మరిస్తే మనంకూడా ఇక పశువుల బేరం మొదలుపెడదామా? మన ఖర్మ కొద్దీ ఇవ్వగలిగినా లేకపోయినా రక్తంతోబాటు కూడపెట్టిన డబ్బంతా వాళ్లకు పోయవలిసివస్తే మనం రేపు ఇంకొకళ్ళ రక్తం తాగాలా? మనకు ఒక్కతే ఆడపిల్ల గనక సరిపోయింది, నలుగురు ఆడపిల్లలున్న మామయ్య ఎట్లా భరించగలడు? ఆయనకేం మగపిల్లలు లేరు కదా, అతకు ఇచ్చిన కట్నం మళ్లీ రాబట్టుకోవడానికి?' యుక్తియుతంగా చెప్పుకొచ్చాడు రవి.

కొడుకు మాటలకు నిర్ఘాంతపోయారు కామాక్షమ్మగారు. 'నీవా అతనే చేసుకోవాలని వ్రతం పట్టావా? పీటలమీద పెళ్లిళ్లే చెడిపోతున్న ఈరోజుల్లో, ఏదో చిన్నప్పుడనుకుంటే చేసుకోవాలని ఎక్కడుంది? నీకా రంగారావుమీదా, అతమ్మమీదా అంత జాలి ఎందుకు? మనమింత కట్నమిస్తున్నామని ఎవరేనా జాలిపడుతున్నారా ఏం? రేపు కొడుకులకింతకు సదిరెట్లు వస్తుంది అంటున్నారంతా. నాకేం తెలీదు. మీ నాన్నగారి పడుగు.'

రవి బలహీనంగా నవ్వుకుని వెళ్ళిపోయాడు. ఆతర్వాత కొద్దిరోజులకే వరంగల్లులో జాయినయ్యాడు.

రవి చెల్లెలి పెళ్ళి బ్రహ్మాండంగా అంతా వోహో! అనేట్టుగా జరిగింది. ఆ నాలుగు రోజులూ డబ్బు మంచినీళ్ళక్రింద ప్రవహించినా పరంధామయ్యగారు ఏం లెక్కచేసినట్టు కనిపించలేదు. రవి ఇంజనీరింగు హృదయం బాధగా మూల్గినా పెళ్ళి సందట్లో ఎవరికీ వినిపించలేదు.

ఏటొచ్చీ వియ్యాలవారు (దయ్యాలవారు అని రఘు అల్లరిగా అనేవాడు) చేసిన హంగామా, అలకలు, టెక్కులతో ఎక్కడా విరామంలేకుండా చాకిరి చేసుకోవలిసి వచ్చింది. బస్సుల్లో తిరగడానికి గతిలేని దయ్యాలవారందరూ టాక్సీలు, కార్లలో తప్ప కాలు పెట్టలేకపోవటం; కూటికి కూడా గతిలేని పెద్దమనుష్యులందరూ మిఠాయీల రకాలు ఎక్కువగా లేవనీ, లడ్లూలు గోళీకాయలంత వున్నాయని వంకలు పెట్టడం, రవికీ, రఘుకూ విచిత్రంగా తోచింది. వీలయినంతవరకూ దోచుకుపోదామనే దయ్యాలవారి మనస్తత్వం వాళ్ల ప్రతి కదలికలో కనిపించేది. ప్రతిపెళ్లిలోనూ వుంటాయి ఈ తద్దినాలు అని రవి తెలుసుకున్నా వీటిని ఆమోదించలేకపోయాడు. తండ్రితో గట్టిగా చెప్పలేడు, చెప్పినా తండ్రి దాన్ని తోసివేసి ఆకోపంతో రఘును నలుగురి ఎదటా తిట్టడం బాధనిపించింది.

చివరి దెబ్బగా అలకపాన్పుమీద అల్లుడు స్కూటరు కోరుకున్నాడు. ఈ విధంగా వీరవెంకట్రావు తన కొడుకు ఖరీదు ముప్పైవేలు, ఆడబిడ్డల కట్నాలతో కలుపుకుని పూర్తిగా రాబట్టుకున్నాడు. ఆ పీక్కుపోయిన మొహంలో ప్రపంచాన్ని గెలిచినంత ధీమా ఏదో నిర్వాణం పొందినంత ఆనందం అందరికీ కనిపించాయి.

వియ్యంకునిపైన దయతలిచి వీర వెంకట్రావు తన కొడుకు మిగతా చదువు మామగారి ఇంట్లోనే వుండి పూర్తి చేసుకోవడానికి అంగీకరించాడు.

* * *

కొద్దిరోజుల తర్వాత పరంధామయ్యగారు రవిని కదిలించారు. 'పెళ్ళిలో చూశావు కదా చీఫ్ ఇంజనీరు శర్మగారి అమ్మాయి స్వర్ణలతను—శర్మగారు ఒకటే తొందరపడుతున్నారు. ఓసారి వాళ్ళింటికెళ్లి చూసి వద్దాం, కావాలంటే.'

సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో



మీ కోసము...అపూర్వమైన సౌందర్యము. రోజంతా
తాజాదనము... రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో
సింథాల్ లో ప్రపంచములో కెల్ల ఎంతో బాగుగా పనిచేసే
క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫేన్) ఉంది.

జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా
తాజాగా ఉంచగలదు.



సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Interpub/GS/20 Tel.

నిన్న-నేడు-రేపు

తని నిర్లిప్తంగా అడిగాడు 'కట్నమెంత కావాలి?'

'నలభై వేలిస్తా' మన్నాడు — ఆ విష యాలు నే మాట్లాడుకుంటాగాని నీకు నచ్చిందా లేదా చెప్పు.'

ఆడపిల్లంటే ఇప్పటికీ బొమ్మలాగే కనిపిస్తోంది మనవాళ్ళకు. ఆడపిల్ల నచ్చాలికాని ఆడపిల్ల అభిప్రాయంతో పని లేదు. తనను చూసి, పరీక్షించి, చచ్చు ప్రశ్నలువేసి, ఇకిలిస్తూ కాఫీతాగి 'నచ్చింది నాకీ అమ్మాయి' అన్న మొదటివాడిని చేసుకోవాలి. ఆ మహాపురుషునికి కన్యతో పాటు కట్నమూ దండిగా సమర్పించుకోవాలి. ఏంతపెద్ద చదువు చదివినవాడైతే అంత ఎక్కువ కట్నమిచ్చుకోవాలి. ఈ పరి స్థితుల్లో మనం విద్యవల్ల సంస్కారం వస్తుందనే అభిప్రాయానికి స్వస్తి చెప్పాలి.

రవి తీవ్రంగా ఆలోచించాడు. స్వర్ణలత నిజంగా బంగారు తీగలా వుంటుంది. పొడు గాటి జడతో, సన్నగా, ఆకర్షణీయమైన మొహమూ, నిండైన విగ్రహం—కట్నానికి కూడా ఏం లోటులేదు. చెల్లాయి పెళ్ళికని అమ్మేసిన కొత్తకారు జ్ఞాపకం వచ్చింది రవికి అప్రయత్నంగా. మళ్ళీ కారు కొనుక్కో వచ్చు. చెల్లాయి పెళ్ళికి ఇంట్లో తాతగారి వెండి చెంబుతోసహా వెండి పాత్రలన్నీ ఖాళీ అయ్యాయి. అమ్మ మెడలో నగలు తప్ప మిగతావన్నీ చెడగొట్టి చెల్లాయికి చేయించి తద్వారా వెంకట్రావుకు సమర్పించు కున్నారు. కాని...


చిన్నప్పటినుండీ తననే అమాయకంగా ఆరాధించే లత; అందానికీ, తెలివికీ ఎవ రికీ తీసిపోని దెమ్మ; ఆటల్లో తనెంత ఏడి పించినా, అల్లరిపెట్టినా తన జట్టే వుండే దేల; ఆత్మ సౌందర్యం తప్ప ఇంకేం ఇచ్చుకోలేదు. రక్తం పంచిచ్చిన తండ్రి, ఏలోటూ రాకుండా శిక్షణ ఇచ్చిన పూజ్యులు తన ఔన్నత్యానికి కారణభూతులు, అయినా పరిస్థితుల ప్రాబల్యంవల్ల తప్పటడుగు వేసి ఒకళ్ళ దాహం తీరిస్తే, వీటన్నిటికీ బహు మతిగా తాను ధన స్వాతంత్ర్యంవున్న ఒకే ఒక్క కారణంవల్ల వారిని ధిక్కరించి తన కిష్టమైన అమ్మాయిని పెళ్ళాడాలా? ఇప్పుడు ఆయనతో వాదులాడి ఒప్పించడం తన శక్తికి మించిన పని. అవును — మనం కట్నం ఇచ్చినప్పుడు తీసుకోమని మడి కట్టుకుని ఎట్లా కూర్చుంటాం? కాని రెండు తప్పులు ఎప్పుడూ ఒక ఒప్పు కావు.

తండ్రి తన రక్తమే కొడుకు శరీరంలో ప్రవహిస్తుందనీ, అది వేడిగా ఉందనే విష యాన్ని విస్మరిస్తాడో, లేక కొడుకులో తన ప్రతిబింబాన్ని చూసి వెరుస్తాడో తార్కికుని వూహకు కూడా అందదు. నిజానికి మనందరిలో తెలివైనవాడు దగ్గి ఒక్కడే. మనం వెళ్ళినప్పుడెల్లా మనకొల తలు మళ్ళీ తీసుకుంటారు. మిగిలినవాళ్ళంతా మన పాతకొలతలు పట్టుకొనివుంటారు; పైగా మనం వాటికి సరిపోవాలంటారు. పరంధామయ్యగారు కూడా అంతే. తన కొడుకులు ఎదిగి వ్యక్తిత్వాన్ని పెంపొం దించుకున్నారనే విషయాన్ని ఏమాత్రం తెలుసుకోలేక పోయారు.

* * *

ఆ తర్వాత కొద్దినెల్లకే రవి పెళ్ళైంది. సలానారోజు పెళ్ళి అనీ, వరంగల్లులో జరుగునని అందరికీ శుభలేఖలు వెళ్ళాయి. పెళ్ళికూతురు పేరు జ్యోతిర్లత.

గాయాలా!
వెంటనే, వేయండి
బర్నాల్
చల్లని, చమ్మని మందు



చల్లని చమ్మని బర్నాల్ కాల్పులు, కోతలు, పగుళ్ళకు, కురుపులకు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా నయంచేసి, సూక్ష్మ క్రిములను బలవంతంగా నిర్మూలిస్తుంది. బర్నాల్ మంట పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది...దెబ్బతగిలిన చర్మాన్ని సరిచేయటంలో ప్రకృతికి తోడ్పడుతుంది.

బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అసంఖ్యాక గృహాలలో విశ్వసనీయమైన నివారిణి.

బూట్స్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

దేవుడు చేసిన తప్పు లేక ధైర్యే సాహసే లక్ష్మి

ఢిల్లీలాహోరిగేటుకయితే ముప్ఫయివేలు, కొత్వాలి కయితే 25 నుంచి 30 వేలు, సర్దార్ బజారుకు 20 నుంచి 25 వేలు, సబ్జిమండికయితే 15 నుంచి 20 వేలు. కరోల్‌భాగ్‌కయితే 10 నుంచి 15వేలు...

ఏమిటిదంతా! వాటీజాల్ట్రిస్.
వేలంపాటా కొంప దీసి!
ఆ పాటకో స్థాయి పై సిటీ!
ఇది వారకస్థాయి పేట.

* * *

ఏ వుద్యోగానికయినా కొన్నిచోట్లు దేవుడిచ్చిన వరాల్లాటి వుంటాయి. ఆ దేముడే మరి కాస్త చల్లగా చూస్తే ఆ ప్రాంతాలు కల్పవృక్షాలనూ, కామధేను పులనూ దాలిదన్నే అంతటి గొప్పవవుతుంటాయి.

* * *

ఢిల్లీ పోలీసు శాఖలో కొన్ని చోట్లు అదృష్టం చేసుకున్నాయి. ఆ స్టేషనులో వుద్యోగాల కోసం పై అధికారులకు ముడుపులు చెల్లించే పద్ధతిలో ఆ ముడుపులు తమ తమ పరపతులు పెంచుకుని, రుసుముల స్థాయిలు చేరాయి. ఏ ఇనస్పెక్టరయినా పై ప్రదేశాలకు బదలాయింపు కోసం అంతంత డబ్బు యివ్వడానికి సర్వసిద్ధుడే.

ఇలాటి పరపతికి కేవలం స్టేషనులేగాక, కొన్ని బీటులకు కూడా వుంది. ఈ బీటులను ఆయా స్టేషను హవుస్ ఆఫీసర్లు (S.H.O.) అమ్ముతుంటారు. ఒక పోలీసు స్టేషనునుంచి మరో.... కావాల్సిన, వచ్చిన స్టేషనుకు ట్రాన్సుఫరు కావాల్సిన సబ్ ఇనస్పెక్టరు రెండునుంచీ మూడువేలు ఆ అధికారులకు యివ్వాలి. అదే హెడ్ కానిస్టేబుల్‌అయితే వో వెయ్యి చాలు. పాత ఢిల్లీలోని కొన్ని బీటులు ముట్టుకుంటే డబ్బు రాలుస్తాయి. ఆ ప్రాంతంలో బీటు సంపాదించిన కానిస్టేబుల్స్ అంతా చేరి, తమకా మహదవకాశం కలిగించిన ఆఫీసరుకు వో నాలుగువేలు భక్తితో సమర్పించి, అంతేగాక నెలకు తమ ఆదాయంలోంచి వెయ్యి రూపాయలు నికరంగా యివ్వగలమని సవినయంగా మనవి చేసుకున్నారట.

పవిత్రభారత దేశానికే వన్నె తెచ్చే ఢిల్లీ నగరంలోని పోలీసుశాఖలో యీ రకం చెడు వుందని చెప్తే, లేదు లేదని బల్లగుద్ది చెప్పడానికిగాని, లేక మామూలుగా చెప్పడానికిగాని, ఏ అధికారికి సాహసం చాలటం లేదట. లైసెన్సులేని అమ్మకాలు, దొంగ సారా అమ్మకాలు— యీ రెండూ పోలీసులకు దేవుడిచ్చిన నిధులు. వీటిని ఎంత వోపిగ్గా దులిపితే అంత లాభం. వీటి నుపయోగించుకుంటూ పెరిగిపోతున్న ఆ శాఖను చూసి, చూసి విసుగెత్తిన ఒక అధికారి ఆ శాఖలు రెండూ కార్పొరేషనుకు ఒకటి, సెంట్రల్ ఎక్సయిజుకు ఒకటి వప్పగిస్తే బాగుణ్ణని కూడా అనుకున్నారట. కొన్నాళ్ళు ఆ శాఖలవారు కూడా బాగుపడుగాక అని ఆయన వుద్దేశ్యంకాక పోయుంచవచ్చు.

కాస్తోకూస్తో అప్పుడప్పుడు డబ్బు పిదిల్చె పోలీసు శాఖల్లో మరికొన్ని కూడా వున్నాయి. మాటి మాటికి అవస్థల్లేకుండా పోలీసులు ఏ పనికయితే ఎంత పుచ్చుకోవాలో నిర్ణయించుకుని జాబితాలు అట్టే పెట్టుకున్నారు. ఇంటివారికి, ఇరుగుపొరుగువారికి మధ్య పోట్లాట సరిచేస్తే వీరు రెండు అర్ధాలు అడ్డె పుచ్చుకుంటారట. తను ఫీజు క్రింద. ఒకకే సాధారణ హత్య మాఫు చేయడానికి 5 నుంచి 10 వేల వరకూ అయితే చాలు. ఎటొచ్చీ కాస్త పేరున్న వారు యిరుక్కుంటే ఎంత డబ్బిచ్చినా ఎక్కువ కానే కాదు.

ఈముక్క పరాచికానికన్నది కాదు.
విషయాలలో పరాచికాలు మనకేల!

కొన్నేళ్ళక్రితం వో హత్యకేసుఐదు లక్షలు తిని పత్తాలేకుండా పోయిందట. ఈ డబ్బు చాలా పెద్దలకు కూడా చేరిందట. తత్ఫలితంగా హత్య తనపేరును ఆత్మహత్యగా మార్చుకుని, పోలీసు రికార్డులో స్థిరపడిందట. మరొక హత్య 75 వేలకే లొంగిపోయి, చప్పున చల్లారి పోయిందట.


రోడ్డు పక్కన అమ్మకాలవారివద్ద చిల్లర వ్యాపారుల వద్ద ఢిల్లీలోని కొన్ని టాణాలు ఒక్కొ వారానికే 10 వేలు పోగుచేస్తున్నాయట. నేల మీద చిన్న అట్ట పరచి అమ్ముకునేవానివద్ద రోజుకు పావలా కొంచెం పెద్ద అట్ట పరచిన వానివద్ద అర్ధ, సిగిరెటు కొట్టయితే రూపాయి, మరీ పెద్ద కొట్టయితే 5 రూపాయలనుంచి 10 రూపాయల వరకూ .. ఇవి పోలీసువారి ఉదారమైన రేట్లు. సంపకాలన్నీ పోను మంచి ప్రదేశంలో వున్న స్టేషను హవుస్ ఆఫీసరుకు నికరంగా నెలకు 15 వేలు మిగులుతుందట. వో మాదిరి ప్రదేశం ఆఫీసరుకు కనీసం అయిదువేల రూపాలయు అయినా మిగులుతుందట.

స్టేషను హవుస్ ఆఫీసరు జీతం నెలకు రూ. 325 రూపాయలు. అయితేనేం!! ఆయనింట్లో రేడియోగ్రాం వుంటుంది. నేల నిండా తివాచీలు ఉంటాయి. చక్కని గృహ అలంకరణ వస్తువు లుంటాయి. టెలివిషను కొందరిళ్ళలో ఉంటుంది. కాని ఏ స్టేషన హవుస్ ఆఫీసరూ ధనవంతుడు కాడు. ఆయన పేర ఒక్క పైసా కూడా ఉండదు. ఆయన భార్య భాగ్యవతి. చాలామంది ఆఫీసర్లకే గాక వారి దగ్గర చుట్టాలుకుగూడా సొంతిళ్ళు వుంటాయి. కేవలం అద్దెలవల్లే ఒక్కొక్క ఆఫీసరు నెలకు ఇన్స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు జీతంకన్నా (రు. 2500) ఎక్కువ సంపాదిస్తుంటారు. కాస్త (?) జీతం తెచ్చుకునే ఒక్కొక్క సబ్ ఇన్స్పెక్టరు ఢిల్లీలోని పెద్ద పెద్ద హోటళ్లలో తన స్నేహితులకు అడపా, తడపా, ఘనంగా విందులు చేస్తుంటాడు.

కానీ ఏ ఆఫీస్సరూ యీ ధనాన్ని నేరుగా ఆయా వ్యక్తినుంచి తీసుకోరు. అలా తీసుకుంటే ఆ డబ్బు షాకిస్తుందని వారికి భయమే గాక, నమ్మకం కూడాను.

ఈ రకం ధనం వర్షించే జాబితాలో వేశ్యా గృహాలను కూడా చేర్చాలి. ఈ గృహాలు నడిపే వారు చాలా పెద్ద మనుష్యులు. వీరికి నగరంలో అరచేతి దళసరిన పలుకుబడి వుంటుంది. కియ నాయకులతో కూడా సంబంధాలుం కొన్ని చోట్ల రాజకీయ నాయకులకే వంత లుంటాయి. ఈ విషయం తెలిసి మనలు కొనివారు ఫలితాన్ని అనుభవిస్తారు. ఒక అమ్మాయిల వ్యాపార గృహాన్ని చుట్టుముట్టి తన పథకానికి తెలివి తేటలకు, వో పోలీసు అధికారి ఆనందపడి, ఆశ్చర్య

(56వ పేజీ చూడండి)



ప్రశ్నలని 'ప్రశ్నావళి', ఆంధ్ర పత్రిక వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1 కి పంపాలి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL



బంగారు మాత్ర

సిద్ధ, ఆయుర్వేదములో బ్రహ్మాండమైన తయారు. ఇవి గోల్పోయిన శక్తి, ధాతు బలహీనత, వీందు బలహీనత, నరముల బలహీనతను పోగొట్టి మీకు కుటుంబసుఖం,జీవితసుఖం ఇచ్చేదానికి ఈ మాత్రకు ఏది సమం లేదు. చాలమంది నుండి బహుమతులు పొంది వున్నది. మీరు నేడే వాడండి. 100 మాత్రలు రు. 37-50. 50 మాత్రలు రు. 20/- పోస్టేజి రు. 3/- ముందుగా డబ్బు పంపవలెను. 50 మాత్రలకు తక్కువ పంపబడవు.

KARTHIKEYA VAIDYASALAI
PALANI P.O.
Madurai Dt. (Tamil Nadu)

వారఫలం

11-6-1971 శుక్రవారం మొదలు
17-6-1971 గురువారం వరకు

మేషం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది పుణ్యకార్యాలు చేస్తారు.

వృషభం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు బంధు మిత్రులను కల్సుకొంటారు.

మిథునం: కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. అధికారులు వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం: సమయానికిఏదోఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది వారం మధ్యలో ఉద్యోగంలో కార్యబారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— అధిక వ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

సింహం: వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. దైవ కార్యాలు నెరవేరతాయి.

కన్య: వృత్తిలో ఆదాయం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. సాటివారిలో మాట పట్టింపులు తగవు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

వృశ్చికం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు:—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

మకరం. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి నూతన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

కుంభం: మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఉద్యోగంలో చికాకులు కలుగుతాయి. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు:— అధిక వ్యయం జరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు.


మీనం: వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

—మహేష్

కాళి మార్క్ మిమ్మల్ని ప్రతిక్షణం ఉల్లాసంగా ఉంచుతుంది!

కాళి కోలా
ట్రయో ఆరెంజ్
బవంటో
డ్రైజింజర్ ఏల్




కాళి ఏరేటెడ్ వాటర్ వర్క్స్
విరుదునగర్ మరియు బ్రాంచీలు



కొత్త సీరియల్ ప్రారంభం

ఈ దారి ఎక్కడికి?



మహీధర రామమోహనరావు

“అగ్రహారం. దిగేవారు ఎవరో దిగండి”—కండక్టరు కేక విని జానకి ఉలికిపడింది. వెనక చక్రాల్ని ఈడ్చుకుంటూ బస్సు ఒక్కవూపులో నిలబడింది.

“వేగం దిగాలి” అన్నాడు కండక్టరు,

ఈమారు అతని కంఠంలో ధార్ష్ట్యం వినబడింది. బండి కుదుపుకు తూలిపోతూనే జానకి లేచి నిలబడింది.

“పైన బెడ్డింగు వుంది, దింపు’ అంటూ పురమాయించి, కొడుకు వెంటరాగా బస్సు దిగింది.

అప్పటికప్పుడే కండక్టరు పైకెక్కాడు. “ఇదేనా చూసుకోండి.” అంటూనే సమాధానంకోసం కూడా ఆగకుండా “అందుకోరా”— అని క్రిందనున్న క్షురవానికి అందించేడు. తాను దిగి వచ్చేశాడు.

‘మాదే’ నన్నమాట రవీంద్ర నోట వుండగనే ‘అది మీదే’నని భరోసా ఇచ్చేడు.

బస్సు కదిలిపోయింది.

‘యూరింటికి ఎల్తారండి!—అని అడుగుతున్నాడు, బెడ్డింగు అందుకొని కింద పెట్టిన కుర్రాడు.

తాను దిగవలసినచోటు అదేనా అన్నట్లు జానకి దిక్కులు చూస్తూంది. గోదావరి వంతెన దాటి, బస్సు వస్తూంటే, రోడ్డు ప్రక్కనున్న ఒకటో, రెండో చెట్లూ, మురుగుకోడుమీద వంతెనా లాంటివి ఆ మసక వెలుతురులో ఏవేవో పూర్వపు జ్ఞాపకాల్ని కెర్లించినట్లు తోచింది. కాని, ఇక్కడ అటువంటిది ఏమీ కనబడ్డంలేదు. ఈ దీపాలన్నీ వెలుగుతూంటే ఆ ప్రదేశం అంతా పట్టపగలులా వుంచి చూడాను!

'ఏమిటలా చూస్తున్నావు?' అన్నాడు, రవీంద్ర.

'నేను ఎరిగినట్టేమీ కాదిది'— అంది జానకి.

ఆమె ఆ రూపంలో ఆ రోడ్డును ఎరగదు. ఈవేళప్పటికి ఆ ప్రాంతమంతా నిర్జనంగా వుండేది. ఏ దుకాణం, ఓ దీపం వుండేదికాదు. అల్లాంటిది బస్సువాడు కల కలలాడుతూ మంచి సందడిగా వున్న బజారులో, కాఫీహోటలు ఎదురుగా, ఇదే అగ్రహారం అని దింపిపోయేడు. కాఫీహోటళ్ళు, సోడా దుకాణాలు, సైకిలు షాపులు, పళ్ళ షాపులు, బట్టలషాపులు, సెలూన్లు, చిల్లర కొట్లు నియాన్‌లైట్ల వెలుతురులో మెరిసి పోతున్నాయి. రోడ్డంతా పట్టపగలులా వుంది. జనం గుంపులు, గుంపులుగా వున్నారు. ఆమెకు దిగ్భ్రమగా వుంది.

'మనం దిగవలసింది ఇక్కడేనా? పొరపాటున బస్సువాడు మరోచోట దింపలేదు గద.' అంది ఇంగ్లీషులో.

'కనుక్కుంటూ వుండు' అని రవీంద్ర కాఫీ హోటలు గుమ్మంలో, కిళ్ళీషాపుముందు నిలబడివున్నవారి వేపు వెళ్ళేడు. వారూ అతనిరాకకోసం ఎదురు చూస్తున్నట్లు తమ సంభాషణ ఆపేరు. బస్సురావడం, పోవడం వారి ఏకాగ్రతకు భంగం కలిగించలేదు గాని, ఒక స్త్రీ కంఠంలో ఇంగ్లీషు వినబడి వారు తిరగబడి చూశారు.

'అగ్రహారం ఇదేనాండి' అన్నాడు రవీంద్ర వారి దగ్గరగా అడుగువేసి.

ఆ పాటి ప్రశ్న నన్నడిగితే చెప్పనా అన్నట్లు కూలికుర్రాడు, ఎదురు ప్రశ్న వేశాడు.

'యారింటి కెళ్ళాలండి?'

'సత్యానందం గారింటికి'—అంది జానకి.

'పావలా ఇవ్వండి, నడండి' అంటూ హేండు బెడ్డింగు భుజాని కెత్తుకున్నాడు.

రవీంద్ర పలకరించిన ఆయన జానకి సమాధానం విని ఒకఅడుగు ఇవతలికి వేశాడు

'అగ్రహారం ఇదేనమ్మా'—అంటూ కూలి కుర్రాడికి ఎక్కడికి వెళ్ళాలో చెప్పేడు 'సోమన్నా! తెలుసట్రా. ప్రెసిడెంటుగారు! గుడివీధిలో కొత్తగా కట్టినమేడ'

అంతలో మళ్ళీ—'రిక్షాలో వెళ్ళండి. చీకటి, ఇబ్బంది పడలారేమో' అని సలహా ఇచ్చేడు.

'సత్యానందంగారి ఇల్లు నేను ఎరక్క పోడమేటండి' అంటూ జానకికి రిక్షాలో వెళ్ళడం అనవసర శ్రమ అని చెప్పేడు, సోమన్న.

'రాజవీధిలోకి మళ్ళీ పది అడుగులువేస్తే గుడివీధండి. రిక్షా ఎక్కిదిగినంత సేపు పట్టదండి.'

అంతదగ్గరలో వున్నదని చెప్పినందుకు ఆ కూలి నిరుకుచేసుకోడం అవసరం అనిపించి—'పావలా ఇప్పించండి' అన్నాడు.

ఆ గ్రామస్థుణ్ణి జానకి గుర్తుపట్టింది. ధైర్యం కలిగింది. తనను బస్సువాడు దింపింది, అగ్రహారంలోనే.

ఆయనమాత్రం జానకిని గుర్తు పట్టలేదు—'ఇల్లు దగ్గరేనమ్మా!'—అని ఆమెకు ధైర్యంచెప్పి, ఎరగనివాళ్ళని చేసి, హెచ్చు కూలి అడుగుతున్నందుకు సోమన్నని కోప్పడ్డాడు.

'ఎక్కడికిరా పావలా? గుడివీధిలోకా? ఇక్కడినుంచా? పావలా? మీ బాబుల్నాడు ఎరుగుదుర్రా? వెర్రివేషాలేస్తున్నావు! అణాకన్న ఎక్కువ ఇవ్వకండి. నేర్పి పెట్టడం.'

మామూలు అలవాటు కొద్దీ అనేసేడేగాని అణాకాసులు మారకంలో లేవనిగుర్తు వచ్చి సర్దుకొన్నాడు.

'కొత్తవాళ్ళని బురిడీ కొట్టించకూడదు పదిపైసలు ఇస్తారు. తీసుకెళ్ళు.'

సోమన్నకి కోపం వచ్చింది.

'మా బాబుల్నాడు ఈ బస్సులు వున్నయ్యేటండి' అన్నాడు.

ఆయన నవ్వేడు.

'లేవురా. ఇప్పుడున్నాయి గనకనే ఆ పది పైసలూ వస్తున్నాయి. వెళ్ళు తీసుకెళ్ళు.' అని ఆయన మిత్రబృందంవేపు అడుగు వేసేడు.

సోమన్న వెనక రాజవీధిలోకి మళ్ళుతున్న జానకికి వెనకనుంచి వారంతా తనను గురించే మాట్లాడుకోడం వినిపిస్తూంది.

'ఎవరామెట!'

'సత్యానందం ఇంటికిట. ఎవరో భద్రమ్మగారి బంధువులై వుంటారు.'—అంటున్నాడు, తమకు ధైర్యంచెప్పిన ఆయన.

'ఎక్కడో చూసిన మొహంలా వుంది'—అంటున్నాడు మరొకడు.

*　　　*　　　*

'ఆయన వెంకటనరసయ్యగారు, కాదూ?' అంది, జానకి తన అభిప్రాయాన్ని పరీక్షించుకొంటున్నట్లు.

సోమన్న ఇంకా కోపంలోంచి తేరుకోలేదు.

'ఆ. ఆరే. ఎరువులూ, సిమెంటూ బ్లాకులో అమ్మి పది పన్నెండెకరాలు కొన్నారు. డబ్బు మూలుగుతోంది.'

'అలాగా.' అంది జానకి.

'బాబుల్నాడు ఎరుగుదురా అంట. బాబులు! పణసదార కిలో మూడు రూపాయలూ, నాల్రూపాయలూ ఎవరి బాబుల్నాడు అమ్మేరంట. కానీ ఇస్తే బెల్లం పచ్చెడు ముక్క ఇచ్చేవోరంటుంది మా అమ్మ. ఇప్పుడు అపాటి ముక్క పావు కిలో అని అర్ధరూపాయి వూడగొడుతున్నాడు. బియ్యం కిలో రూపాయి పావలా ఎవరి బాబులు ఎరుగుదురో...కూలాడి దగ్గిరికొచ్చే తలికి పావలా కూలి బాబుల్నాడు వేదని గేపకం.'

'అల్లాగే పావలా ఇస్తానులే'—అని జానకి వానికి తృప్తి కలిగించింది...

నడుస్తున్న వీధి నిర్మానుష్యంగా వుంది. తలుపులు తెరచే వున్నాయి, ఇళ్ళకి. సావిళ్ళలోంచి రేడియోలో తెలుగు వార్తలు వెంటాడుతూన్నాయి. కాని, ఎక్కడా మనుష్య సంచారం వున్నట్లు లేదు.

'ఏడుగంటల వార్తలు వస్తున్నాయి. ఎక్కడా మనిషిపొడ కనబడదేమిటమ్మా!' అంటూ రవీంద్ర తల్లిని ఆశ్చర్యంగా ప్రశ్నించేడు.

'పల్లెటూళ్ళంటే ఏమిటనుకొన్నావు?' అంది, జానకి. అంతలో పల్లెటూరి అల వాట్లు గుర్తొచ్చాయి.

'భోజనాలవేళ, అంతా వంట యిళ్ళల్లో వుండి వుంటారు.'

'అప్పుడేనా భోజనాలు!'

'బొంబాయిలాంటి పట్నాల్లో అలవాట్లు వేరు. ఇక్కడ ఇంతే.'

'అమ్మో!' అన్నాడు రవీంద్ర. నెల్లాళ్ళు వుండాలని వచ్చిన వుత్సాహం బస్సు దిగే సరికే హరించుకు పోయినట్లనిపించింది.

జానకి నవ్వింది.

'ఇంకా వూళ్ళో అడుగేనా పెట్టకుండానే వెళ్ళిపోదామనే వున్నావే.'

తల్లి నవ్వుతూంటే, రవీంద్రా నవ్వేడు.

వారి సంభాషణ వింటున్న సోమన్న—'తమరు బొంబాయినుంచి వొస్తున్నారాండి.' అన్నాడు.

పరిసరాలూ, ఇళ్ళూ గుర్తుచేసుకొంటున్న జానకి ఏమీ సమాధానం ఇవ్వలేదు. ఆ మాటకి.

'ఈ ఇల్లు...'

'డాక్టరుగారిదండి.' అని సోమన్న ఆమె వాక్యం పూర్తిచేశాడు.

'సుందరరావుగారు బాగున్నారా?'

'డాకటరుగారి తండ్రిగారాండి!' అని సోమన్న ప్రశ్న.

'బావున్నారండి. ఆరికేమండి.'

జానకి సుందరరావును డాక్టరుగా విరుగాను. సోమన్న మాట వింటే మరొకరెవరో డాక్టరన్నట్లుంది.

'మరి డాక్టరెవరు?'

'రంగనాయకులు గారండి. మంచి దెయ్యండి.'

'ఎవరు రంగనాయకులా?' అంది జానకి ఆశ్చర్యంగా. 'అంత వాడయాడన్న మాట.' అనుకొంది, అర్థస్వగతంగా.

సోమన్న హుషారుగా చెప్పుకుపోయేడు.

'మీరు బస్సు దిగినకాడికి కూంత అసింటా వుండండి ఆసుపిటలు. మంచి బాబు! కూలోడు, బీదోడు అంటే ఉట్టినే మందిస్తారండి. ఇంజీషన్లూ అవీ మన్ని తెచ్చుకోమంటారండి...' హఠాత్తుగా వానికి తమ డాక్టరుగారిని జానకి ఏకవచనంలో పేర్కొందనీ, అంతవాడు అయ్యాడా అన్నదనీ జ్ఞాపకం వచ్చింది.

'తమరిది ఈ యూరేనాటండి.'

అనాలోచితంగా జానకి అనేసింది.

'ఆ. ఎప్పుడో, బతికున్న రోజుల్లో.'

అంతలో ఆమెకే అనుమానం కలిగింది. ఆ వూళ్లో తాను బతికినదీ ఒక బతుకేనా అనిపించింది.

మాట మారుస్తూ 'ఇదే కదూ గుడి వీధి.'— అంది.

'ఔనండి. ఆ కనపడేదేనండి సత్యానందంగారిల్లు.'

తాము ఇంతదూరం వెతుక్కుంటూ వచ్చినవారిల్లు అదే అనేసరికి రవీంద్ర ఉత్సుకత చూపుతూ 'ఏదీ?' అన్నాడు. ఆ చీకట్లో సోమన్న చూపిన ఇల్లేదో అతడికి తెలియలేదు.

'మిద్దెమీద లైట్లున్న ఇల్లండి. అదే. ఆ లైటుస్తంబం అగతలండి.'

* * *

ఇంటి గేటుముందు జానకి చటుక్కున నిలబడింది. తాను ఎరిగిన ఇల్లు కాదది. అప్పుడు—ఇల్లు వీధిమీదికే వుండేది. పూర్వ

ఈదారి ఎక్కడికి?

కాలపు మండువా పెంకుటిల్లు, పెద్ద ఎత్తు అరుగులూ అదీ. ఇప్పుడు— ఆ వెనకటి చిన్నెలేలేవు. దానిని పూర్తిగా తీసేసి కొంత ముందు జాగా వదిలి లోపలగా కట్టేరు. చుట్టూ ప్రహరీ. ఇంటికీ ప్రహారీకీ మధ్య నల్లని పోగులు కనబడుతున్నాయి. పూల మొక్కలు కాబోలు, మేడ మీదా, దిగువ గదుల్లోనూ ట్యూబ్‌లైట్లు వెలుగుతున్నాయి. హాలులో రేడియో పలుకుతూంది.

'పూరు, ఇల్లూ మాత్రమేనా, మనుష్యులుకూడా మారిపోయారా?'—అనుకొంది.

'మెట్లు, జాగ్రత్తగా రా నాన్నా'— అంటూ నెమ్మదిగా గేటు తెరిచింది.

సావడిలోని లైటు వెలుతురుపడి, గేటు నుంచి ఇంటివరకూ తిన్నని సిమెంటుదారి, దానికి అటూ ఇటూ బంతిమొక్కల వరసలూ కనిపిస్తున్నాయి.

వెనక వస్తున్న కూలి కుర్రాడికి, 'గేటు వేసి ర'మ్మని హెచ్చరిక చెప్తూ జానకి ముందు కదుగువేసింది.

గేటుతీసిన చప్పుడు హాలులోకి వినబడి వుంటుంది· మాట వినిపించింది.

'అంతగట్టిగా ఎందుకే రాధీ; రేడియో? తగ్గించు. వీధిలైటు వెయి మీనా, ఎవరో వస్తున్నట్లున్నారు.'

'భద్రక్కే' అంది జానకి నెమ్మదిగా, కొడుకుతో.

ఆమె అభిప్రాయాన్ని ధృవపరుస్తూ భద్ర గుమ్మంలోకి వచ్చింది. వరాండాలో లైటు రెండుమూడు మార్లు మిటకరించి, తెల్లగా వెలిగింది.

ఆ వెలుతురులో కొత్తవారెవరో బెడ్డింగు పట్టించుకొని వస్తూండడం గమనించి భద్ర వసారాలోకి అడుగుపెడుతూ ఆహ్వానించింది.

'రాండమ్మా! రాండి.'

ఆ ఆహ్వానమే ఆమె తనను గుర్తుపట్టలేదని చెప్తూంది.

ఆమె మెట్లుకూడా దిగి తమముందుకే వచ్చింది. అయినా గుర్తుపట్టలేదు.

జానకి మనస్సులో కొంటెతనం పొటమరించింది. కొంచెంసేపు ఆట పట్టించాలి!

* * *

'ఇల్లా ఇసకపూడి వెడుతూ బస్సుదిగేం చీకటి పడిపోయింది, ఈరాత్రికి...'

జానకి తమరాకకో కథ కల్పించింది· ఆ కథను భద్ర నిజమనే నమ్మింది. జానకిని ఆమె గుర్తించలేదు. ఆమె కంఠస్వరమ్మూ గుర్తు తెలియలేదు. చాల ఆప్యాయంగా ఇంట్లోకి ఆహ్వానించింది.

'మంచిపని చేసేరు, చీకట్లో పుంతని పడిపోవాలి. రాళ్ళూ, ముళ్ళేకాదు. పురుగూ పుట్రా తిరుగుతూంటుంది. అమావాస్య ముందుకూడాను...'

ఏకటాకీని జానకి తమ యింటికి రావడం ఎంతమంచి నిర్ణయమో గుక్క తిప్పుకోకుండా చెప్పి, చివర మళ్ళీ అంది!

'పూరుగాని అడవికాదు. మంచి పని చేశారు...రా, బాబూ!' అంటూ ఆమె వెనకనే వున్న రవీంద్రను సాదరంగా పలకరించింది. అతడు నమస్కరిస్తూంటే నవ్వుతూ ఆశీర్వదించింది.

'మీ అబ్బాయా? బాగుంది రాండి.' అంటూ వారితోపాటు తానూ వసారాలోకి వచ్చింది. బెడ్డింగు లోపలికి తీసుకెళ్ళమని సోమన్నకు ఆదేశించింది.

'మీనా, బెడ్డింగు బల్లమీద పెట్టించు తల్లీ!'

అష్టావధానం చేసినట్లు అందరితో మాట్లాడుతూ భద్ర గృహిణి ధర్మం నిర్వర్తిస్తూంటే జానకి నవ్వు ఆపుకుంటూ ఆమె వెనకనే లోపలికి వచ్చింది.


బెడ్డింగు బల్లమీద, చెప్పినచోట పెట్టేసి కూలి కుర్రాడువచ్చి చెయ్యి చాపేడు. జానకి వానిచేతిలో పావలా పడేసింది. వాడు తన సంతృప్తిని నమస్కారరూపంతో వెల్లడించేడు—'దండాలండి'

తర్వాత భద్రవేపు తిరిగి, తాను లేకపోతే ఆ అతిథులు రోడు మీద చాల కష్టపడేవారన్నట్లు వర్ణించేడు.

'సత్యానందంగోరి ఇల్లు ఎరుగుదువా అంటున్నారండి. నోరయ్య! ఆరిల్లు తెలీకపోడమేంటుండి? ఈవూరు వోలు మొత్తం మీద ఆరిని ఎరగనోళ్ళెవరండి? రాండి, తీసుకెళ్తానన్నా. ఎంకట నరసయ్యగోరు నేను సరిగా తీసుకెళ్లలేననేమో రిక్షా చేసుకు ఎల్లమన్నారండి. నేను తీసుకెళ్లలేననే! సర్లేదు. నాతో రాండి గిగెడతానన్నా' అంటూ వాడు వెడనవ్వు నవ్వేడు.

మీ వస్త్రములను సబ్బుతో ఉతికినంతమాత్రాన చాలదు......





వస్త్రముల స్వచ్ఛమైన తెల్లదనానికి రాబిన్ బ్లూ వాడండి

మీ తెల్లని వస్త్రములను సబ్బుతో ఉతికినంతమాత్రాన చాలదు. కారణం సబ్బుతో ఉతికితే కేవలం మురికిని, మాసె మరకలను, మరకలను మాత్రమే నివారించ గలదు. కాని వస్త్రములు తెల్లగా లేక నిర్జీవంగా వుంటాయి.

మరి దీనిని నివారించటం ఎలా?

చాలా తేలిక. తెల్లని వస్త్రములను ఉతికిన తరువాత ఒక బొక్కెన నీటిలో స్వచ్ఛమైన బ్లూ—రాబిన్ బ్లూ కలిపి ఆ నీటిలో ఝాడించాలి. మరే యితర బ్లూలు యివ్వలేనటువంటి స్వచ్ఛమైన ప్రకాశవంతమైన తెల్లదనాన్ని రాబిన్ బ్లూ మాత్రమే యివ్వగలదు ఓ చిన్న ప్యాకెట్టు రాబిన్ బ్లూ 100 వస్త్రములకు పైగా [illegible]గలదు. ధరకూడా అతి స్వల్పం.

నకిలీలు, నకిలీ ప్యాకెట్లు వుంటాయి, జాగ్రత్తగా గమనించండి.



రాబిన్ బ్లూ

మాత్రమే తెల్లని వస్త్రములకు స్వచ్ఛమైన, ప్రకాశవంతమైన తెల్లదనాన్ని చేకూర్చగలదు.

RCI రెక్కిట్ & కోల్మన్‌వారి తయారీ

'మంచిపని చేసేవు వెళ్ళిరా' అంటూ భద్ర వానిని పంపేసి, మళ్ళీ అతిథుల యోగక్షేమాలు అందుకొంది.

'కాళ్ళు కడుక్కుందురుగాని రాండి. అమ్మా అనూ! ఒక చెంబుతో నీళ్ళా, తుండూ తెచ్చి ఇయ్యి...కొంచెంసేపు విశ్రాంతి తీసుకొనేసరికి వేళ్ళీళ్ళు కాగుతాయి...'

'మీరేమీ శ్రమ పెట్టుకోవద్దు. ఇప్పుడు వంటా వార్పూ అని హూచ్చేకండి. మావద్ద లో బ్బే బిస్కట్లూ వున్నాయి. ఈ రాత్రికి ఆశ్రయం దొరికింది...'

అది పూరేగాని అడవిగాదని భద్ర మరోమారు జ్ఞాపకం చేసింది. వేణ్ణీళ్ళు వద్దంటే వినలేదు. వినిపించుకోలేదు.

'చలి తిరిగింది. ఇంకా నయం మాకేమీ శ్రమలేదు. కుక్కరుమీరు వంటా, హీటరులో నీళ్ళా— ఇదీ శ్రమేనా? మీబోటి వాళ్ళు ఏమిస్తే వస్తారు. రాండి. కాళ్ళు కడుక్కుందురుగాని...'

ఆమె ముందు దారితీసి స్నానాలగది చూపింది—'సబ్బు అదిగో. నీళ్ళు అందులో వున్నాయి. తుండు ఇక్కడ పెడుతున్నా.'

భద్రకు తానెవ్వరో తెలియదు. తెలియకుండానే ఎంతో ఆప్యాయత కనబరుస్తూంది. తనమాటకూడా చొరనివ్వకుండా తికర్యాలు అమరుస్తూంది. ఆమెకు తానెవరో చెప్పకపోవడం ఒకవిధంగా ఆటగా వున్నా కష్టంగానే వుంది. అయితే సత్యానందాన్ని కూడా కొంతసేపు ఆటపట్టించేవరకూ బయటపడ దలచలేదు.

'అక్కమనన్ను ఆరోగ్యంగానే వుంది.' అనుకొంది. ఆమెను తన ఆప్తబంధువుగా భావించి అక్కడకే వెతుక్కుంటూ వచ్చినందుకు సంతృప్తి కలిగింది.

* * *

జానకి హాలులోకి వచ్చేసరికి రవీంద్ర పిల్లలతో స్నేహం చేసేసేడు. మీనాచేతిలో అతడిచ్చిన బిస్కట్లడబ్బా చూసి మంచిపని చేసేవన్నట్టు తల ఎగరేసింది.

'మీనా చాల మంచి అమ్మాయమ్మా!'

అతని కవ్వింపు అర్థం చేసుకొంది, జానకి.

'అనూరాధ మాత్రం?'

మంచితనానికి పొగడ్త సంపాదించి, చెలెలు తనవంక కవ్విస్తూ చూస్తూంటే పదేళ్ళ అనూరాధకి తానుచేసింది పొరపాటని

ఈదారి ఎక్కడికి?

పిస్తూంది. ఈమారు బెట్టుసరి చెయ్యకుండానే అతడిచ్చిన రెండోడబ్బా పుచ్చుకుంది.

అప్పుడే కాఫీకప్పుతో హాలులోకి వచ్చిన భద్ర పిల్లల చేతుల్లో బహుమానాలుచూసి—'అవెందుకండీ'—అంది.

జానకి చటుక్కున చనువుగా అంది.

'మాకుమాత్రం ఇవెందుకండీ'

భద్ర ఒక్కక్షణం తెల్లబోయి పక్కున నవ్వింది.

'ఊం. తీసుకోండి. చల్లారి పోతుంది. రా నాయనా!'

వారిద్దరూ చెరోకప్పు తీసుకు కూర్చున్నాక—'నీ పేరేమిటయ్యా! అడగే లేదు'—అంది.

'రవీంద్ర'

'మొహమాట పడకు. ఇంకావుంది చల్లారిపోతుందని ఫ్లాస్కులో పోశా. ఎప్పుడెక్కేరో బస్సు. పొద్దురోద్దున ఒళ్ళు హూనం అయిపోతూంది...'

'ఇంక అక్కర్లేదండి' అన్నాడు రవీంద్ర. జానకి చిరునవ్వు నవ్వింది.

'మా పొట్టల వైశాల్యం, ఆకలి పరిమితి గురించి మీకేదో గట్టి అభిప్రాయమే వున్నట్టుంది.'—అంది.

భద్ర నవ్వింది.

'ఇంకానయం...సరే కూర్చుని పిల్లలతో కబుర్లు చెప్తూండండి వస్తా.'

ఆమెతోపాటు తానూ వంటింట్లోకి వెంబడించాలనివున్నా జానకి అతి కష్టంమీద నిగ్రహించుకొంది. వెడితే తాను ఎంతోసేపు రహస్యం కాపాడుకోలేదు.

రవీంద్రకు ఇదంతా ఇరకాటంగానే వుంది. తల్లి ఎంతో ఉత్సాహపడి వచ్చింది ఆ యింటికి. ఎంతో ఆప్తురాలని చెప్పిన ఆయింటి గృహిణి ఆమెను గుర్తుపట్టలేదు. తల్లి అంత మారిపోయిందా ? చిన్నప్పుడు ఎల్లా వుండేదో...

అయితే వాళ్ళు తననుచూసి ఇరవై ఒక్క ఏళ్ళు గడిచేయనీ, తన్ను గుర్తుపట్టడం అనుమానమే అన్నట్టూ చెప్పింది. కనక, ఈ పరిస్థితి కష్టం అనిపించలేదు, పైగా కొంత వినోదంగానే వుంది.

'మవ్వేం చదువుతున్నావు?'—అని జానకి అనూరాధను దగ్గరకు తీసుకొంటూ అడిగింది. ఆ ప్రశ్న తనను అడక్కపోవడం సహించరానిదిగా మీనాకు తోచింది. అక్కగారు సమాధానం ఇవ్వడానికి వ్యవధి ఇవ్వకుండా, ఏమన్నా చెప్పినా వినబడకుండా పెద్దగా 'అయిదోక్లాసు'—అంది.

తాను చెప్పనీయకుండా అర్థం వచ్చినందుకు అనూరాధ నిరసనగా చూసింది. కాని మీనా లెక్కచేయలేదు.

'క్రిందటినెల గాంధీగారి మీద వ్యాసం వ్రాసినందుకు దానికి బొమ్మల పుస్తకం బహుమతి ఇచ్చేరు చూపించనా...'

రవీంద్ర 'తరవాత చూపిద్దువుగానిలే' అన్నా వినిపించుకోకుండా, గంతులేసి చెయ్యి విడిపించుకొని పరుగెత్తింది.

రవీంద్ర నవ్వేడు.

జానకి 'చిన్నతనం వుబలాటం' అంది.

పెద్ద ఆరిందాలాగ అనూరాధ—

'అదెప్పుడగా అంతే ఎవ్వరిమాటా విన బడకుండా అరిచి చెప్తుంది'—అంది.

'నువ్వు? ఏమీమాటే ఆడవు' అన్నాడు రవీంద్ర. అనూరాధ సిగ్గుపడింది.

'మరి మీ అక్కసాధన ఏదీ?' అని జానకి అడిగింది. అంతలో మళ్ళీ నాలిక కరుచుకొంది. ఆ యింటిలో ఎవ్వరినీ ఎరగనట్టు నటిస్తున్నదాయె. మరి సాధన అనే అమ్మాయి, ఆమె అక్కగారు ఆ యింట్లో వున్నదని ఎల్లా తెలునన్న ప్రశ్నరాదూ? వచ్చింది. మొదటయాదాలాపంగా సాధన మేడమీద చదువుకొంటూందనేసినా అనూరాధకు ఆ ప్రశ్నతోచక పోలేదు.

'మీకు మా అక్కయ్య తెలుసునా?'

జానకి ఏంచెప్పాలా అని ఆలోచిస్తూంటే రవీంద్ర గంభీరంగా తల వూపేడు.

అనూరాధ తనవూహ సాగించింది.

'మీరెవరో తెలిసింది.'

రవీంద్ర వాళ్ళ అక్కక్లాస్‌మేట్ అయి వుంటాడు.

'మీరు మాఅక్క కాలేజీలో లెక్చరరా?'

వయస్సునుపట్టి రవీంద్రకూ, వేషధారణనుపట్టి జానకికీ పాత్రలను అనూరాధ నిర్ణయించేసింది. కట్టు, బొట్టు, తలకట్టు, కాలిజోడు, చేతిని గడియారం, పర్సు—ఇన్నీ ఆమె ఉద్యోగాన్ని నిర్ధారణ చేయడంతో సాయపడ్డాయి.

ఔను, కాదు అననక్కర్లేకుండా మీనా

పుస్తకం తీసుకొని తుఫానులా వచ్చేసింది.

రవీంద్ర ఆమెను పక్కనే కూర్చోబెట్టుకొని, బుద్ధిమంతుడల్లే ఆమె చూపిన బొమ్మలూ, చేస్తున్న వ్యాఖ్యలూ వింటున్నాడు.

జానకి అనూరాధని స్కూలు కబుర్లు అడుగుతూంది. ఆ మాటల మధ్యలో మీనా అందుకొనేవరకూ ఆమె అటు ఒక చెవివేసి వున్నదని ఎవ్వరికీ తెలియదు.

హఠాత్తుగా... 'నిన్ననే...' అంది.—అంటూ చెప్పెయ్యనా అన్నట్టు అక్కవంక చూసింది. ఆమెకు అర్థంకాలేదు. కనుబొమలు కుంచించింది—'నిన్న నేమిటి?'—అంది.

'మరేమోనే...' —అంటూ తాను చెప్పబోయేవార్తను గురించి పూరించింది.

రవీంద్ర చిరునవ్వుతో భుజంతట్టేడు, 'నిన్న నేమయింది?'

'రంగమ్మగారు సైన్సు మేస్టారిని చీపురు కట్ట తీసుకొని వీధిలోకి తరుముకొచ్చింది.'—అంటూ కిలకిల నవ్వింది.

ఈపిల్ల వ్రాసుకొస్తున్న రంకుపురాణాలన్నీ ఏకరవు పెడుతుంది కాబోలురా, భగవంతుడా—అని జానకి భయపడింది.

ఆ ఘటనలో పదేళ్ళ అనూరాధకి వినోదభాగంకన్న విచారించ వలసిన అంశం బలంగా కనబడింది. పెదెల్ని కొరుకుడింది.

'ఎందుకానవ్వు? పాపం రంగమ్మగారికి పిచ్చి ఎత్తింది.'

'పాపం.'— అని జానకి సానుభూతి చూపించింది. తనపట్ల తోటల్ని కదిలించలేక పోవడం. అనూరాధ మాటకు జానకి సానుభూతి తెలపడం మీనాకు చిన్నతనం అనిపించింది. వెంటనే కథ మార్చింది.

'ఆవిడ కొడుకు చచ్చిపోయేడు. అందుకు పిచ్చిదై పోయింది.'

'ఔనా?' అంది జానకి.

అనూరాధ తల తిప్పింది.

'పాపం. ఎన్నేళ్ళుంటాయి?'

'మా అన్నయ్యకి స్నేహితుడు, శేఖరం అని.'

సంభాషణ తన తలకు మించి సాగిపోతూంటే మీనాకు దానిమీద అభిరుచి పోయింది. మూరాంతరంకోసం వెతుకుతుంటే వీధిగేటు చప్పుడయింది. మీనాక్షి ఒక్కగంతు వేసింది.

'నాన్నారు, వచ్చేశారు'

ఒక్కపరుగున వచ్చిన కూతుర్ని చటుక్కున ఎగరేసి ఎత్తుకుంటూ సత్యానందం సావట్లో అడుగు పెట్టేడు.

'నాకోసం ఎవరన్నా వచ్చేరా, తల్లీ.' అంటూ బల్లవేపు తిరిగేడు.

జానకి కుర్చీలోంచి లేచింది.

'కూర్చోండి.'— అని ఆమెను వారిస్తూంటే రవీంద్ర ముందుకు వచ్చేడు.

'నమస్కారం.'

సత్యానందం ప్రతి నమస్కారం చేసేడు.

'మీ అమ్మగారా! కూర్చోండి.'

అనూరాధ ఆమెను పరిచయం చేసింది. 'అక్క కాలేజీలో లెక్చరరు. ఆయన అక్క...'

సత్యానందం మాట మధ్యలోనే సంతోషం తెలిపేడు.

'అలాగా. చాలసంతోషం. తమ దర్శనం ఎప్పుడూ చెయ్యలేదు. కూర్చోండి, కూర్చోనాయనా! ఏదీ సొదర కనబడదు. ఎంతసేపయింది తమరు దయచేసి? రోడ్డుమీద ఎవరో చెప్పేరు. ఎవరో ఆడవాళ్ళు బస్సు దిగి మాయిల్లు అడిగేరని...తమరే నన్న మాట. చాల మంచిపని చేశారు.'

—అంటూ కూతుర్ని అడిగేడు.

'అక్కతో చెప్పేవా, మేడం వచ్చేరని?'

అనూరాధ చిన్నబోయింది, తన పొరపాటుకి.

'లేదూ? చెప్పొద్దు తల్లీ!...పోనీ అమ్మతో నన్నా చెప్పేవా?'

జానకి వస్తున్న నవ్వు ఆపుకొంటూ—'అమ్మగారు కనిపించేరండి. కాఫీ అవీ యిచ్చేరు. మీ వారి ఆదరణ మరిచిపోలేము. ఇప్పుడే లోపలికి వెళ్ళేరు'—అంది.

భార్య వారికి కాఫీ అవీ యిచ్చి ఆదరించిందని విన్నాక సత్యానందం వారినే 'ఎవరు? ఎందుకొచ్చేరు?' లాంటి ప్రశ్నలు వేయడం అనవసరం అనుకొన్నాడు. భద్రని అడిగితే తెలుస్తుందనుకొన్నాడు.

'బాగుంది. బాగుంది. కూర్చోండి. సాధనను పంపిస్తాను.'

అతిథుల విషయంలో తన బాధ్యత తీరిందన్నట్టు సంతృప్తితో లోగుమ్మంవేపు కదిలేడు.

ఇంక జానకి పట్టలేకపోయింది. పక్కునే వచ్చేసింది.

'ఏం బావా! మీ యింట్లోవాళ్ళందరికీ అంతమరుపు వొచ్చేసిందా?'



ఇష్ట దేవతాప్రార్థనం




"శిశిర"

1. ఇన్‌కమ్‌టాక్సెగరగొట్టి
ఎస్టేట్సును పెంచునట్టి
తారల దయ నేలువాడ
దండమేడు గిరులవాడ !

2. భూతపతికి త్రైరుకొట్టి
భూప్రదక్షిణపు పోటీ
నెగ్గినావు నీ తెలివికి
నిత్యమంగళము గణేశ !

3. ఇంతపాడు సృష్టి నేల
గాలికిలివని నిలవేసిన
పలుదిక్కులు చూచువాడ
చతురమతివి చతురానన !

4. నిదుర రాక బాధపడే
నిరాగ్యుల కందరికీ



నీ రూపం నిద్రమాత్ర
మనుష్య మహావాణి !

5. అడిగిన మూడడుగులిచ్చు
అమరపతిని కాలరాచు
పాలనీకి నమర్పితంబ
పొట్టివాడ! నమశ్శతం.

6. అచ్చు కడలి తండ్రిలాగ
అతిదాహం విన్ను త్రాగ
అక్క గుణము లొకట కూర్చు
లక్ష్మి! దాసోహమమ్మ.

7. తురకవాళు తరుముచుండ
జ్ఞానవాపి మరికిన నీ
సమయస్ఫూర్తికి జోహారు
సర్వజ్ఞుడవయ్యా సాంబ !

8. సంపూర్తిగ జోస్యమెప్పుడు
సత్యము కాకుండదనుచు



శాపమిచ్చి జ్యోతిష్కుల
రక్షించితి జయభవాని !

9. రాజకీయ తంత్రమొకట
రమణుల స్వాతంత్ర్యమొకట
వీరాటే మునివేళ్లవాడ
దండమయ్య నలవాడ !

10. ధనికుల మేడలను మాని
పూరికొంపలాహుతి గొను
శ్రామిక జన పక్షపాత
అగ్నిదేవ ! నమోనమః

ఈదారి ఎక్కడికి?

ఆ నవ్వుకి నిలబడిపోయిన సత్యానందం ఆ ఆరోపణకి తెల్లబోయేడు.

'ఏమిటలా చూస్తావు ?... గుర్తు రాలేదూ ?.. నేను జానకిని..వీడు రవీంద్ర...'

ఆ పేర్లు ఎక్కడ విన్నానాయన్నట్లు సత్యానందం నోట్లోనే వల్లించుకొన్నాడు.

'జానకి...రవీంద్ర...జానకి...'

జానకి అర్థం చేసుకొంది. తమరు అక్కడికి రాగలరనే ఆలోచనకూడాలేని మనిషికి ఆ పరిచయం కేవలం గంద్రగోళమే. ఇంక నవ్వలేకపోయింది.

'బొంబాయినుంచి వస్తున్నాం...'

బొంబాయినుంచి అనడంతోనే సత్యానందానికి ఆమె గుర్తువచ్చింది. ఆశ్చర్యం-సంతోషంతో ముఖం వెలిగింది. చటుక్కున ముందుకువచ్చి రవీంద్ర భుజంమీద చెయ్యివేసి, కౌగలించుకొన్నాడు.

'నువ్వు రవీంద్రవా ! పెద్దవాడవయ్యావు.'

అతని కళ్లలో నీళ్లు చూసి రవీంద్ర కదిలిపోయేడు.

'తమ రందర్నీ చూడాలనే...'

సత్యానందం కళ్లు తుడుచుకుని 'సోఫాలో కూర్చున్నాడు. రవీంద్రను కూర్చోబెట్టు కొని—'రా, జానకీ' అన్నాడు.

పక్కనే కుర్చీలో కూర్చున్న జానకిని పరీక్షగా చూస్తూ 'ఎంత మారిపోయేవు?' అన్నాడు.

తాను మారినట్లు జానకి ఎరుగును. కాని, అంత సన్నిహితులుకూడా గుర్తుపట్టలేనంతగా మార్పు వున్నదని ఆమెకు ఆ క్షణంవరకు తోచలేదు...

'గుర్తే పట్టలేకపోయాను' అన్నాడు.

'పరవయ్యేళ్లు దాటిపోలేదూ ?—' అంది.

ఆ మార్పు సంవత్సరాలని పట్టివచ్చింది కానేకాదు. ఇద్దరూ ఎరుగుదురు. కాని పైకి ఒక్కరూ చెప్పరు. సత్యానందం చివరకు ఒక కారణం కల్పించుకొన్నాడు.

'ఊహించనిచోట, ఊహించలేని మనిషిని చూస్తే గుర్తుపట్టడం కష్టం.'

జానకికి తన ప్రయత్నం జ్ఞాపకం వచ్చి నవ్వింది.

'మీరెలా వున్నారో చూడాలని...'

'...ఉత్తరమేనా వ్రాయకుండా వచ్చేవు. కానీ...' అన్నాడు. అంతలో భద్రతో

కూడ ఇల్లాగే ఆటాడివుంటుందనిపించింది.

'ఇక్కడ ఇంత శాంతంగా కూర్చున్నావు. భద్రతోకూడా ఇల్లాగే నాటకం ఆడేవా?'

జానకి నవ్వింది. 'సందేహం ఏం వుంది?'

సత్యానందం లేచి నిలబడి, ఆమె రెక్క పట్టుకు బయలుదేర తీసేడు.

'రా. లే...భద్రా! భద్రా!'

పిలుపుమీద పిలుపుగా భర్తమాట విని భద్రచేతిలో పని పక్కకి పెట్టి లేచింది. 'వస్తున్నా'—అంటూ సమాధానం ఇస్తూ వంటింటి గుమ్మంలోకి వచ్చింది.

కొత్తగా తమ యింటికి వచ్చిన ఆమెను తన భర్త రెక్క పట్టుకు తీసుకు వస్తున్నాడు. ఆమె నవ్వుతూంది. వాళ్ళ వెనకాల ఆమె కొడుకూ, తమ పిల్లలూ తెల్ల ముఖాలు వేసుకు వస్తున్నారు. ఆ వూరేగింపు చూసి భద్ర తెల్లబోయింది.

సత్యానందం ఆమెను తీసుకు వచ్చి తన యెదట నిలవబెట్టేడు.

'ఈమెగారెవరో గుర్తుపట్టేవా? జానకి ... మన జానకి ... ఇదిగో ఇతడు రవీంద్ర...కొడుకు...'

ఆమెనోట అప్రయత్నంగానే ఆ పేరు మెరిగింది...'జానకి...'

గబగబ వచ్చి రెండు భుజాలూ పట్టుకొని కుదిలించేసింది. కళ్ళనీళ్ళు పెట్టుకుంది. కౌగలించుకొంది. 'ఎంత నాటకమాడేవే!' అని కోప్పడింది.

వాళ్ళిద్దరి ఉద్వేగాలూ, సంతోషాలూ చూస్తూంటే సత్యానందానికి కంఠం నిండి వచ్చింది. చటుక్కున వెనక్కి తిరిగేడు.

'మనం పైకిపోదాం రాండోయ్! వాళ్ళని మాట్లాడుకోనీండి.'

పిల్లల్ని వెంటబెట్టుకొని సత్యానందం మేడమీదకు వెళ్ళిపోయేడు.

'గుర్తుపట్టనట్టూ, విరగనట్టూ అంత పేపూ ఎల్లా వుండగలిగేవంటా.'

అదే ప్రశ్నను భద్ర అనేక దృక్కోణాల నుంచి వేస్తుంది. ఆ మాట వచ్చినప్పుడల్లా జానకి నవ్వుతూంటుంది.

'ముఖం ఏక్కడో చూసినట్టనిపించక పోలేదు. కాని, గుర్తురాలేదు. గుర్తు అనిపించినా నువ్వని ఎల్లా అనుకుంటాం. మహాతల్లివి ఉత్తరాలే వ్రాయడం మానేసేవు. వస్తావని ఎల్లా అనుకుంటాను. ఎంత మారిపోయేవు?'

జానకి మారిపోయిం దనిపించినప్పుడల్లా ఆ మార్పుకు కారణభూతుడైన విశ్వం ఇద్దరి మనస్సుల్లో మెదులుతున్నాడు. కాని, ఇద్దరూ కూడ అతని పేరు పైకి చెప్పలేకుండా వున్నారు.

ఇరవై రెండేళ్ళక్రితం సరిగ్గా ఈ రోజుల్లోనే భద్ర జానకిని పెళ్ళికూతుర్ని చేసి పంపింది. రెండేళ్ళ తర్వాత అతనిని పోలీసులు పట్టుకొని కాల్చేశారన్నారు. కాదు కనిపించడంలేదన్నారు. భర్తతో రాష్ట్రం దాటి వెళ్ళిన జానకి మరి తిరిగి రాలేదు. బొంబాయిలో వుందన్నారు. 'ఏదో వుద్యోగం చేసుకుంటున్నా, నువ్వు పెట్టిన భిక్షే' నంటూ ఎప్పుడో మొదటిరోజుల్లో వ్రాసిన జాబు తప్ప మళ్ళీ వుత్తరాలూ లేవు.

నాటికి...నేడు...మళ్ళీ...

ఇద్దరి మనస్సులలో ఆనాటి కథలే మెదులుతూంటే నిశ్శబ్దం అయిపోతూ టూరు.

మళ్ళీ ప్రారంభం.

'నీది రాతి గుండె...' అని భద్రే మళ్ళీ మొదలెడుతుంది. జానకి నవ్వుతుంది.


(ఇంకా వుంది)

Kleertone

క్లీర్‌టోన్ ఆటోమేటిక్ ఇస్త్రీపెట్టె వాడి విద్యుత్తుపై ఖర్చు తగ్గించుకోండి

ఇంపీరియల్ ఆటోమేటిక్ ఇస్త్రీ

- 230/250 వోల్టులు ఏ విగాని లేక ఏ సి/డి.సి లపై గాని పనిచేస్తుంది.
- 800 వాట్లు కలది
- 2.7 కిలోగ్రాముల బరువుగలది.
- ఇస్త్రీ పెట్టె అంతా సమానంగా వేడెక్కుతుంది



Kleertone

క్లీర్‌టోన్—సాటి లేని విద్యుత్ ఉపకరణాలు

నేషనల్ రేడియో & ఎలక్ట్రానిక్స్ కం. లి

(జనరల్ రేడియో & అప్లయన్సెస్ డివిజన్)

బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాసు

ULKA-KL/I 76



పప్పులో కాలు

విజయకుమార్

సూర్యుడు తూర్పున ఉదయిస్తున్నాడండీ ఒప్పుకుంటాను. చంద్రలోకంలో మానవుడు అడుగుపెట్టాడనండి. ఔననేందుకు నాకేమీ అభ్యంతరం లేదు. కాని మూర్తిగాడు రచయిత అనిమాత్రం అనకండి. నేను ససేమిరా ఒప్పుకోను.

వాడేమిటి? కథలు వ్రాయడమేమిటి? ఒట్టికల. అంతా భ్రమ. కాని వాడికథలు వారపత్రికల్లో అచ్చవుతున్నాయే? ఒకటి కాదు. రెండు కాదు. ఇప్పటికి అరడజను కథలయినా ప్రచురించబడి ఉంటాయి. వాడి మొదటికథ అచ్చయినప్పుడు ఆశ్చర్యంతో నేను తెరిచిన నోరు ఇంకా మూయకముందే వాడి రెండవకథ కూడ వచ్చేసింది.

మూర్తి ఆ కథలన్నీ వ్రాసాడంటే నేను నమ్మను 'నువ్వెవడివోయ్ నమ్మకపోవడానికి?' అని నన్ను తోసెయ్యడానికి వీల్లేదు. ఐ ప్రొటెస్ట్. ఎందుకంటే ఇప్పుడీ ఊళ్లో అందరికంటే వాడిని బాగా ఎరుగున్నవాడిని నేనే. వాడిని చిన్నప్పటినుండీ...అంటే క్లాసులో నా పలకలోనుండి వాడు కాపీ కొట్టిన రోజుల్నుండి వాడిని నేనెరుగుదును. ఇంకా చెప్పాలంటే ఒకే ఊర్లో, ఒకే రూమ్‌లో, ఒకే కాలేజీలో నాలుగేళ్ళు చదువు వెలగబెట్టి ఇప్పుడూ ఒకే ఆఫీసులో ఉద్యోగాలు చేస్తున్నాము. వాడిరుచులూ, అభిరుచులూ నాకు బాగా తెలుసు. కథలకీ వాడికీ అసలు పొత్తే కుదరదు.

నేను కథలువ్రాసి పెద్ద- రచయితనై పోవాలని కలలుకనే రోజులవి. నేను పేజీల తరబడి కథలూ, కావ్యాలూ వ్రాసేస్తుంటే వాడు తాపీగా సిగరెట్టు కాలుస్తూ రూములో కూర్చుని అందమైన అమ్మాయిల గురించి ఆలోచిస్తూ ఉండేవాడు. అంతటితో ఊరుకోక బోడి రిమార్కులు కూడ విసిరేవాడు—

'ఒరేయ్! ఎందుకురా శ్రైవ్‌వేస్ట్‌తో పాటు స్టాంపుల ఖర్చుకూడ దండగ. వాళ్లలాగూ తిరిగి పంపుతారు. దయచేసి ఈ పిచ్చిపనులు మానెయ్యకూడదూ? ఆ డబ్బులతో నా సిగరెట్ల ఖర్చయినా వెళ్ళిపోతుంది. నీకూ పుణ్యం వస్తుంది!' ఇలాంటి రిమార్కులు వింటూ ఉంటే నాకు వళ్ళుమండి పోయేది. వాడన్నట్టే వారం పదిరోజులకే నా రచనలు తిరిగొచ్చేవి. నా ఓపిక అంతా ఖర్చయి పోయినతరువాత కొన్నాళ్ళకు నాకే విసుగు పుట్టుకొచ్చి నా రచనా వ్యాసంగానికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టేసాను.

అలాంటిది వీడు కథలు వ్రాయడమా? నమ్మలేను. ఇందులో ఏదో ఉంది. అయినా ఆ కథలన్నీ నేనూ చదివాను. కథల్లో పరిపక్వత లేదు. సహజత్వానికి చాలాదూరంగా ఉన్నాయి. 'నీ కథలు ఏడ్చినట్లున్నాయి!' అని వాడిని ఏడిపించి అయినా మనస్సు కాస్త కుదుట పరచుకోవాలంటే కుదరదే?

అప్పుడే మా ఆఫీసులో వాడికి భక్తులు చాలా మంది తయారయ్యారు. వాడి కథలను పొగడడం తప్ప వాళ్లకీ మధ్య వేరే పనేమీ ఉన్నట్టులేదు. నేనేమన్నా అంటే నామీద విరుచుకుపడగలరు. ఏం చేస్తాం? దేశం అంతా ఇలాంటి అభిమానులతోనే నిండిపోయి ఉంది. వీళ్ళతో ఏమన్నాగొడవే! నాలుగురోజుల్లో మూర్తిగాడికి ఒక అభిమాన సంఘం ఏర్పడినా నేను ఆశ్చర్యపడను.

మొన్న ఆఫీసుబాయ్ కాఫీ తెస్తుంటే 'ఎవరికిరా?' అని అడిగాను 'కవిగారికి' అని టకీమని జవాబు వచ్చింది. నాకు వళ్ళు మండింది. వీడప్పుడే 'కవిగారు' కూడ అయ్యాడూ? నాకు నిజంగానే కడుపు మంటగాఉంది. ఉండదూ? అష్టకష్టాలు పడి వ్రాసి కూడ నేను రచయితను కాలేక పోయాను. వీడినప్పుడే కవి అంటున్నారు,

ఉండ బట్టలేక వాడిని ఏడిపించుదామని అనిపించింది ... వాడి సీటుదగ్గరకు వెళ్ళి 'కవిగారూ! నమస్కారం!' అన్నాను. 'ఒరేయ్! నీకుకూడ నేను లోకువైపోయానా? ఎందుకలా ఎగతాళి చేస్తావు?' అని వాపోతాడనుకున్నాను. కాని చిన్న చిరునవ్వులాంటిది ఒకటి పడేసి ఊరుకున్నాడు. నాకు మండిపోయింది.

'నిన్ను నిజంగానే కవి అని పిలిచానను కుంటున్నావా? ఎగతాళికి అంటున్నాను,' సూటిగా అనేసాను. 'పోనీలే' అని బుద్ధ భగవానుడి ఫోజుపెట్టాడు. ఆ క్షణంలో ఉన్నపాటున బజారుకుపోయి మంచి పాయింటెడ్‌షూ ఒకటి కొనుక్కొచ్చి ఫడీమని తన్నా లన్నంత కోపం వచ్చికూడ తమాయించుకున్నాను. 'నీపని ఇలా కాదు' అని గొణుక్కున్నాను.

ఈ మధ్య నా ఆలోచనలనిండా మూర్తిగాడే చోటు చేసుకున్నాడు. ఇంటి దగ్గర పడక కుర్చీలో కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాను. మూర్తి కథలు వ్రాయడం మాత్రం కల్ల. ఇందులో ఏదో చిదంబర రహస్యం ఉంది. ఏమిటది? అదే కనుక్కోవాలి.

అనేక డిటెక్టివ్ నవలు ఊకదంపుడుగా చదివి పారేసిన నాకది అట్టేకష్టం కాదను కుంటాను. అప్పుడప్పుడూ నన్ను నేను పొగుడుకుంటేనే నాక్కాస్త సంతృప్తి.

'కాఫీ తీసుకోండి చల్లారిపోతుంది' కాఫీ తెచ్చింది శ్రీమతి. 'నాకక్కరలేదు' చిరాకుగా అన్నాను, 'అక్కరలేకపోతే మానెయ్యండి' చరచరా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

అన్యాయం! పెళ్లయి కాపురానికొచ్చి ఆరునెలలు కూడ నిండలేదు. అప్పుడే ఇంత విరసమా? కాఫీవద్దంటే బతిమాలి త్రాగించవద్దూ? శ్రీమతి జాడలు ఎక్కడా కనిపించకపోవడంతో నీరసంగా కాఫీ కప్పు అందుకున్నాను. మూర్తికథ ఒకటి గుర్తుకు వచ్చి గతుక్కుమన్నాను. మొన్న ఇలాంటి సంఘటనే మూర్తికథ 'సంసార చక్రం'లో చదివి—బొత్తిగా బుద్ధిలేదు వీడికి. వాస్తవికతకు మరీ దూరంగా ఉంది.' అని తిట్టుకున్నాను. కాని ఈరోజు అలాంటి సంఘటన నా సంసారంలోనే జరిగిందే! నో! ఏమయినా సరే! వాడు సహజత్వం ఉట్టిపడేలా వ్రాస్తాడంటే మాత్రం ఒప్పుకోను.

మూర్తి రహస్యాన్ని ఛేదించాలనే పట్టుదల నాలో రోజురోజుకి ఎక్కువయిపోతుంది. ఆరోజు ఆదివారం. మెల్లిగా మూర్తి ఇంటికి బయలుదేరాను. వాడిదీ కొత్త సంసారమే. నాకన్నా రెండునెలల ముందే వాడి పెళ్లయింది.

ముందు హాలులో మూర్తిభార్య సరళ కూర్చుని ఉంది. 'మూర్తి లేడా చెల్లాయ్!' అని అడిగాను.

'ఆలా బజారుకు వెళ్ళారన్నయ్యా! కూర్చోండి వచ్చేస్తారు.' అంది. నా కళ్ళు టేబుల్‌మీద ఉన్న కాగితాలమీద పడ్డాయి. సరళ చేతిలో కాగితాలు, పెన్నూ. నా కళ్ళు మెరిసాయి. ఇంక అంతకన్నా ఏంకావాలి?

'ఏమిటమ్మాయ్? కథా?' అన్నాను ఆత్రుత. తను సాధ్యమైనంతవరకూ కనబడనివ్వకుండా.

'ఏదోలెండి' అంటూ సిగ్గుపడుతూ చిన్నగా నవ్వింది అమ్మాయి. నాకింక అక్కడ ఉండ బుద్ధికాలేదు.

'ఇక నేను వెళ్తాను. నేనువచ్చి వెళ్లానని వాడితో చెప్పమ్మాయ్!' అని వచ్చేసాను.

నాకు చెప్పలేనంత సంతోషంగా ఉంది. మిస్టరీ విడిపోయింది. ఛ ఛ విడగొట్టేసాను. కథలు వ్రాసేది మూర్తికాదు. వాడి భార్య. భార్య వ్రాసిన కథలు తనపేరుమీద అచ్చేయించేసుకొని కవినని ప్రగల్భాలు పలుకుతున్నాడు. వాడిగుట్టు బయల్పడిపోయింది. ఇప్పుడేం చెయ్యాలి? అంతా చాటింపు వెయ్యాలా? ఛ! ఛ! ఏమిటింత నీచంగా ఆలోచిస్తున్నాను? మరేం చెయ్యాలి? ఇంతలో నా బుర్రకొక మంచి ఐడియా వచ్చేసింది.

ఇంట్లో అడుగుపెడుతూనే రేణూ! అంటూ గావుకేకేశాను. 'ఏమిటండీ?' కంగారుగా పరిగెత్తుకొని వచ్చింది నా శ్రీమతి రేణుక.

'నువ్వు వెంటనే మంచి కథ వ్రాయాలి' ఎలక్షన్లలో నిలబడమన్నంత తేలికైన విషయంలా చెప్పేసాను.

'హోస్! ఇంతేనా? దానికేం! తప్పకుండా వ్రాస్తాను' అంది రేణు. నాకు గాలిలో తేలిపోతున్నట్లనిపించింది. ఇంత తేలికగా నా సమస్య విడిపోతుందనుకోలేదు.

'కథ ఎప్పుడు మొదలుపెడతావ్?' అడిగాను, రేణు ముంగురులు సవరిస్తూ.

'ఇప్పుడే' అంది రేణు నవ్వుతూ.

వెంటనే పరుగెత్తి తెల్లకాగితాలు, పాడ్, పెన్నూ తెచ్చి చేతికిచ్చాను. దూరంగా పోయి కూర్చుని చూస్తున్నాను. కలం చేత్తో పట్టుకొని రేణు నిజంగానే పెద్ద కవయిత్రి లాగుంది. వెంటనే ఒక ఫోటో తీసేద్దామనిపించింది. నాపేరూ ఇక పత్రికల్లో పడుతుంది. నేనూ రచయితననిపించుకోవచ్చు. రేణుని నిజంగా మెచ్చుకోవాలి.

అరగంటయింది. కథ ఎంతవరకూ వచ్చిందో చూడాలనిపించింది. మెల్లగావచ్చి తొంగిచూసాను. నాకు పట్టలేని ఆగ్రహం వచ్చింది. 'మన సంసారం' అని హెడ్డింగ్ పెట్టింది. పాత్రధారులు అని నాపేరూ, తనపేరూ క్రింద వ్రాసింది. క్రింద ఏవేవో ముగ్గులు వేస్తూ ఉంది. 'ఏమిటేదంతా?' అరిచాను గట్టిగా. ఉలిక్కిపడింది రేణు. పెంకిగా నవ్వింది. 'లేకపోతే నేను కథలు వ్రాయడం ఏమిటండీ? సరదాకన్నారను కున్నాను.' ఈ సమాధానం వినేసరికి నాకు ఇంకా కోపం వచ్చింది. 'నిజంగానే చెప్తున్నాను. నాకోసం చిన్నకథ వ్రాయలేవూ?' 'నేను సీరియస్‌గానే అంటున్నానని నా శ్రీమతి బుర్రకు అర్థం అయ్యేసరికి మరొక యుగం పట్టింది.

'నాకు కథలు వ్రాయడం రాదండీ' బుంగమూతి పెట్టింది.

'అవే వస్తాయి ప్రయత్నం చెయ్యండి.'

'నాకు రాదండీ!'

'ఇదుగో రేణూ! మంకు పట్టు పట్టకు: నువ్వు కథ వ్రాసి తీరాలి. నేనలా బజా రుకు వెళ్ళివస్తాను. ఈలోపులో నువ్వు కథ వ్రాసెయ్యాలి, వ్రాస్తావుకదూ?' అని బుజ్జగించి నేను బయటకు నడిచాను.

నేను తిరిగి వచ్చేసరికి కొంచెం ఆల స్యమే అయింది. కాగితాలు ముందేసుకొని రేణు అలాగే నిద్రపోతూంది. కాగితాలు కొన్ని చిందరవందరగా పడి ఉన్నాయి. అన్నీతీసి ఆత్రుతగా చూసాను. అన్నీ తెల్ల కాగితాలే. కించిత్తు ఆగ్రహంతో 'ఏయ్ మొద్దూ! లే!' అరిచాను. నా అరుపుకు ఉలిక్కిపడి లేచి కూర్చుంది. ఆ రాత్రికి నేను అలిగాను. భోంచేయలేదు. రేణు బ్రతిమాలి బ్రతిమాలి ఊరుకుంది. కథ

పప్పులో కాలు

వ్రాస్తేనే భోంచేస్తానన్నాను.

తెల్లారింది. రేణు ఎంత ప్రాధేయ పడినా టిఫిన్ చెయ్యలేదు. 'చెయ్యను నువ్వు కథ వ్రాయకపోతే సాయంత్రంకూడ ఇంతే!' నిష్కర్షగా చెప్పేసాను. 'నాకు రాకపోతే నేనేం చేసేదండీ?' వచ్చే వచ్చే ఏడుపును ఆపుకుంటూ అంది రేణు. నేను తలపక్కకు తిప్పేసుకున్నాను. అమ్మోయ్! ఆ కన్నీళ్ళు చూడకూడదు. చూస్తే కరిగి పోతాను. గాంభీర్యత తెచ్చిపెట్టుకుని అన్నాను... 'ఎందుకు వ్రాయలేవు? మా మూర్తి భార్య సరళ వ్రాయడంలేదూ? ఆ కథలన్నీ వాడి పేరుమీద అచ్చవు తున్నాయి. నీకు మాత్రం ఏం తక్కువ? ఆ మాత్రం వ్రాయలేవూ? తప్పకుండా వ్రాస్తావు. నా మంచిరేణుకదూ? నేను వస్తాను. ఆఫీసునుండి వచ్చేసరికి కథ రడీగా ఉండాలి సుమా!' టిఫిన్‌బాక్సుకూడ తీసుకోకుండానే బయటికి నడిచాను.

ఆఫీసులో మూర్తిని చూసి గర్వంగా నవ్వుకున్నాను. 'నీ బండారం బయటపడింది లేవోయ్! నాలుగైదు రోజుల్లో నాపేరూ కవిగా మార్మోగుతుంది' అనుకున్నాను. రేణు ఏదో బెట్టుచేస్తుందిగాని ఆమె కథ వ్రాయగలదని నాకు పూర్తి నమ్మకముంది.

సాయంత్రం త్వరగానే ఇల్లు చేరుకున్నాను. ఇంటికి తాళం పెట్టి ఉంది. ఎక్కడికి వెళ్ళుం టుంది చెప్మా అని ఆలోచించేలోపలే పక్కింటివాళ్ళ అబ్బాయి పరుగెత్తుకొని వచ్చి 'పిన్ని మీకు ఇమ్మని మా ఇంట్లో ఇచ్చి వెళ్ళింది' అని తాళం చెవులు చేతికిచ్చి మళ్ళీ మెరుపులా లోపలికి పరిగెత్తాడు. తాళంతీసి మెల్లిగా లోపల అడుగు పెట్టాను. కాగితాల పాడ్‌కి చిన్న ఉత్తరం తగిలించి ఉంది.

శ్రీవారికి నమస్కారాలు.

నాకు కథలు వ్రాయడం తెలియదు. నిజంగా అది నాకు చేతకానిపని. ఏకు రాదు మొర్రోఅంటే మీరు నన్ను నమ్మ కుండా ఇలా హింసించడం ఏమీ బాగోలేదు. నన్నిలా ఏడిపిస్తే మీకేం వస్తుంది? కథ వ్రాయకుండా మళ్లీ మీ ముఖం చూసే ధైర్యం నాకులేదు. అందుకనే నేను మా ఇంటికి వెళ్ళిపోతున్నాను. కథలు వ్రాయ మని హింసించనని మీరు హామీ ఇస్తేనే మళ్ళా వస్తాను. ఇలా వ్రాస్తున్నానని నామీద కోపగించుకోకండేం? వెంటనే సెలవు పెట్టిరండి. మీరాక కోసం ఎదురు చూస్తూంటాను.

ఇట్లు
మీ ప్రియసఖి
రేణు.

ఉత్తరం పూర్తిచేసి పళ్ళు పటపటా కొరికాను. ఆయ్! ఇంతపని చేస్తుందా రేణు? ఇంక చచ్చినా రేణు ముఖం చూడను. ఏం నేను బ్రతకలేక పోతానా? తిండి సమస్యేగా? ఆరునెలలకు ముందు ఎలా బ్రతికాను? మళ్ళీ నాయర్ హోటల్‌లోనే తింటాను. ఆరునెలల తరువాత నాయరే మళ్ళీ మొదటిసారి గుర్తుకు వచ్చాడు.

* * *

వారంరోజులు హోటల్‌తిండి తినేసరికి నాకు నీరసం వచ్చింది. వంటరి తనం

ఒక్క నెలలో వెన్న ముద్దలాంటి అందానికి ల్యూర్ బ్యూటీ మాస్క్

ల్యూర్ బ్యూటీ మాస్క్‌తో ఒక్క నెలలో మీ ముఖానికి రంగు, నునుపు వచ్చి వెన్నముద్దలా అందంగా తయారవుతుంది. ప్రతి రోజూ మీ ముఖం మీద పేరుకొనే నూనెలు, దుమ్ము, మేకప్ సామగ్రిని, ల్యూర్ పీల్చివేస్తుంది. దానితో చర్మాణు వులు మళ్ళీ గాలి పీల్చుకోనారంభిస్తాయి. చర్మం సుభ్రపడి, ఆరోగ్యపడి—క్రొత్త రంగును, నునుపును సంతరించుకుంటుంది.

వెన్నముద్దలాంటి నునుపు రంగుకు— ల్యూర్ బ్యూటీ మాస్క్.

డిస్ట్రిబ్యూటర్లు దక్షిణ భారతంలో: టి.టి.కృష్ణమాచారి అండ్ కంపెని



mem/ct/74 tel


టాప్ రహస్యము!




క్రొత్త బినాకా టాప్‌లో మాత్రమే ఒక రహస్యమైన పదార్థము ఉంది కనుక యీ టూత్ పేస్టు మీ నోటిలో అన్ని మూలలకు, పళ్ల మధ్య చిన్న చిన్న సందులలోనికి చొచ్చుకొని పోయి, ఆ చోట్లలో ఉన్న సూక్ష్మ క్రిములను నాశనము చేస్తుంది. అందుకనే మీ నోరు రోజంతా సంపూర్ణముగా శుభ్రముగా, పూర్తిగా తాజాగా ఉంటుంది. అలా మీ నోటి ఆరోగ్యమునకు సంపూర్ణ రక్షణ కలుగుతుంది!

CIBA Cosmetics


ఈ నిదర్శనమును మీరు చూడగలరు! పరిశోధనాగారములో జరిగే యీ పరీక్షను నేడే మీ యింట్లో చేసి చూడండి!



ఒక గాజు గిన్నెను తీసుకొని దానిలో నీరు పోయండి. బొగ్గు గుండను లేక రంగు పొడరును నీటి మీద చల్లండి.




బినాకా టాప్‌ను కొంచెము నీళ్లలో కలపండి. ఆ ద్రావకము ఒక చుక్కను గాజు గిన్నె మధ్యలో వేయండి.



బినాకా టాప్ ఎంత త్వరగా అన్ని వైపులకు చేరి మురికమును పోగొట్టి, ఉపరితలమును స్వచ్ఛముగా, తేటగా చేస్తుందో మీరే చూడండి.

బినాకా టాప్

...సంపూర్ణ నోటి రక్షణ యొక్క రహస్యము



సత్యపథం * బులుసు వెంకటరమణయ్య

ఏవడు ధనవంతుడు? ఏవడు దరిద్రుడు?



పుష్కలంగా డబ్బు ఉన్నవాడు ధనవంతుడనీ, డబ్బు లేనివాడు దరిద్రుడనీ సర్వే సర్వత్ర అందరూ అనుకుంటున్న విషయం.

కాని—

సిరిసంపదలతో తులతూగుతూ ఉన్నంత మాత్రమున వ్యక్తికి సుఖం వుంటుందనీ నిర్ణయించలేము. ఆ పూటకు ఏదో సంపాదించి పొట్ట నింపుకుని వుంటేవాడు దుఃఖమే అనుభవిస్తున్నాడనీ చెప్పలేము.

ధనం సంపాదించడం కష్టం. సంపాదించిన ధనాన్ని దాచుకోవడం అంతకంటెను కష్టం. దాన్ని వ్యయం చేసేటప్పుడూ మనస్సు కష్టపడుతూ ఉంటుంది. అందువల్ల ధనం దుఃఖానికి కారణమవుతున్నది. ధనం వున్నవారిని యాచించి పీడించేవాళ్ళు ఎంతోమంది. అందువల్ల ధనవంతుడికి సుఖం లేదు. అతడు నిర్విచారంగా నిద్రపోలేడు.

కష్టపడి, ఆ పూటకు సంపాదించుకుని దాన్ని ఉపయోగించుకుని — 'ఇది పోతుందేమో!' అనే విచారం లేని దరిద్రుడు హాయిగా నిద్రపోతాడు. ఎట్టి విచారమూ లేనందున ధనవంతునికన్న దరిద్రుడు ఆరోగ్యంగా ఉంటాడు.

ప్రాచీన సంస్కృత నాటకాలను బట్టి చూస్తే ప్రభువులు — అంటే ఐశ్వర్యవంతులు అన్నిటికి భృత్యులపైనే ఆధారపడి వున్నట్లు కానవస్తుంది. స్నాన సమయం ఆయిందంటేనే స్నానానికి వెళ్తారు. స్నానగృహానికి దారి చూపవలసినవాడు సేవకుడే— సేవకుడు చెప్పేనే భోజన సమయం తెలుస్తుంది. తుదకు శయనగృహానికి వెళ్లే దారి కూడా ఇతరులే చూపాలి. ఇది వారి అధికారాన్ని సూచించవచ్చును, కాని ప్రతి చిన్న విషయానికీ పరాధీనత దీనివల్ల తెలియక తప్పదు.

దరిద్రుడు తన పనులను తాను చేసుకోవాలి; తానే చేసుకుంటాడు గాని యితరుల మీద ఆధారపడడు. ఆహారంలోగాని, దుస్తులలోగాని ఏదయినా లోటువస్తే, దాన్ని సహించి సర్దుకుపోతాడు. కాని బాధపడడు.

ధనికుని సంగతి అట్టిది కాదు. అతడు స్వయంగా ఏ పనినీ చెయ్యడానికి అలవాటు పడనందున—ఏదీ చెయ్యలేడు. తన పనులు చేసే సేవకుడు లేకపోతే అతని పరిస్థితి అయోమయంగా ఉంటుంది. ప్రతి దినం అలవాటయిన ఆహారాదులూ, దుస్తులూ సరిగా అందకపోతే—లేదా లేకపోతే సహనభావాన్ని కోలుపోతాడు. ఎంతో బాధ అనుభవిస్తాడు.

మానవుడు—తనకు కావలసిన పనులను తాను చేసుకొనగలిగిన స్థితిలో ఉండాలి. అలా ఉన్నప్పుడే అతని జీవితం సుఖమయమవుతుంది. కష్టపడుటకు అలవాటుపడితే సహనభావమూ తనంతట తానే కలుగుతుంది.

ఈ విషయాన్ని గాంధి మహాత్ముడే ఒకప్పుడు వివరించాడు—ఇతరులమీద ఆధారపడకుండా తన పనులను తాను స్వయంగా చేసుకొనేవాడూ, స్వయంపోషణశక్తి కలవాడూ ధనికుడనీ, అలా కాకుండా ప్రతి దానికీ పైవారిమీదనే ఆధారపడి ఉండేవాడూ తన జీవికను తాను సంపాదించుకోలేనివాడూ దరిద్రుడనిన్నీ.

దారిద్ర్యానికీ, ఐశ్వర్యానికీ ధనంతో ముడిపెట్టకూడదనీ, అవి స్వశక్తి, శక్తిహీనతలవల్ల ఏర్పడేవనిన్నీ దీని అభిప్రాయం.

పప్పులో కాలు

భరించడం చాలా కష్టంగా ఉంది. పోయి రేణుకను తీసుకువద్దామా? అనుకున్నాను. మళ్ళీ అభిమానం అడ్డొచ్చింది. నాకేనా ఆమాత్రం పట్టుదల లేనిది అనుకున్నాను. ఇంటిలోకన్నా ఆఫీసులోనే బాగుంటుందని పిస్తుంది.

అయిదయినా సీటులోనుండి కదలకుండా వ్రాసుకుంటున్నాను. 'ఏరా బయటికి కదలవా' పలకరించాడు మూర్తి. 'ఇంకా పనుంది' తల పైకెత్తకుండానే జవాబిచ్చాను. ఈమధ్య మూర్తిమీద కోపం ఇంకా ఎక్కువయింది. దీనికంతటికీ కారణం వాడుకాదూ?

'పని రేపు చేసుకోవచ్చుగాని నీతో పనుంది మా ఇంటిదాకా ఒకసారి రా! స్నేహపూర్వకంగా భుజం తట్టాడు మూర్తి. తల పైకెత్తి ఒకసారి చూసాను. వాడు నా మిత్రుడు. చిన్నప్పటి సహపాఠి. ఏదో తెలియని ఆప్యాయత పుటుకొచ్చినట్లయింది. కాగితాలన్నీ మూసి వాడితో బయటపడ్డాను.

ఈమధ్య నా అవతారంకూడ మారింది. మాసినగడ్డం, తరువాత ఉప్పైపు వర్ణనలూ వగైరాలతో దాదాపు దేవదాసు సంతతికి చెందినవాడిలా తయారయ్యాను. దారిలో వాడేమి మాట్లాడలేదు. నేనూ ఏమీ కదపలేదు. వాళ్ళ ఇల్లు చేరాం.

బయట ఎండ ఇంకా చెరిగేస్తుంది. ముందు హాలులో సోఫాలో కూలబడ్డాను.

'లైమ్‌జ్యూస్ తీసుకోండి' తల పైకెత్తి చూసాను. నవ్వుతూ గ్లాసుతో నిలబడి ఉంది రేణు. 'నువ్వా?'అన్నాను ఆశ్చర్యంతో.

'ఆమె నీ భార్య రేణుకాదు. కొత్తగా చేరిన మా పనిమనిషి. పోలికలు చూసి మేమూ ముందు అలాగే పొరబడ్డాము అని నేను సినిమాకథేమీ చెప్పబోవడం లేదు. ఆమె నీ భార్య రేణుకే!' అని నవ్వాడు కిటికీ తెర సవరిస్తూ మూర్తి.

అసహనంతో ఏదో అనబోయాను.

'తరువాత తీరికగా కొప్పడుదువుగాని ముందు నేను చెప్పేది విను' అన్నాడు మూర్తి నా మాటలకు అడ్డువస్తూ.

'చెప్పేడ్వు' కోపంగా అన్నాను నేను మూర్తి మొదలెట్టాడు.

'మన్ను పప్పుల్లో కాలేసావని తెలియజేయ్య

డానికి చింతిస్తున్నాను. పత్రికల్లో పడిన కథలన్నీ వ్రాసింది నేనే. ఈ కథలు వ్రాసే జబ్బు నాలోకూడ చాలరోజుల నుండి ఉంది. నువ్వు వ్రాసేవన్నీ తిరిగి రావడంతో నేను పంపినా ఇంతేనని భయం ఉండేది. పైకి నిన్ను మాత్రం ఏడిపించేవాడిని. అలాగే నా రచనలన్నీ తెరమరుగునే అముద్రితంగా ఉండిపోయాయి. ఇన్నాళ్ళకి అవి మా శ్రీమతి కంటబడ్డాయి. ఎంత వద్దన్నా వినిపించుకోకుండ పోరి వాటిని తనే వోపికగా ఫెయిర్ కాపీచేసి ఒక్కొక్కటి పత్రికలకు పంపింది. అదృష్టం బాగుండి అవి ప్రచురించబడ్డాయి. అంతే! నువ్వు మా ఆవిడ కాపీ చెయ్యడం చూసి తనే వ్రాస్తుందని అపోహపడి నీ ప్రతాపం పాపం! ఆ అమ్మాయిమీద చూపించావు. దానితో ఆమె బెదిరి ఇంటికి పయనం కట్టింది. నువ్వు వెంటనే రాజీకి రాకపోతావా అన్న దీమా; ఈవారం రోజుల్లో నువ్వు రాకపోవడం, కనీసం ఉత్తరం వ్రాయకపోవడంతో సడలి పోయింది. వెంటనే తిరుగు ప్రయాణం కట్టింది. ఆ వచ్చింది తిన్నగా వచ్చి మా శ్రీమతితో మొర పెట్టుకుంది. నేను మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చినప్పుడు నా కిదంతా తెలిసింది నేను......'

'ఇంకాపు బోరకు అర్థమయింది.' అరిచాను. మూర్తి అన్నట్టు పప్పులో కాలేసి నందుకు లోలోపల సిగ్గుపడ్డాను. మా శ్రీమతి వైపు చూసాను.

'క్షమించండి తప్పయిపోయింది. ఇంకెప్పుడూ ఇలా చెయ్యను' అని వచ్చి కాళ్ళమీదపడి బతిమాలు కుంటుందేమోనని చూసాను. అబ్బే! అలా ఎందుకు చేస్తుంది? మా చెల్లాయి సరళ వెనుక నిలబడి చిలిపిగా నవ్వుతూ ఉంది.

వాళ్ళందరూ నన్నుచూసి నవ్వుతున్నట్లు ఫీలయ్యాను. ఏం చెయ్యాలో తోచక గట్టిగా నవ్వేసాను.

'రా రేణూ! ఇక మన ఇంటికి పోదాం' అన్నాను తేలికపడిన స్వరంతో.

'భోంచేసి పోవచ్చులే! ఇప్పుడేం పోతారు?' అన్నాడు మూర్తి. సరే నన్నాను.

ఇంతలో నాకు మంచి ఐడియా వచ్చేసింది. ఈ సంఘటనే పెద్ద కథగా వ్రాసేస్తే? నా తెలివికి నన్ను అభినందించుకోకుండా ఉండలేక పోయాను. ●



కాశ్మీర్ బొకే యొక్క అవ్యక్త మధుర సౌరభాలకు వశ్యులైపొండి. మీ సేద దేర్చి, మీకు ఊరట గూర్చి, మిమ్ము చల్లగా, ఉల్లాసవంతంగా ఉంచగల, పూరేకుల వలె మృదువైన, సౌందర్య సాధకమైన టాల్క్. సౌమ్యముగా అంటి పెట్టుకొనియుంశే దాని వినూత్న సుమ సౌరభం గంటల తరబడి అవ్యక్తంగా మిమ్ముల నావరించి యుంటుంది.



CBG 22 TI

చిన్న పిల్లల్లో లివర్ వ్యాధి

మనదేశంలో చిన్నపిల్లల్లో లివర్‌జబ్బు (సిర్రోసిస్. లివర్) ఎక్కువగానే వస్తూవుండటంచేత తల్లిదండ్రులు తమ పిల్లలకు లివర్ వుందా అని వైద్యుణ్ణి అడగటం, లేదని చెప్పినా అనేక కారణాలవల్ల ఉన్నట్లు ఊహించుకొని కంగారుపడటం జరుగుతూ ఉంటుంది. సామాన్య ప్రజానీకానికి యీ వ్యాధినిగూర్చి కొంత తెలియజెయ్యడమే యీ వ్యాసం ప్రయోజనం.

శరీరంలో మిగిలిన అవయవాలవలెనే లివర్‌కూడా ఒక ముఖ్యమైన అవయవం. పొట్టలో కుడివైపున పైకే వుండటంచేత పరీక్ష చేసినప్పుడు చేతికి తగలదు. కాని పిల్లల్లో 1 సెం. మీ. వరకు పరీక్షచేస్తే చేతికి తగులుతూ ఉంటుంది. గుండె, ఊపిరి తిత్తులు, మెదడు తర్వాత ముఖ్యమైనది లివర్ అయినప్పటికి శరీరంలో ఏ యితరభాగము చెయ్యనన్నిపనులు లివర్ నిర్వహిస్తుంది. అందులో కొన్ని ముఖ్యమైనవి. (1) తిన్న ఆహారాన్ని శుభ్రపరచి రక్తంలోకి పంపటం. (2) 'బయిల్' అనే ద్రవాన్ని ఉత్పత్తిచేసి అన్నం జీర్ణం అయ్యేలా చేయటం. (3) గ్లూకోజును నిల్వఉంచి అవసరమైనప్పుడు రక్తంలోకి పంపటం. (4) రక్తంలోకి కావలసిన కొన్ని రక్తకణాల్ని ఉత్పత్తి చేయటం. (5) వ్యాధినిరోధక పదార్థాలని (యాంటిబోడీస్) తయారు చెయడం.

జన సామాన్యం లివర్‌జబ్బు అనే సిర్రోసిస్ లివర్‌వ్యాధికి అనేక కారణాలలో ముఖ్యమైనవి. (1) సారావంటి మత్తుపదార్థాలు విరివిగా వాడటం. (2) కొన్ని లోహాలు కలసిన మందులు వాడటం. (3) మనకు తెలియని విషపదార్థాలు ఉండేందుకు అవకాశం ఉన్న మూలికలు మొదలైన వాటిని ఏ కారణంగానైనా వాడటం. (4) కొన్ని గుండెజబ్బులవల్ల (5) పుట్టుకతో వచ్చే కొన్నిరకాల లివర్ జబ్బులవల్ల. కాని చాలా కేసుల్లో పై కారణాలు ఏవీ కనిపించవు. ముఖ్యంగా మనదేశం పిల్లల్లో వచ్చే వ్యాధికి పైవేవీ కారణం కానందున ఇది ఒక ప్రత్యేక వ్యాధి కింద పరిగణింపబడుతోంది.

నూటికి 75 కేసులు 1—3 సం. వయస్సు మధ్యగల పిల్లలకు వస్తుంది. మగ ఆడ తేడాలేదు. శాకాహారుల్లో ఎక్కువగా కనిపిస్తోంది. మనదేశం దక్షిణ ప్రాంతంలో ఉత్తరభాగంలోకన్న ఎక్కువగా ఉంది. ఒక కుటుంబంలో ఒకబిడ్డకు యీ వ్యాధివస్తే మిగిలిన పిల్లలకు వచ్చే అవకాశం ఎక్కువ. కామెర్లు రోగం వస్తే సరి అయిన వైద్యం లేనప్పుడు కొంతకాలం తర్వాత యీ వ్యాధి సంక్రమించవచ్చు. దగ్గర బంధుత్వం (మేనరికం మొదలైన) ఉన్న తల్లిదండ్రులకు కలిగే సంతానానికి ఇది వచ్చే అవకాశం ఎక్కువ. ఆముదం ఎక్కువ పెట్టిన పిల్లలకి యీ వ్యాధి సంక్రమించేందుకు అవకాశం ఉన్నట్లు తేలింది.


ఈ వ్యాధి పురోగమనాన్ని 4 దశలుగా విభజించవచ్చు. 1 వ దశ. (మొదటి స్టేజి): ఈ దశలో లక్షణాలు: (1) ఒళ్ళు వెచ్చగావుండటం ½ లేక 1 డిగ్రీ జ్వరం రావటం. (2) ఆకలి తక్కువగా వుండటం. (3) మట్టి, కచికలు మొదలైనవి తినడం. (4) పేగుల్లో వాయువు ఎక్కువవుండి పొట్ట ఎత్తుగా కనిపించటం: (5) కొన్నిరోజులు విరోచనాలు మరి కొన్నాళ్ళు మలబద్ధం. (6) పరిసరాలపై ఆసక్తి కనపర్చక పోవటం. (7) లివర్ కొంచం పెద్దదిగావుండి కొంచం గట్టి పడటం.

మొదటిదశలో వైద్యం లేనప్పుడు, కొన్ని కేసుల్లో వైద్యం జరిగినా కానీ వ్యాధి 2 వ దశకు చేరుతుంది. ఈస్టేజిలో లక్షణాలు: (1) అప్పుడప్పుడు జ్వరం రావటం (2) పొట్ట ఎత్తుగావుండి పై రక్తనాళాలు కనిపిస్తాయి. (3) అరచేతులలో ఎర్రదనం వస్తుంది. (4) లివర్ బాగా పెద్దదిగా వుంటుంది (5) రక్త పరీక్షలో తేడాలు కన్పించటం ఈస్టేజిలో ప్రారంభం అవుతుంది.


మూడవస్టేజిలో నోటిగుండా లేక అసనం గుండా రక్తంకారటం, వంటికి నీరు పట్టటం కళ్ళు పచ్చగా వుండటం జరుగుతుంది. 4 వ దశలో లివరు తిరిగి చిన్నగా అవటం ప్రారంభిస్తుంది. కళ్ళు, శరీరం పచ్చగా ఉంటాయి. పరిసరాల గుర్తింపు తగ్గుతుంది. ఈ దశలోంచి పూర్తిగా కోలుకోవటం అసాధ్యం కాని వైద్యంచేత మరి కొన్నిరోజులు ప్రాణం కాపాడవచ్చు.

వ్యాధి 3, 4 దశల్లోకి వచ్చాక ట్రీట్‌మెంటు ప్రయోజనం ఎక్కువ ఉండదు. మొదటిదశలో వ్యాధి గుర్తించటం కష్టం

([illegible] వ పేజీ చూడండి)



ఇంప్‌కాప్స్
ప్రాచీన సాంప్రదాయము—ఆధునిక సాంకేతిక విజ్ఞానము సంధించిన క్షేత్రము



ఇంప్‌కాప్స్ సాటిలేని దేశీయ వైద్యుల సహకార సంస్థ. ఇది పురాతన గ్రంథ సూత్రములను పాటించుచు నాణ్యతలను ప్రతి ఘట్టమునందు నిపుణులచేత పరిశీలింపజేయుచు ఆయుర్వేద, సిద్ధ, యునానీ ఔషధములను తయారుచేయుచున్నది. ఇంప్‌కాప్స్ ఉత్పత్తి చేసిన ప్రాచీన ఔషధములకు ఆధునిక యంత్రముల ఉపయోగమువల్లను, ప్యాకేజింగు పద్ధతులవల్లను, ఆధునిక రూపకల్పనము కలుగుచున్నది. ఇంప్‌కాప్స్ ఔషధులపైన నిరంతర పరిశోధనలు సాగిస్తూ ప్రాచీన ఔషధముల పునర్జీవనమునకు కృషిచేస్తూ యున్నది.

impcops

సిసలైన ఆయుర్వేద, సిద్ధ, యునానీ.
ఔషధముల నిలయము

ఇంప్‌కాప్స్ ఔషధములు అన్ని ప్రముఖ ఔషధాలయములలోను దొరుకును.


ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్సు లిమిటెడ్
అడయారు - మద్రాసు 20

రీజనల్ ఆఫీసు: తాడేపల్లి పోస్టు గుంటూరు జిల్లా. ఫోను: 7306 ● సేల్సు డిపో: 27/16/71. బిసెంటు రోడ్, గవర్నరుపేట విజయవాడ-2. ఫోను: 6285 ● సేల్సు డిపో: వైశ్య హాస్టల్ బిల్డింగ్సు, ఎరసావర్కార్ రోడ్, హైదరాబాద్-27.

inaa/IMP/961/M Tel

నేను అపరాధిని

ఆంగ్లమూలం: శ్రీ అమృతవల్లి
అనువాదం: విశాఖ



నేను ఇకమీదట నిద్రపోలేను. ఇలా నిశ్శబ్దంగా వెల్లకిలా పడుక్కుని ఇంటి కప్పుకేసి చూస్తూ జాగరం చెయ్యడం ఇది [illegible]రోజు. నా కళ్ళు ఈ చీకటికి అలవాటు పడ్డాయి. చీకట్లో కూడా గదిలోని అన్ని వస్తువులనీ గుర్తు పట్టగలను. కానీ అవన్నీ ఏవిటో క్రొత్తగా శత్రువుల్లాగున్నాయి.

నేను పగలంతా ఎలాగో గడిపేస్తున్నాను. కానీ రాత్రిళ్లు ఆలోచనలతో ఒంటరిదాన్నవుతున్నాను.

నా ఆలోచనలు...ఆగదిని లౌకిక సంబంధమైన మనుష్యుల ఆకారాలతో నింపేస్తాయి. కన్నుమూస్తేచాలు రక్తపు ఎఱ్ఱటి రంగు నా మనస్సులో ప్రవహిస్తుంది. విరామం లేకుండా నా చెవుల్లో మనుష్యుల ఉద్రేక పూరితమైన కేకలు గింగుర్లు పెడతాయి. ఆ తర్వాత భయంకరమైన ఆర్తనాదాలు.

ఓ భగవంతుడా! ఆ కేకలు...!

బడిలో మాకెబెత్‌గా నటించి బహుమతి నందుకోవడం నాకు గుర్తే (నా గొంతుక బొంగురుగా ఆడపిల్లదిలాగ ఉండక పోవడం వల్ల ఎప్పుడూ మొగ పాత్రలనే వేసేదాన్ని!)

'ఇంక నిద్రచాలు!' 'మాకెబెత్ నిద్రని చంపాడు.'

మునుపు ఈ వాక్యాలలోని భావాన్ని నేను అర్థం చేసుకున్నానా? నేనింకీలాగ ఎంతో కాలం గడపనేరను. నేను నాతో నేనే ఇంకా చాలాకాలం జీవించాలి. నా ఆలోచనలతో, నా మనస్సాక్షితో నా భావాలతో జీవించాలి. ఈ భూమ్మీద నాకున్న సంవత్సరాలలో ఇరవైఏళ్లే గడిపాను.

లేచి నేను వ్రాస్తాను. నా బరువుని దింపేసుకుంటాను.

* * *

అసలు ప్రారంభంనించీ మొదలుపెట్టనివ్వండి. నేను అతి అందమైన ప్రదేశంలో ఉంటున్నాను. ప్రశాంతమైన చిత్తరువువంటి సుందరమైన స్థలం.

ప్రయాణంలోని ఆఖరిదశలో వున్న ఆ నదీతీరాన మా యిల్లు. సముద్రానికి అర్ధమైలు దూరం కూడా లేదు. రాత్రిళ్ళు రైలు చక్రాలు పట్టాలపై వెళ్తూ లయబద్ధంగా చప్పుడు చేస్తూన్నట్లుగా సముద్ర ఘోషతో చల్లటిగాలి వీస్తుంది.

మానవుడి ప్రవేశపు అందాన్ని పాడు చెయ్యలేదు. ఇక్కడ దృగ్గోచరమైన అందమేగాక ఐహికమైన అందంకూడా ఉంది. ప్రేమ. నమ్మకం. ధర్మం.

అంగ వైకల్యులైన వారికోసరం కట్టించిన 'బోజుహోమ్' ఉంది. మూగవారికి కట్టించిన బడి. ఆ బడిపిల్లలు సంతోషంగా, సహజంగా మూగసంజ్ఞలతో మాట్లాడుకుంటూ ప్రొద్దున్నా సాయంత్రం వెళ్తారు.

గ్రుడ్డివారికోసరం కట్టించిన 'పెలులత్'

లాయా ఇన్స్టిట్యూట్ ఫర్ బ్లయిండ్' ఉంది.

మూణ్ణెల్ల క్రితం ఆ రహదారిదాటి బజారు కెళ్లాను నా సామాన్లన్నీ కొనుక్కుని కొట్లన్నీ దాటి మాసందు మెయినురోడ్డుని కలిసేచోట నిల్చున్నాను.

ట్రాఫిక్కు తగ్గటంకోసం కాచుకున్నప్పుడు ఒకాయన నల్లకళ్లద్దాలు వేసుకుని చేతిలో కర్రతో నాకేసి తడుముకుంటూ వచ్చాడు. మధ్యవయస్కుడేను.

'ఎవరైనా దయాత్ములు గుడ్డివాళ్ల ఇన్స్టిట్యూట్‌కి దారి చూపుతారా?' అన్నాడు జనాంతికంగా.

ఆ మధ్యాహ్నం అక్కడున్న ఒక్క దయాత్మురాల్ని నేను.

'అది రోడ్డుకా ప్రక్కన ఉందన్నయ్యా!'

'ట్రాఫిక్కు చాలా వుందా ?'

'ఒక్క నిముషంలో రద్దీ తగ్గుతుంది. నేను మిమ్మల్ని ఆ ప్రక్కకి తీసుకెళ్తాను.'

'భగవంతుడు నిన్ను రక్షిస్తాడమ్మా! నా చెయ్యి పట్టుకుంటావా ?'

నా పార్సెల్నుని నా కుడిచేతి మీదికి మార్చుకుని ఎడంచేతిని అతనికిచ్చాను. ట్రాఫిక్కు తగ్గింది. రోడ్డులో ఒక్క పురుగు కూడా లేదు.

గుడ్డివాని పట్టు బిగిసింది. నేను వెనక్కి తిరిగి నొప్పి పెడుతోందని చెప్పదామనుకున్నాను కాని హఠాత్తుగా ఆగిపోయాను.

ఏదో సరిగ్గా లేదన్పించింది. ఏదో తెలియని భయం నన్ను ఆవహించింది.

నేను బిర్ర బిగుసుకుపోతూంటే అతను చేతిలోని కర్ర పారేసాడు. అతని చెయ్యి, ఏదో వ్యసనంలాగ, గట్టిగా పట్టుకుంది. నాకేసి వచ్చాడు.

నోరు తెరచానే గానీ మాట బయటకి రాలేదు. నా పార్సెల్సు కొయ్యబారిన చేతుల్లోంచి క్రింద పడిపోయాయి. అతన్ని కొట్టడానికి చెయ్యెత్తి వేరకపోయాను.

నిస్సహాయంగా చూస్తూ ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తూంటే పెద్ద శబ్దంతో వోక్స్ వాగన్ నిశ్శబ్దాన్ని చీలుస్తూ నన్నా అచేతనావస్థనించి లేపింది. అతని చెయ్యి నా నోరుని నొక్కుతోంది. నేను విడుల్చుకోవాలని గింజుకున్నాను.

వోక్స్ వాగన్ వెళ్ళి కీచుమంటూ

ఓం నమః శివాయ

కం.. అశ్రుధార లర్పించితిన్
అభిమానిని, అభిలాషిని, అపేక్షించితిని
అక్రమ పద్ధతిని కాదు
అనుసరింతు అత్యంత అమృత అఖండునిన్!

ఆర్భాట ఆశలు లేవు
ఆక్రోశించె ఆవేశ ఆవేదనలు
ఆక్రమించె ఆశ్చర్యాలు
ఆలోచించి, ఆదరించు ఆపద్రక్షకా!

ఇందు ధరా ఇక నైనన్
ఇంటి ఇల్లాలను ఇల్లు నవ్వుపువ్వుగా మార్చె
ఇల్లే ఇంద్ర భవనంగా
ఇంపు సొంపుగల ఇంతినే ఇవ్వు నీ దీవెనల్,

ఈడేరు నా ఈప్సితమ్
ఈడ్వలేను నిరుత్సాహ నిర్లిప్తత నికన్
ఈశాధీశు డౌనిన్
ఈసడింప, ఛీత్కరింప, చాటించి, చాటెదన్,

రచయిత్రి: శ్రీమతి సరస్వతీగిరి

ఆగింది. ఆ గుడ్డి మనిషి నన్ను వదలి పారిపోయాడు. పార్సెల్సు మీదగా కారుకేసి కాలు జారి పడిపోయాను.

* * *

ఆ సమయానుకూల రక్షణ తర్వాత దెబ్బతిన్న నా నరాలని సరిదిద్దుకోవడానికి సెలవు తీసుకుని చాలరోజులే వెళ్ళిపోయాను. నాలుగురోజుల క్రితమే వచ్చాను.

ఆ సాయంత్రం. సంధ్యా సమయాన్న జాగ్రత్తగా నదీతీరాన్న వ్యాహ్యాళికని వెళ్ళాను. తుఫాను ఉధృతంనుంచి అప్పుడే కోలుకుంటున్నాం. నేల చాలా తేమగా జారుడుగా ఉంది. నది నిండుగా బురదతో ప్రవహిస్తోంది. సాధారణంగా ఆ ప్రదేశాన్ని ప్రశాంతంగా గేదెలు గడ్డిని మేస్తూండేవి. దానికి ఇప్పుడిది పూర్తిగా వ్యతిరేకం.

ఒంకర టింకరగా, పడుతూ లేస్తూ ప్రవహిస్తున్న నీటిని చూస్తున్న నేను, గుడ్డివాని కర్ర నా వెనకాల టకుమనటం విని హఠాపుడిగా వెనక్కి తిరిగాను.

'దయచేసి నాకు దారిచూపుతారా? నేల బాగా జారుతోంది. నదికూడా చాలా దగ్గరగా వుంది' అన్నాడు.

అతడు నన్ను చూసాడా? లేక నేనున్నానని ఊహించాడా?

నేను భయపడ్డాను. చీరకుచ్చెళ్ళు [illegible]కుని పరిగెత్తాను.

నన్ను ఏది ఆపిందో తెలవదు. కానీ ఆగాను. ఆయాసపడుతూ వెనక్కి తిరిగాను.

భయంతో నిశ్చేష్టురాలై నిల్చాను. అతనికాలు జారింది. చేతులుజాపి ఆడిస్తున్నాడు. ఒక్కోక్షణానికీ జారి జారి నదిలో పడిపోతున్నాడు.

అతను నిజంగా గుడ్డి వాడేను. వెనక్కి పరిగెత్తాను. అరుస్తూ, పిలుస్తూ పరుగెత్తాను. నాకేకలు అతని భీతావహ కేక

...తో కల్సి వదిలిలాం చప్పళ్ళ కంటేనూ సముద్రపు ఘోషకంటె గట్టిగా వినపడ్డాయి.

అతన్ని నది సముద్రంలోకి తీసుకు పోయింది. నేను ఈదనేరను.

మిగతాదంతా అయోమయమైన జ్ఞాప

నేను అపరాధిని

కాలు. పోపాతకుడా నువ్వే బాగా ఊహించుకోగలవు. అగ్నిప్రమాదం తర్వాతగానీ, వరదల తర్వాతగానీ జనం గుంపులుగా చేరితే ఎలావుంటుందో నువ్వు జ్ఞాపకం చేసుకుంటే నీకే తెలుస్తుంది— నేను వచ్చీరాని— భాషతో దాన్ని చెప్పేకంటేను.

కానీ ఈ పాపిష్టి ఆత్మ తనవల్ల జరిగిన అన్యాయం చూస్తూ ఎంత బాధతో ఒక సాక్షిగా నిలబడిందో, అది పడ్డ వేదనంతా నువ్వు అర్థం చేసుకోగలవా? ఆ వేకవేల ప్రశ్నలకు ప్రధానసాక్షిగా సమాధానాలు చెప్పాల్సి వచ్చింది. హీరోయినులాగా ఊరూపేరూ లేని గ్రుడ్డివాడిని చచ్చి పోతూంటే రక్షించటానికి జనం పొగుడుతూంటే దానికి అనర్హురాలనని తెల్సి నే పడ్డ వేదనని అర్థం చేసుకోగలవా ?

అయ్యో ! వాళ్ళకే ఈ హీరోయిను అంతసేపూ అక్కడే వుండి, ఆ నిస్సహాయుని నిర్దయగా వదిలేసిందని తెలిస్తే హంతకిగా మార్చెయ్యరూ ?

ఆ రాత్రంతా రక్షకదళం,—గజ ఈతగాళ్ళూ అగ్నిమాపకదళం .. అతనికోసరం వెదికారు. నది అంతా తిరగతోడారు. ఆ చోటంతా దీపాలతో వెలిగి పోయింది.

ప్రార్థించడం కూడా చేతగాక ఆ రాత్రంతానదీ తీరాన్నేచూస్తూ కూర్చున్నాను.

కానీ ఈ రాత్రి. ఈ రాత్రి నేను ఒకర్తినే ఒంటరిగా వున్నాను. నేనేమీ చెయ్యనేరను.

పున్నమి చంద్రుడు మెరుస్తున్నాడు. బాల్కనీలో నిల్చుని, తెల్ల మేఘం తునక తీరికగా పయనించటం చూసాను. ఆ పెద్ద రావిచెట్టు నిశ్శబ్దంగా నిల్చుంది. ఒక్క ఆకైనా కదలటం లేదు. నా అపరాధం నా ఆత్మమీద నిల్చినట్లుగానే తేమగా వున్న గాలి బరువుగా నిల్చుంది.

నేనీకథ ఎవరికి చెప్పుకోను? ఆ కేకల నుంచి ఎలా పారిపోగలను? నా నీడనుంచి— నానుంచి,—నేనే ఎలా తప్పించుకోగలను.

దూరంగా నీటిమీద వెలుతురు మిణుకు మిణుకుమంది. నా మనస్సాక్షిలో కూడా ప్రకాశించింది.

రేపు నేను 'సెయింట్‌లూయి ఇన్స్టిట్యూట్ ఫర్‌బ్లయిండ్'కి వెళ్ళి గ్రుడ్డి నింగులేని ఆడది వారి పనులలో సహాయం చెయ్యవచ్చేమోనని కనుక్కుంటాను. ఎక్కడైనా నాకు ప్రశాంతత లభిస్తుందంటే అది అక్కడే దొరుకుతుంది. ●


తల నొప్పా?
అనాసిన్
నొప్పి నివారణకు ఉత్తమమైనది. ఎందువలనంటే
అది బలీయమైనది మరియు సురక్షితమైనది.
జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.
అనాసిన్
భారతదేశపు
ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి

4 విధాలుగ పని చేస్తుంది
Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.
A-43A

మీకు.... మీ ముఖ్య స్నేహితులకు
Alladin
COLD DRINKS


తయారు చేయువారు
ఖాన్ బహదూర్ అహమ్మద్ అల్లాడిన్ అండ్ కంపెని
72, సరోజినిదేవి రోడ్డు, సికిందరాబాద్-3 (ఆం. ప్ర.)



పూర్ణ ఆర్ట్ పిక్చర్స్

కూతురు-కోడలు

దర్శకత్వం: పి. లక్ష్మీదీపక్ సంగీతం: కె.వి. మహాదేవన్

నిర్మాతలు: అట్లూరి పూర్ణచంద్రరావు - యం. చంద్రశేఖర్

శ్రీఫిలింస్

DEVI

Kalaniketan

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

వి. ఆర్, నారాయణపల్లి

స్త్రీ చిన్న తప్పు చేసినా నేరెత్తి, చూపె సమాజం పురుషుడు ఏ పని చేసినా సమర్థిస్తుంది ఎందుచేత ?

అనాదిగా వస్తున్న అలవాటుచేత. తరతరాలుగా పురుషుని భోగద్వేషాలకి బలి అయిపోయిన స్త్రీల వ్యక్తిత్వం — ఈనాటికి తిరిగి తలెత్తుతుని చూస్తుంది. ఆ ప్రయత్నంకూడా హర్షించలేని వారు కొందరు దాన్ని తప్పుగా అంచనా వేస్తున్నారు.

కె. హెచ్. బి, ఏలూరు

వినండీ కె. ఆర్. ఎల్‌గారూ మా చెల్లాయికి మీ పేరే పెట్టాం. అది వల్లగా లావుగా పొట్టిగా వుంటుంది. కొంపతీసి మీరుకూడా...

కొంపతీయ్యడ మెందుకు...నిజంగానే నేనుకూడా. నేను రెండు సంవత్సరాలప్పుడు బండగా మొద్దుగా ఉండేదాన్నిట. బండరాము చిలక, వెర్రిబిత్తి యిత్యాది ముద్దుపేర్లు పెట్టి అనందించేది మా అమ్మమ్మ. మా తాత వాలో కొంత రసికత చూశాడో ఏమో అయినాపురపు సత్యమ్మ అని మెచ్చుకునేవాడు. కాలం గడవను కాలేజి నాటికి అగ్గిపుల్లా సెల్ల గడ్డిలాగా గాలికి పడిపోయేలా ఉండేదాన్ని. ఇప్పుడు మళ్ళా — మేడువులాగా హాయిగా జీవితపు ధక్కాముక్కీలకి నిలిచేలా తయారయ్యాను. అంచేత మీ చెల్లెల్ని వెక్కిరించకండి. ఏపుట్టలో ఏపాముందో కదా!

శ. పి. ఎస్. ఆర్, గుంటకల్

ఒక మగవానివేత ఉరితాడు వేయించుకున్న అతడాపైనే భార్య అంటారు. మీ అభిప్రాయం ?

ఎవరి చేతి తాడుకి వారి మహిమ వుంటుంది తమ్ముడూ. అందుచేత ఏచేతితాడు ఎటువంటిదో చూసి నీ భార్యనడగాలి.

పి. పి ఆర్, రట్నాం

స్వార్థపరులు అనగా ఎవరు?

తమ సుఖం మంచి చెడ్డలు చూసుకున్నాక కూడా పైవాడి మంచి చెడ్డం గురించి ఆలోచించని వాళ్ళు.

ఎమ్. ఎస్, గూడూరు

త్రికరణశుద్ధి, సత్ప్రవర్తన, సౌశీల్యము —వీటితో స్త్రీకి ఏమైనా సంబంధం ఉందా ?

ఉంది. స్త్రీకేగాదు. పురుషునికి కూడా వీటితో చాలా దగ్గర సంబంధం ఉంది. అవి స్త్రీలో ఎంత ముఖ్యమో పురుషునిలోను అంతే ముఖ్యం.

వి. ఆర్. ఆర్, జోగిపేట

మీరు చెప్పే నీతులన్నీ ముందు మీరు అసలు పరుస్తున్నారా? లేక పాఠకులకు చెప్పి ఊరుకుంటున్నారా?

ఏం ఎన్ని నీతులు చెప్తే ఏమిటి? అయినా యింట గెలిచి కదా రచ్చ గెలవాలి? ఆచరించని కబుర్లు ఎన్ని చెప్పినా నోటిమాటగా తేలిపోతాయి తమ్ముడూ. నేను ఆచరించలేని ఘనకార్యాలు చెప్పు మాడను నేను. నమ్ము.

జి. కె. ఎస్, కర్నూలు

...యివ్వడు కూడా అందుకేనా లేక మరోక రచయిత్రి అన్నట్టు మీ విజ్ఞానాన్ని తంచి యివ్వడానికి యిస్తున్నారా ?

అంత పంచి యిచ్చేటంత విజ్ఞానం లేదు బాబూ, మీతో నేనూ విద్యార్థి నేర్చుకోలనేమోనని చూస్తున్నాను. ఆ రచయిత్రి ఎవరో మహానుభావురాలు. నా చోరులు చెప్పండి. ఆ చిరునామా చెప్తే ఆమె పంచే విజ్ఞానం కాస్త నేనూ కొంగున మూట కట్టుకుంటాను!!

సి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

ద్వేషంతే స్త్రీలో ప్రేమ వుంటుందా మేడమ్?

ప్రేమ ద్వేషం లోంచే పుడుతుంది. అందుకే ప్రేమ ద్వేషంగా మారడం అంత సులువు!

డి. ఎస్. ఎస్, సూళ్ళూరుపేట

'ఆకాశంలో ఎగిరే శవం'లాంటి వార్తల మీద మీ అభిప్రాయం ఏమిటి ?

అలాంటి వంటే చెవి కోసుకుంటాను నేను. అది చదువుతున్న క్షణం పాటైనా మనం చూసిందే ప్రపంచం, మనం చదివిందే విజ్ఞానం, మనకు తెలిసినదే వార్త అనుకోవడం జరుగదు. అవునా?

జి. వి. ఆర్. ఆర్, మచిలీపట్నం

మీమీద మీ అభిప్రాయం ఏమిటి ?

ఎప్పుడూ 'అడుక్కో' లేదు! (అయినా చాలా ఇద్దైనదాన్ననే అనుకుంటూ వుంటాను. స్వీయాభిప్రాయమైనా గొప్పగా ఉండకపోతే బతకడం ఎలా?!)

ఎమ్. కె. ఎల్, బరంపురం

దసరాబులోడు పై మీ అభిప్రాయం ?

అసలు దసరాబుల్లోడు రాజేంద్రప్రసాదే వారి చేతికి ఎముక లేదు. అందుకే అంత దసవత్తరమైన పాటలు దేశం వింటుంది.

సుధ, హైద్రాబాదు

అడిగానని అనుకోవద్దు, చెప్పకుండ దాటెయ్యొద్దు. ఆరుద్రగారు గెడ్డం పెంచడంలో గల రహస్యం ఏమిటండీ!

ఏం? అందంగాలేరా? చిన్నసైజు హెమ్మింగ్‌వే లాగా!

వై. ఎ. ఎస్. ఆర్, విజయనగరం

ఏ వస్తువు కోరితే అదే దూరం అవుతుంది. ఎక్కడకు వెళ్ళినా నిరాశ, నిస్పృహా ఎదురవుతున్నాయి...

అవును మరి. మీ వెంట వెళ్ళేది నిరాశేగా! నిరాశకు విరుగుడు పరిశ్రమించడం. నిరాశ నిస్పృహా లని సాయం తీసుకుని వెడితే ఫలితం ఎప్పుడూ బాగుండదు.

పి. వి, హైద్రాబాదు

ఆశకు ఊహకు గల తేడా ఏమిటి?

ఆశ మనస్సుకు సంబంధించినది. ఊహ బుద్ధికి సంబంధించినది. ఊహ బలపడి ఆశగా ఆశ బలపడి కోరికగా మారవచ్చు.

జి. ఎమ్. ఆర్, కాకినాడ

నా కోరిక ఒక్కటీ తీరడం లేదు. ఏం చేయాలి ?

తొందరపడకు తమ్ముడూ, ఆగేవాడికి ఆలస్యంగానైనా అన్నీ వస్తాయి!

కె. పి, వాల్తేరు

అందనివాడని అందుకోలేని దాన్నని తెలిసి కూడా నా సర్వస్వాన్ని అర్పించేశాను. ఇప్పుడు ఏమిచేయలేక పిచ్చిదాన్నయి పోతున్నాను. ఏం చేయాలి ?

ఎక్కడుంది ప్రశాంతి? అది అన్వేషణ ప్రారంభించాలి!

పి. ఎస్. వి, రూర్‌కేలా

కవిత్వానికి కావలసినది అగ్గిపుల్లా ? నిప్పుబిళ్ళా ?

ప్రస్తుతం వస్తూన్న కవిత్వాన్ని పరిశుభ్రపరచడానికి కావలసింది సబ్బు బిళ్ళే సోదరీ!

జె. ఎ. ఆర్, డెంకనాల్, (ఒరిస్సా)

రామలక్ష్మిగారూ అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారంటారు. అయితే ఆడపిల్లల తల్లితండ్రులు అందరూ ఎన్నో అబద్ధాలాడే వుంటారన్నమాట ?

అసలు తల్లితండ్రులు కాదు. ఒక్క తల్లే అబద్ధాలు ఆడి వుంటుందంటారు— మగవాళ్ళు!

పి. వి, కొత్తపేట

సినిమాలు చూడ్డంవల్ల లాభమా ? నష్టమా?

ఎవరికి?!

సినిమా



శోభన్‌బాబు రివాల్వర్‌లో గుళ్ళు లేవనా రంగారావు ఉద్దేశ్యం?
'దెబ్బకుఠా దొంగల ముఠా'లో ఒక దృశ్యం.

చిత్రసమీక్ష :

దెబ్బకుఠా దొంగలముఠా

ఒక గ్రామంలోని జమీందారు కుటుంబాన్ని ఓ రాత్రివేళ దొంగలముఠా ఛిన్నాభిన్నం చేసి ఆ కుటుంబ సభ్యులందర్నీ చంపేస్తారు. కాని, జమీందారు చిన్నకొడుకు ఆరేళ్ళవాడు — ఆ దొంగల కళ్ళబడకుండా తప్పించుకుని, వాళ్ళు చేసిన ఘోర కృత్యాలను కనులారా తిలకించాడు.

అన్యాయంగా తమ కుటుంబాన్ని సర్వనాశనం చేసిన ఆ దొంగలముఠాపై ప్రతీకారం తీర్చుకోవాలన్న కసి ఆ పసివాడు ప్రతాప్‌లో మొలకెత్తుతుంది. అప్పట్నుంచీ వాడు పిస్తోలు కాల్పులు, గుర్రపుస్వారీలు నేర్చుకుంటూ పెరిగి పెద్దవాడవుతాడు.

దొంగలముఠాలో ఒకడయిన గంగూ — మిగిలిన వాళ్ళందరి వలెకాక, కొన్ని నియమాలకు, నిజాయితీకి కట్టుబడిన మనిషి. తనను ఎదిరించాడనే నెపంతో గంగూను — ముఠానాయకుడు జగ్గా పోలీసులకు పట్టించాడు. పదిహేనేళ్ళ కారాగారజీవితం అనుభవించి బయటకు వచ్చిన గంగూతో చేతులుకలిపి తన తల్లిదండ్రుల్ని దారుణంగా చంపిన జగన్నాథం (జగ్గా) ముఠాని ప్రతాప్ ఏవిధంగా మట్టుపెట్టిందీ విశదీకరిస్తుంది ఈ చిత్రకథ.

గంగూగా యస్. వి. రంగారావు, ప్రతాప్‌గా శోభన్‌బాబు, అతని ప్రేయసి బిజిలీగా వాణిశ్రీ; జగ్గాగా ముక్కామల, ఫూల్‌షాగా రాజనాల, ముల్లుగా త్యాగరాజు నటించారు. హాస్య భూమికలను రాజబాబు, సంధ్యారాణి పోషించారు.

శ్రీ డి. యల్. నారాయణ నిర్మించిన ఈ చిత్రానికి టి. శంకర్ సంగీతం, కన్నప్ప ఛాయాగ్రహణం నిర్వహించారు. పురాణం సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో తయారయి — మే 20 న జ్యోతి పిక్చర్స్ ద్వారా విడుదలయి ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రదర్శింప బడుతున్నదీ చిత్రం.

— మోహన్‌కుమార్ ●

సందడిలేని స్టుడియోలు

మండుటెండల ప్రభావం విపరీతంగా వుంది. ప్రముఖ నటీనటులు చాలామంది విశ్రాంతికోసం వెళ్ళడంవల్ల, స్టుడియోల్లో షూటింగులు స్తంభించిపోయాయి. ఎప్పుడూ సందడిగావుండే ఏ. వి. ఎం. స్టుడియో కూడా యీ సీజన్‌లో నిశ్శబ్దాన్ని చోటు చేసుకుంది. ప్రముఖ నటుడు శివాజీ కొడైకెనాల్‌కు రెస్టు నిమిత్తం వెళ్లారు. ఆయన విశ్రాంతికోసం వెళ్ళడం యిదే మొదటిసారట. ఎం. జి. ఆర్. మైసూరుకు అవుట్‌డోర్ షూటింగుకోసం వెళ్ళారు. ఆయన వెంట నాగేష్, మంజుల కూడా వెళ్ళారు. హీరో నాగేశ్వరరావు, జమున, కాంచన మారిషస్‌లో వున్నారు. వాణిశ్రీ, శోభన్‌బాబు అవుట్‌డోర్‌కు వెళ్ళారు. తెలుగు, తమిళనటుల్లో చాలామంది మద్రా



'మా ఇలవేల్పు'లో కె. ఆర్. విజయ.



కోపమా, ఆశ్చర్యమా, విచారమా? 'నేనూ మనిషినే'లో కాంచన, గుమ్మడి.

సినిమా

మిలో లేదు. అందుకే స్టూడియోల్లో సందడి లేదు.

నిర్మాత అవస్థ

ప్రస్తుతం ఆచరణలోవున్న సెన్సారు పద్ధతి మూలాన కొన్ని లక్షలు ఖర్చుపెట్టి చిత్రం నిర్మించి, సెన్సారుకు పంపిస్తే, అక్కడ అనవసరమయిన అంశాలను విధిస్తున్నారు. చిత్రాన్ని యిక్కడ సెన్సారు చెయ్యలేము, బొంబాయి వెళ్ళి చూపించండి, అని అంటున్నారు. నిర్మాత తన చిత్రాన్ని సకాలంలో విడుదల చేయలేక, నానా అవస్థలకు గురి కావలసి వస్తోంది.



ఏవో ఆలోచనల్లో నాయికా నాయకులు 'కళ్యాణమంటపం' చిత్రంలో కాంచన, శోభన్‌బాబు.

నష్టంతో నడుస్తున్న స్టూడియో

హైదరాబాదు సారధి స్టూడియో నష్టంతో నడుస్తున్నట్లు తెలుస్తోంది. నెలకు 20 రోజులు మాత్రమే షూటింగు వుంటుంది. మిగతా 10 రోజులు ఖాళీగా వుంటుంది. అదీగాక ఒక షిఫ్టువర్కు మాత్రమే జరగడంవల్ల, వర్కర్సకు చాలినంతపని వుండడం లేదు. ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ జప్తు బడింది. నాగేశ్వరరావును హీరోగా పెట్టుకునే నిర్మాతలు మాత్రమే సారధిలో షూటింగు జరుపుతున్నారు. మిగతా వాళ్ళు రావడంలేదు. మద్రాసులో షూటింగుకు, హైదరాబాదు షూటింగుకు షుమారు లక్షన్నర వ్యత్యాసం (హైదరాబాదులో ఎక్కువ) కనిపించడంవల్ల, మద్రాసు నిర్మాతలు, కొత్తగా సినిమా తీసే వాళ్ళు హైదరాబాదుకు వెళ్ళలేక పోతున్నారు. మద్రాసునుండి హైదరాబాదుకు వచ్చే ఆర్టిస్టులందరికీ విమానం చార్జీలు, హోటల్ లాడ్జింగు యేర్పాటు చెయ్యవలసి వస్తోంది. ఇదంతా భరించడమంటే మాటలా? అందుకే సారధికి సరిపడ్డ పని దొరకడం లేదు. నష్టంతో నడిచినా, క్రమశిక్షణాబద్ధంగా స్టూడియో వ్యవహారాలు జరుగుతూ వున్నాయి. మన ప్రభుత్వం శ్రద్ధ వహించి. ఫిలిమ్ పరిశ్రమ భాగ్యనగరంలో దినదిన ప్రవర్ధమానం గావడానికి పూనుకుని, నిర్మాతలకు లాభసాటిగా వుండే పథకాన్ని పెడితే, చాలామంది హైదరాబాదుకు వచ్చి చిత్రాలను నిర్మిస్తారు.

మూడుతరాల కథ

కళ్యాణం, కళ్యాణం అని కలవరించి, కొండంత ఆశతో మాంగల్యాన్ని యెదురు చూసి, కళ్యాణం గాకుండానే కళ్యాణమంటపంలో అసువులు బాసిన ఒక కన్నెపిల్ల కరుణామయ విషాదగాధయే మధు మూవీస్ వారి 'కళ్యాణ మంటపం' చిత్రం.

మూడు తరాలకు చెందిన ఒక వేశ్య కుటుంబానికి సంబంధించిన కథయే 'కళ్యాణ మంటపం' మొదటితరం రంగనాయకి వ్యభిచారాన్ని వృత్తిగా పరిగణించి, ఆ వృత్తిని తన జీవనభృతిగా యెంచి

స్వతంత్రించి కొనసాగించాలనే పట్టుదలతో జీవించింది రెండవతరం అన్నపూర్ణమ్మకు వ్యభిచారం అంటే చెడ్డ అసహ్యం. అయినా పరిస్థితుల ప్రభావానికి తలవొగ్గి, తన కడుపు పంట భవిష్యత్తు ఉద్దేశించి ఆమె ఎంతకు వ్యభిచారానికి బానిస అయింది. ఆమె కడుపులో పండిన మూడవతరం అమ్మాయి మాంగల్యధారణ కోసం ధన ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి, వేశ్యలు కూడా స్త్రీలే, వాళ్ళకూ నీతి నియమాలు వుంటాయి అని నిరూపించి నిర్యాణమయింది. ఈ సమస్యాత్మక చిత్రాన్ని దర్శకుడు మధుసూదనరావు సంచలనం కలిగించే రీతిలో చిత్రీకరించారు. పటువయిన మాటలను బొల్లిముంత, వసంతైన పాటలను ఆదినారాయణరావు, కన్నుల పండువయిన ఛాయను వెంకటరత్నం, నేర్పుగా సమకూర్చగా సత్యం సమకూర్చిన 'కళ్యాణ మంటపం' చిత్రం హృదయమున్న ప్రతి స్త్రీని పురుషుణ్ణి ఆయస్కాంతంలాగా ఆకట్టుకుంటుంది.



చెల్లెలిని ఓదారుస్తున్న అన్నయ్య 'కూతురు కోడలు' చిత్రంలో గీతాంజలి, శోభన్‌బాబు

తిరిగివచ్చిన చనిపోయిన వ్యక్తి

రాజా రాధలకు పెండ్లి నిశ్చయమై ముహూర్తం పెట్టబడింది. పెండ్లి సంరంభంతో రాధ తన మనోనాథుడితో జరుగబోయే వైవాహిక జీవితాన్ని గూర్చి తియ్యటి కలలు కంటూ వున్న ఆనంద సమయంలో, రాజా చనిపోయాడన్న ఘోరవార్త పిడుగు పడ్డట్టయింది. రాధముఖం వెలవెలపోయింది. రాజా అంత్యక్రియలు రాధచేత చీరెలు తో. తులు యిప్పించే ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో రాజా ప్రత్యక్షమయ్యాడు. అతన్ని చూచి అందరూ విస్తుపోయారు. చనిపోయిన రాజా మళ్ళీ ఎలా వచ్చాడు? వీడెవడో మోసగాడు, అని అందరూ అనుమాన పడ్డారు. రాజామాత్రం జంకుగొంకు లేకుండా మేడపైకి వెళ్ళాడు. రాధ పరిస్థితి అయోమయంగా పరిణమించింది. అందుకే మనశ్శాంతికోసం ఇలా ఆరు బయట



గెలవండి!

వినోదా ట్రేడర్స్. (Regd. No 51) తణుకు (AP)

రు. 35,000

ఆల్ కరెక్టుకు రు. 25,000
1, 2, తప్పులకు రు. 7,000
కన్సొలేషన్ బహుమతులు రు. 3,000

(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య పోటి) పోటీ నెం. 14

ముగింపు తేది 16-6-71 డిక్లరేషన్ 22-6-71 (ఆంధ్రప్రభ, జ్యోతి డైలీలలో)

ఎంట్రీ రుసుము రు. 1/- 5 ఎంట్రీలు రు. 4/-లు 12 ఎంట్రీలు రు. 9/-లు

ఆధారాలు

1) ఆడదానికి ——— కావాలి (తోడు / అండ)
2) ——— శరీరం వచ్చింది (పుట్టుకతో / ఇష్టంతో)
3) ——— వాళ్ళది (ఎవరిష్టం / ఎవరి అంతస్తు)
4) శ్రీహర్షుడు ——— (మహాపండితుడు / మహాకవి)
5) స్త్రీ ——— అన్నారు (అబల / శక్తిస్వరూపిణి)
6) విజ్ఞాన శిక్ష ——— (మానసికం / అనుభావము)
7) మానవులు ——— (పనసదాసులు / ఆశాజీవులు)
8) మానవుడు ——— కావిన (పరిస్థితులకు / ఆవేశాలకి)
9) మనిషికి ఎప్పో ——— ఉండడం సహజం (ఆశయాలు / ఆశలు)
10) ——— ఎలా వుంటే అలా జరుగుతుంది (విధివిలాసం / విధివ్రాత)
11) కళ ——— (స్వార్థరహితమైనది / నిస్వార్థమైనది)
12) ఆత్మీయులతో ——— వేదన తగ్గుతుంది (చెప్పుకుంటే / పంచుకొంటే)
13) ఈ రోజుల్లో సినిమా కూడా ఒక ——— (వ్యాపారమే / పరిశ్రమే)
14) శ్రీరాముణ్ణి కైకేయి అడవులకు పంపి ——— చేసింది (అరాధ్యదైవాన్ని, అనురక్తి)

నిబంధనలు:—(1) తెల్ల కాగితముపై పదములు వ్రాసి M. O. తోడు లేదా క్రాసు చేయని I. P. O. గాని జతపర్చి పంపవలెను. (2) ఒకరు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ఎన్ని బహుమతులైనా గెల్వవచ్చును. అందరికంటె ఎక్కువ ఎంట్రీలు పంపినవార్కి మొదటి కన్సొలేషన్ బహుమతి రు. 2000—లు, ద్వితీయ బహుమతి రు. 1000—లు ఇవ్వబడును. (3) ఒకరికంటె ఎక్కువ విజేతలున్న బహుమతి మొత్తం సమానముగా పంచబడును. (4) మేనేజిమెంటువారిదే తుది నిర్ణయం. వివాదములు తణుకు కోర్టులో పరిష్కరించాలి (5) రద్దయిన (లేట్) వాడిన పదమే సరియైనది. (6) ఆక్షేపణలు ఉన్నచో ఫలితములు పడిన 10 రోజులలో రు. 10/—లు పంపుతూ మాకు తెలియపర్చాలి ఆక్షేపణలు నిజముకానిచో రు. 10/—లు కోల్పోదురు. (7) ముగింపు తేదినాడు కూడ ఎక్స్‌ప్రెస్ డెలివరీలో ఎంట్రీలు పంపవచ్చును. అలా పంపినవి మా ఆఫీసుకు తేది 18—6—71 నాటికి చేరవలెను. (8) విజేతల లిస్టు తదుపరి ఎంట్రీ ఫారములు కావలసినవారు వ్రాసిన పోస్టు కవరు జతపర్చి పంపవలెను. (9) మీ ఎంట్రీలు, మనియార్డర్లు క్రింది అడ్రసుకే పంపండి.

వినోదా ట్రేడర్స్, (గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 51), తణుకు, ప. గో. జిల్లా

దగ్గరేస్తున్న నదీ తీరానికి వెళ్ళింది అక్కడా ప్రత్యక్షమయ్యాడు రాజా! వచ్చి పూరు కున్నాడా? రాధను అల్లరి చెయ్యడానికి పూనుకున్నాడు.

'బిరి బిరి వీరని బుగ్గలదానా
చెంపకు చారెడు కన్నులదానా
మరచిపోయావా! నువ్వే
మారిపోయావా! అయ్యోమారిపోయావా'

కొసరాజు వ్రాసిన ఈ పాటకు ఘంటసాల నీత చలపతిరావు పాడించారు. రాజాగా నాగేశ్వరరావు, రాధగా జమున అభినయించారు. పై సన్నివేశం విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి 'శ్రీమంతుడు' చిత్రంలో కనిపిస్తుంది. జి రాధాకృష్ణమూర్తి నిర్మించిన ఈ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు.

షేష్‌మహల్‌లో వాణిశ్రీ డ్యాన్సు

అది ఒక అధునాతనమయిన షరాబు వ్యక్తులు వచ్చే హోటల్ పేరు 'శేష్ మహల్'. అక్కడికి వచ్చేవాళ్ళందరూ పైకి పెద్ద మనుషుల్లాగా కనిపిస్తారు కోటీశ్వరుడా లేక అక్రాధికారియా అనేడి భ్రాంతిని కలిగించే విధంగా వుంటుంది వాళ్ళ వాలకం ప్రతిరోజూ అక్కడ డ్యాన్సు ప్రోగ్రాము తప్పనిసరిగా వుంటుంది. ఒక రోజు టిప్‌టాప్‌గా డ్రస్‌చేసుకున్న శోభన్ 'శేష్‌మహల్'కు వస్తాడు. అతగాడ్ని తన అందచందాలతో, ఆటపాటలతో అలరించడానికి పూనుకుంటుంది వాణిశ్రీ

సినిమా

'చీర్స్! చీరియో, టాటా
కన్నులనిండా కైపులువుంటే నోఫియర్
మై డియర్, కం నియర్
వెన్నెలకన్నా వెచ్చని హాయి ఐయాం
హియర్'

అంటూ శోభన్‌బాబును తన హృదయానికి హత్తుకునే సమయంలో 'కట్' అన్నారు దర్శకుడు లక్ష్మీదీపక్ ఈ దృశ్యం ఫల్గుణా వారి 'జగత్ జెంత్రీలు' చిత్రంలో కనిపిస్తుంది ఏక్నామేశ్వరరావు, రాఘవలు నిర్మిస్తున్న ఈ క్రయిమ్ థ్రిల్లర్‌కు దాసరి నారాయణరావు కథకుడు కోదండపాణి సంగీత సారధి కన్నప్ప ఛాయాగ్రాహకుడు

* * *

ఇటీవల వాణిశ్రీ డి వి ఎస్ ప్రొడక్షన్స్ చిత్రంలో ఒక జావళి పాటకు చేసిన నృత్యాభినయానికి, ఫల్గుణావారి 'జగత్ జెంత్రీలు' చిత్రంలో చేసిన వెస్టరన్ డ్యాన్సుకు గల తారతమ్యాన్ని, తన అభినయ చాతుర్యంతో అద్భుతంగా పోషించింది నటిగానేగాక నర్తకిగా కూడా వాణిశ్రీకి ప్రేక్షకుల్లో మంచిపేరు వస్తుంది.

బిడ్డకోసం

ఇంజనీరు శేఖర్ అనురాగమయుడైన భర్త ఆతనికి అన్నివిధాలా అనుకూలవతి. ప్రేమమూర్తి జానకి సిరిసంపదలకు



'భాగ్యవంతుడు'లో ఒక సన్నివేశం. చంద్రకళ, చంద్రమోహన్‌లు.

కొదవలేని వాళ్ళకు సంతానాన్ని ప్రసాదించలేదు భగవంతుడు. అదే కొఱత ఆ దంపతుల మనోవ్యథకు కారణమైంది.

వంశోద్ధారకుడికోసం అరాటపడే భర్త కోసం జానకి మహా త్యాగం చేసింది ఫలితంగా జానకి చెల్లెలు శాంత శేఖర్ జీవితంలో ప్రవేశించింది. ఆనందమయులయిన ఆ ముగ్గురి మధ్య విధి భయంకరమైన మంటి గుండాన్ని రేకెత్తించింది

ఆద్యంతం నవరసభరితమైన సన్నివేశాలతో, హృదయాన్ని కరిగించి కన్నీరు కార్పించే కరుణామయ సంఘటనలతో, కడుపుబ్బ నవ్వించే హాస్య ఘట్టాలతో రూపొందింది విద్యోదయా ఫిలిమ్స్ వారి 'బిడ్డకోసం' చిత్రం చిత్రంలోని ముఖ్య పాత్రలను శివాజీ, కె ఆర్. విజయ, నాగేష్, పద్మిని, మనోరమ పోషించారు. ఈ చిత్రానికి మహోదధి సంభాషణలను, మహాదేవన్ సంగీతాన్ని, భీమ్‌సింగ్ దర్శ

సినిమా డైరీ

● ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి కలర్‌చిత్రం షూటింగు జూన్ 7న హైదరాబాదులో ప్రారంభమవుతుంది తాతినేని రామారావు దర్శకుడు.


● మాధవీకంబైన్స్ నిర్మించిన 'సుపుత్రుడు' తమిళంలో నిర్మింపబడుతుంది నాయకుడు శివాజీ. మాధవన్ దర్శకుడు.

● పద్మశ్రీ పిక్చర్స్ కలర్‌లో నిర్మించనున్న సాంఘికచిత్రానికి జి బాలసుబ్రహ్మణ్యం కథకుడు, పి పుల్లయ్య దర్శకుడు

● విటలాచార్య నిర్మించిన క్రైమ్ చిత్రానికి 'పెళామ్‌లలిత' అని పేరుపెట్టారు. కె ఎస్ ఆర్. దాస్ దర్శకుడు

● సుభాషిణి ఆర్ట్స్ పిక్చర్స్ నిర్మిస్తున్న 'అదృష్టజాతకుడు' పదిరీళ్లు తయారైంది కె. హేమాంబరధరరావు దర్శకుడు

● కౌముదీఆర్ట్స్ పిక్చర్స్‌వారి 'పరగారాముడు' చిత్రానికి పేపరువర్కు జరుగుతూ వుంది


కుటుంబ సమేతంగా
చూచి ఆనందించండి!
LAKSHMI KALA CHITRA
లక్ష్మీ కళా చిత్ర వారి...
రైతుబిడ్డ
దర్శకత్వం: బి.ఎ.సుబ్బారావు
పంపిణీదారులు:
ఆంధ్ర: విజయా కంబైన్స్
సీడెడ్: బలరాం పిక్చర్స్
నిర్మాత: కోట్ల వెంకట్రామయ్య
నిర్వహణ: మేడా వెంకటరమణమూర్తి
సంగీతం: ఎస్.హనుమంతరావు
VIJAYA
studio



పేలూ—ఈపి—చుండ్రు
ఇవి మూడు
స్త్రీలకు గర్భశత్రువులు!
పిటిని స్త్రీలు
దగ్గరకు చేరనీయరాదు!
కానీ..
అవే స్త్రీలదగ్గరకు చేరితే
ఏం చెయ్యాలి?....
అశ్రద్ధ
చేశారా?
అందమయిన ఒత్తు అయిన
జుట్టు
మీకు అందకుండా రాలిపోతుంది!
అందుకే వాడండి..
లాజిన్
లాజిన్
వలన జుట్టు ఊడదు!
నోటికి, కండ్లకు తగిలినా
ప్రమాదంలేదు!
కళ్ళు, తల
మంటవుట్టవు!
చిన్న పిల్లలుకూడా
నిర్భయంగా వాడతగినది!
అందుకే నేడే ఒక లాజిన్
సీసా కొనండి!



డిస్ట్రిబ్యూటర్సు: శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు
కొవల్లె, వరంగల్, హైదరాబాద్,
విజయవాడ.

Geetha VIJAYA

సినిమా

కత్వాన్ని నిర్వహించారు. ఈ చిత్రం తమిళంలో వందరోజులు ప్రదర్శింప బడింది.

కేడీలకు కేడీ

డబ్బు పాపిష్టిది అన్నారు పెద్దలు. ప్రేమానురాగాలకు, అభిమాన ఆప్యాయత లకు శత్రుత్వాన్ని తెచ్చిపెట్టే శక్తి డబ్బుకు మాత్రమే వుంది. ఇదే యితి వృత్తాన్ని చిత్రంగా నిర్మించారు శరవణ కంపెనీవాళ్ళు. పేరు 'కేడీలకు కేడీ.'

డబ్బు లేనివాడికి జీవించడం ఎలాగ అనేది ఒకే బాధ. అదివున్నవారికి ప్రతిక్షణం ఒక ప్రాణగండం—అడుగడుగునా ఆపద తరుము కొస్తూనే వుంటుంది. ఎలాగ అని తెలుసు కోవాలంటే 'కేడీలకు కేడీ' చిత్రం చూడా ల్సిందే.

ఆదినుండి తుదివరకు వూపిరి పీల్చుకో నివ్వని సస్పెన్సుతో ఒకటిని మించి మరొ కటి వుత్సాహవంతమయిన సంఘటనలతో, హృదయాన్ని కదిలించే సన్నివేశాలతో, శరీ రాన్ని జలదరింపచేసే భయంకర పోరాటా లతో, గుండెలను పిండే వేగంతో వారి మొదటి చిత్రం 'ఎవరీ పాపాయి' కంటె మిన్నగా నిర్మించబడింది 'కేడీలకు కేడీ' చిత్రం. కుమారి రాణీపూర్ణచంద్ర నిర్మిం చిన యీ 'సెంటిమెంటల్ క్రయిమ్ థ్రిల్లర్'కు జంబు దర్శకుడు. చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రలను జయశంకర్, నాగేష్, ఎల్. విజయలక్ష్మి, రామదాసు, అశోకన్, తంగవేలు, సుందరాంబాళ్ పోషించారు.

కలర్ 'అనసూయ'

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్ ప్రయిసెస్ కలర్‌లో 'సతీ అనసూయ'ను నిర్మించారు. అనసూయగా జమున, నర్మ దగా శారద, అత్రిగా కాంతారావు, నారదు డిగా శోభన్‌బాబు నటించిన యీ పౌరా ణిక చిత్రానికి సముద్రాల రచయిత. అశ్వ నారాయణరావు సంగీత సారథ్యంలో గాయనీ గాయకులందరూ పాడిన అన్ని పాటలు కర్ణపేయంగా వుండడం యీ చిత్రంలో ప్రత్యేకత. బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో సర్వజన రంజకంగా తయారయిందీ చిత్రం.

— శ్రీనివాస్

పదునాలుగు వత్సరాలలో!
పదివేల మంది విద్యార్థులు!
చేరి, చూచి, విజయము పొంది
పెద్ద సంస్థగా పెంచారు

రవి కళాశాల
బ్రాడీపేట — గుంటూరు-2.

ఫస్టుఫారం నుండి డిగ్రీ తరగతుల వరకు శిక్షణ
అడ్మిషన్లు జూన్ 15 నుండి
క్లాసులు జూలై 1 నుండి

ఫోన్స్: 20917, 21192, 21545

పి. వి. ఎన్. ధన్, M. A.
డైరెక్టర్.

వివరాలకు ఒక కార్డు వ్రాయండి.

N. B:—హాస్టలులో సీటు కావలసినవారు ముందుగా రు. 50/— లు పంపిన మీకు, మాకు యిబ్బంది ఉండదు.

GEMINI—3/6-71-72

అలవాట్లు

(7వ పేజీ తరువాయి)

సమాధానాలిచ్చే విధానాలు అలవర్చుకోవడం సులభం. ఆరోగ్యానికి మంచివైన ఆటలు, నడక, వ్యాయామం వగైరా అలవాట్లు సాధించుకోవచ్చు. అలాగే ఆర్థికాభివృద్ధి పొదుపు అలవాటు, కాయకష్టము వగైరా అలవర్చుకోవచ్చును. మానసిక వికాసానికి, మంచి పుస్తకాలు చదవడం, వేళ ప్రకారం అన్నిపనులూ నిర్వహించుకోవడం, కొత్త విషయాలు తెలుసుకోడానికి ఆసక్తి అలవర్చుకోవడం సులభ సాధ్యం.

చెడ్డ అలవాట్లను, వివరించాల్సిన అవసరం లేనేలేదు. వీటిని తగ్గించే అలవాట్లను సాధించగలిగితే మంచిది. మత్తు పానీయాలు, సిగరెట్లు, కాఫీ వృధా వ్యయము, అనారోగ్యకర శారీరక అలవాట్లను అలవాటు చేసుకోవడం ఎంత సులభమో మానుకోవడం అంతకష్టం. కాని అట్టి అలవాట్లను మానుకునే అలవాటు నొకదాన్ని అమలు పెట్టడానికి ప్రణాళిక వేస్తే, మెల్లగా, అంచెలవారీగా చెడు అలవాటు నుండి మంచి అలవాట్లకు కొంత మార్పిడి (డైవర్షన్) చేస్తూ పూర్తిగా ఆపలేకపోయినా కొంత పరిమితి (లిమిట్స్)లోకి తీసుకు రావచ్చును.

మంచి అలవాట్లను అలవరచుకోవడం గాని, చెడు అలవాట్లను మానుకోవడం గాని మనస్ఫూర్తిగా ప్రయత్నించి సాధించి చూడండి తెలుస్తుంది!

మనము అలవాట్లకు బానిసలమైనాడు ము. విచక్షణ జ్ఞానము నశించి, వ్యక్తిగత స్వాతంత్ర్యం క్షీణించి అలవాట్ల ఆజ్ఞానుసారం జీవిత రథాన్ని నడిపించక తప్పదు. కాబట్టి అలవాట్లు మానవుని అభివృద్ధికి, మానసిక శారీరక వికాసానికి సాధన పరికరములై వుండాలి. అనగా అలవాట్లు మన స్వాధీనంలో వుండేటట్లు అలవరుచుకోవాలి గాని మనము అలవాట్లకు దాసులం కారాదు. ●



సుమారు 80 పై. విలువగల

ఉచితం

మీడియం సైజ్ కోల్గేట్ డెంటల్ క్రీమ్ ప్రతి

చార్మిస్ టాల్క్

పెద్ద డబ్బాతో

చార్మిస్ మీ మనోహరమైన రూపు ఇనుమడింప చేస్తుంది. ఇప్పుడు దీనితో కోల్గేట్ డెంటల్ క్రీమ్ ఉచితంగా లభిస్తున్నది. నేడే ఈ అపూర్వమైన అవకాశాన్ని వినియోగించుకోటానికి త్వర పడండి. సరుకు పరిమితం.



CHTP C. 16 TL



దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము హస్తప్రయోగము, అసంతృప్తి ఉబ్బసము (దమ్ము) బోదకాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి [illegible], చర్మ వ్యాధులకు పోస్టులు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ పి. కుమారస్వామి దేవర, ట్రావెలర్స్ బంగళా రోడ్, తెనాలి.

35 సం॥ అనుభవం

వరిబీజము బుడ్డలు బీజకుట్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

వివరములకు:


రావ్ అండ్ రావ్ ఆసుపత్రి

గౌలిగూడ నయబస్ డిపో ఎదురుగ, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆం.ప్ర

ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

ముఖ్యమైన వార్త

నేడు మొదలు నెలకు రు. 10 వంతున నెలసరి వాయిదాలలో ప్రఖ్యాతి పొందిన సరిక్రొత్త 1971 మాడల్ వెదర్‌ప్రూఫ్ విల్ పోర్టబుల్ 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు కొనండి. బంగారు వన్నె కాబినెట్‌లో కలర్ లైటు బిగింపబడినది. 5 ఏండ్ల హామీ. ధర రు. 260/—లకే తగ్గింపబడినది. కొనుగోలుదారు తమ పూర్తి పేరు సరియైన అడ్రసు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. పార్శిల్ ద్వారా పంపబడును.



WIRELESS CORPORATION. (WAPM) Gandhi Nagar, Delhi-31.

డాకూరాణితో ఇంటర్వ్యూ

'హలో రౌడీ ... సారీ, రివాల్వర్ రాణిగారూ, నమస్కారం!' అన్నాను.

'కౌబాయ్' డ్రెస్‌లో వాహినీలోని నాల్గవ ఫ్లోర్ బయట ఈజీచేర్‌లో రిలాక్స్ అవుతున్న కుమారి విజయలలిత ప్రతినమస్కారం చేస్తూ 'రండి, రండి! ఇపుడు నేను డాకూరాణిని!' అన్నది.

'హిందీచిత్రంలోగాని, నటిస్తున్నారా ఏమిటి?' అడిగాను ఆశ్చర్యంతో.

'అవును. రౌడీ రాణి చిత్రాన్ని హిందీలో డా. బాలకృష్ణ నిర్మిస్తున్నారు. ఇందులో కూడా నేనే నటిస్తున్నాను' అంది.

డా. బాలకృష్ణ అంటే మద్రాసు నగరంలో పేరుమోసిన వైద్యుడు. సినిమా ప్రపంచంలో వారికి ఆయన చిరపరిచితుడు. రౌడీరాణి చిత్రానికి దర్శకత్వం వహించిన కె. యస్. ఆర్. దాస్ ఈ హిందీ చిత్రానికీ దర్శకత్వం వహిస్తున్నారు.

* * *

రివాల్వర్‌రాణి చిత్రంలో కుమారి విజయలలిత — రౌడీరాణి చిత్రంకన్న ఎక్కువ 'రిస్క్' చేసి నటించింది. గుర్రపు స్వారీలోను, ఫైట్స్‌లోను ఎక్కడా 'డూప్' లేకుండా నటించింది అంటే ఆమె తెగువను అభినందించని వారుండరు.

* * *

ఈమాట నేనన్నపుడు అందుకు విజయలలిత నవ్వి 'మొదట్లో కష్టమనిపించింది కాని, అలవాటయి పోయింది గనుక యిపుడు అలాంటిదేమీ లేదు. లొకేషన్ షిఫ్టింగ్స్ జరుగుతున్నప్పుడు కూడా గుర్రంమీదే వెళుతున్నాను' అన్నది.



సాధారణంగా ఏ గ్లామర్ తారా ఇలాంటి వెర్సన్ చెప్పు 'కౌబాయ్' చిత్రాలలో నటించేందుకు అంగీకరించరు. విజయలలిత సాహసం చేసింది. ఆ ప్రయత్నంలో కృతకృత్యురాలయింది.

వాంప్ భూమిక నుంచీ, సెక్సీ నృత్యాలనుంచీ యిపుడు ఆమె తప్పుకున్నది. కథానాయిక అయింది. కౌబాయ్ తరహాకు చెందిన చిత్రాలలో మాత్రమే కాదు. 'కూతురు — కోడలు' వంటి సెంటిమెంటు కలిగిన కుటుంబ కథా చిత్రాల్లోనూ ప్రస్తుతం విజయలలిత కథానాయికగా సమర్థవంతంగా నటిస్తున్నది.

* * *

శక్తి సామర్థ్యాలు కలిగిన చక్కని నటిగా ఆమెను—ప్రజలూ, పరిశ్రమలోని పెద్దలూ గుర్తించారు. ఇన్నేళ్ళ ఆమె కృషి — ఈ నాటికి ఫలించి 'నాయిక'గా స్థిర పడింది.

* * *

సిన్సియారిటీ, మంచితనమూ, నటనలో నిరంతర కృషి — కుమారి విజయలలిత పైకి రావటానికి కారణాలని ఆమెను ఎరిగున్న వారంతా అంగీకరిస్తారు.

—మోహన్ కుమార్

దేవుడు చేసిన తప్పు ...

(25 వ పేజీ తరువాయి

పడేలోగానే అయ్యా మీరు కొత్తనుకుంటాను. ఇది ఆరోగ్య కరమైన పని కాదు. ఇందులో పెద్ద వారు రాజకీయ నాయకులు కూడా ఉన్నారు గ్రహించండి అనే హెచ్చరిక విన్పాడట.

కానీ పోలీసుశాఖ ఇవన్నీ నిజమని చెప్పదు. అయినా జరిగేవి జరుగుతోనే ఉన్నాయి.

ఆ పచ్చని ప్రాంతాల్లోని ఏ అధికారినయినా బదిలీ చేస్తే గోడకు కొట్టిన బంతిలా మళ్ళీ తిరిగి యథాస్థానానికి వచ్చేసి అభిమన్యుడులా రెట్టింపు ఉత్సాహంతో చెక్కుకుపోతుంటాడు. అతని పలుకుబడి అంత పెద్దది.

ఏ పనికైనా ధైర్యమే ప్రధానం.

ధైర్యే సాహసే లక్ష్మి.

ధైర్యం కలవానికి దాసోహమే అందరూ. ఎంత తప్పయినా, చేయరాని పనైనా ధైర్యవంతుడే చేస్తాడు.

నవ్వేవారికి నవ్వే రోజులివి.

—పాతాళుడు

చిన్నపిల్లలో ...

(42 వ పేజీ తరువాయి)

మైనా మంచి ఫలితాలు కలుగుతాయి. ఈవ్యాధి రాకుండా చూసుకోవటం ముఖ్యం. ఈ సలహాలు పాటిస్తే ప్రయోజనం ఉంటుంది: (1) దగ్గరి చుట్టాల్లో వివాహాలు జరగరాదు. (2) పిల్లలకు ఆముదం రోజా పట్టకూడదు (3) అన్ని పోషక పదార్థాలువున్న మంచి ఆహారాన్ని మాంసకృత్తులు కలవన్న ధాన్యాన్ని విధిగా పిల్లలకు ముఖ్యంగా శాకాహారులు వాడాలి. (4) డాక్టరు సలహా లేనిదే మందులు యిష్టం వచ్చినట్లు వాడకూడదు (5) ఏదేనా జబ్బు చేసినప్పుడు మూలికలు, పసర్లు మొదలైన నాటువైద్యాలు, లోహాలు కలిగిన మందులు వాడరాదు (6) మొదటిదశ లక్షణాలు కనపడగానే వైద్యునికి చూపి అతని సలహా పాటించడం మంచిది.

—శాంతి పాండురంగారావు

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



ఈవిడ ఒకప్పుడు ఇండొనేషియా నాయకుడు సుకర్నో భార్య దేవి. ఇటీవల ఈమె లండన్‌కి [illegible] కుమార్తె కార్తిక ని చూడటానికి వచ్చినప్పుడు తీసిన బొమ్మ ఇది. దేవి 'పిచ్చుక కన్నీరు' అనే పుస్త వ్రాయబోతోందిట. (వరల్డ్ ఫీచర్స్)


ఏ బిస్కెట్లు
కరకర లాడుచూ
రుచిగా వుంటాయి!
సందేహ మెందుకు...
స్వీట్
డాలర్
బిస్కెట్లే
గుండె ఆకారంలో వున్న యీ డాలర్ బిస్కెట్లు
యెప్పుడైనాసరే విసుగు అనిపించవు.
నోటిలో సునాయాసంగా కరిగిపోతాయి. ఇవి–ఆధునిక
యంత్రములపై ఆదర్శకరమైన విధముగా తయారైనవి.
DOLLAR FOOD CORPORATION
KATHIRVEDU, MADRAS-52.
Stronachs-DFC 10